01-6Pg1exHMNWJQE.qxd:01-6Pg1exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

1-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 122 పేజీలు: 12 వెల: 6.50


రాష్ట్ర గీత రచన పోటీ.. ఎంపికైన గీతానికి లక్ష 3లో

జులై 11న ట్రంప్‌కు శిక్ష ఖరారు 5లో

# రాష్ట్ర ఆర్థికానికి సుస్తీ!

## ఆర్థిక పరిస్థితి వివరాలు తెలియజేయాలని గవర్నర్ నజీర్‌ను కోరిన బిజెపి చీఫ్ పురందేశ్వరి

## రాష్ట్ర అప్పుల వివరాలు సిఎస్ ద్వారా ఇవ్వాలని విన్నపం

## మితిమీరిన నిధుల దుర్వినియోగం

## నిధులు కేంద్రానివి, ఆర్భాటం జగన్‌ది



శుక్రవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన బిజెపి చీఫ్ పురందేశ్వరి

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఆర్థిక పరిస్థితిపై వివరాలను వెల్లడించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర గవర్నర్‌ను కోరారు. బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి, సాదినేని యామిని శర్మ, బిట్ర సత్యనారాయణ, పాతూరి నాగభూషణం తదితరులతో కలిసి శుక్రవారం సాయంత్రం విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి పురందేశ్వరి రాష్ట్రంలో రాష్ట్రంలో అప్పులు, ఆదాయాలు గురించి సమగ్ర సమాచారం కావాలంటూ లేఖను అందించారు. తాము అడిగిన వివరాలను ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా వెల్లడింపచేయాలని కోరారు. మొత్తం అవుట్ స్టాండింగ్ ఆర్‌బిఐ లిస్టును అనుసరించి తెచ్చిన అప్పులు, కార్పోరేషన్లు వారిగా తెచ్చిన రుణాలు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు, రాష్ట్ర ప్రభుత్వం ఆస్తులు తాకట్టు పెట్టి తెచ్చిన, రాష్ట్ర ప్రభుత్వ సావరీన్ గ్యారెంటీ ఇచ్చి తెచ్చిన, ఎన్నికల అనంతరం కాంట్రాక్టర్లుకు చెల్లించిన బిల్లుల వివరాలు తెలిపాలని పురందేశ్వరి లేఖలో కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇతర ప్రావిడెంట్ ఫండ్స్ నుండి, ఆర్థిక సంస్థల నుంచి తెచ్చిన అప్పుల వివరాలు కోరారు. ప్రభుత్వ ఉద్యోగులక టీఎ,డీఎ బకాయిలు ఎంత ఉంది, ప్రతి ఏడాది రీపేమెంట్‌కు అసలు ప్లస్ వడ్డీ కలిపి రాష్ట్ర ప్రభుత్వం ఎంత కట్టవలసి ఉంది. సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్లు, డిస్కంలకు, పవర్ సప్లయిర్‌లకు చెల్లించాల్సిన బకాయిలు ఎంత ఉంది. నిధులు రిలీజ్ చేయాలిసి ఉన్నప్పటికి, అతి కొద్ది మాత్రమే ఇచ్చి మొత్తం రిలీజ్ చేసినట్లుగా ప్రకటనలు చేస్తూ. లబ్దిదారులకకు పాక్షికంగా చెల్లించిన విధానం, ఈ విధంగా సంక్షేమ పథకాలకు ఎంత నిధులు చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్ని కేసులు ఉన్నాయి. కోర్టు తీర్పులు ఇచ్చినప్పటికి ప్రభుత్వం అమలు పరచకుండా కంటెంప్ట్ కేసులు ఉన్నవేన్ని వంటి వివరాలను ఆదమె లేఖలో అడిగారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ ఏపీలో నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. అందుకే ప్రభుత్వాన్ని లెక్కలు అడిగామన్నారు. ఏపీలో రూ.60 >>2

## చివరి విడత పోలింగ్ నేడే

### 57 నియోజక వర్గాలలో 904 మంది పోటీ

### బరిలో కాశీ నుంచి మోడీ, హిమాచల్ నుంచి కంగనా రనౌత్

5లో



## నేడు రాష్ట్రానికి సిఎం జగన్ రాక

### 161 సీట్లు ఖాయమని ఆశాభావం

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ఈ నెల 17న కుటుంబ సభ్యులతో కలిసి లండన్ వెళ్ళిన సీఎం జగన్ రేపు ఉదయం అంటే ఈ నెల31 విజయవాడ చేరుకొనున్నారు. గురువారంరాత్రి ఆయన లండన్ నుంచి బయలుదేరి, శుక్రవారం ఉదయం విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారని భావించారు. అయితే ఆయన మారిన షెడ్యూల్‌ను అనుసరించి లండన్ నుంచి శనివారం ఉదయం విజయవాడ(గన్నవరం) 5 >>2





## నేడే ఎగ్జిట్‌పోల్స్

### పోలింగ్ ముగిసిన తర్వాత వెల్లడి

### దక్షిణాది రాష్ట్రాలపైనే అందరి ఫోకస్

**న్యూఢిల్లీ,మే 31:** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తుదిఘట్టం శనివారంతో ముగుస్తున్నది. శనివారం 57 నియోజకవర్గాలకు జరుగుతున్న పోలింగ్‌తో మొత్తం ఏడు విడతల పోలింగ్ ముగుస్తున్నది. ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతంలో జరుగుతున్న ఈ ఎన్నికలపై పోటాపోటీ ప్రచారంతో అధినేతలంతా ఇపుడు మౌనముద్రలో ఉన్నారు. పోలింగ్ ముగిసిన సాయంత్రం నుంచి ముందస్తు సర్వేలు వెల్లడికానున్నాయి. పోలింగ్ ముగిసేంతవరకూ ఎగ్జిట్‌పోల్స్ వివరాలు వెల్లడించకూడదన్న ఎన్నికల సంఘం నిబంధనలతో ఇపుడు శనివారం వరకూ వివిధ ప్రైవేటు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, అంతర్జాతీయ సర్వే సంస్థలు తమతమ సర్వే నివేదికలతో సిద్ధం అవుతున్నాయి. శనివారం సాయంత్రం ఆరుగంటల తర్వాత ఈ వివరాలను వెల్లడించేందుకు సిద్ధంఅవుతున్నాయి. అలాగే దేశవ్యాప్తంగా వివిధ రాజకీయపార్టీలు, ప్రజలు విభిన్నరంగాల ప్రముఖులు కూడా ఈ ఎగ్జిట్‌పోల్స్ నివేదికలపై ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ శాస >>2



శుక్రవారం ఉదయం కన్యాకుమారి సముద్రతీరంలో సూర్యునికి అర్ఘ్యం ఇస్తున్న ప్రధాని మోడీ

## సూర్యునికి అర్ఘ్యం

### కన్యాకుమారి వివేకానంద మండపంలో ధ్యానదీక్ష ప్రారంభించిన ప్రధాని మోడీ

### 45 గంటలు సాగనున్న దీక్ష

**కన్యాకుమారి, మే 31:** సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత ప్రధాని మోడీ ప్రతిసారి నిర్వహించే ధ్యానముద్ర ఈసారి కన్యాకుమారిలోని స్వామి వివేకానంద స్మారక మందిరంలో నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకూ ప్రధాని ధ్యానంలోనే నిమగ్నం అయి ఉంటారు. స్వామి వివేకానంద విగ్రహం >>2

# పదవి.. విరమణ

## ఎట్టకేలకు ప్రింటింగ్, స్టేషనరీ కమిషనర్‌గా కీలక బాధ్యతలు చేపట్టిన ఎబివి

## అదే రోజున పదవీ విరమణ కూడా..

## సుదీర్ఘ న్యాయపోరాటంతో తిరిగి పదవి చేపట్టినా ఒక్క రోజులోనే ముగిసిన వైనం

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు(ఏబీవీ)ను రాష్ట్ర ప్రభుత్వం సర్వీసులోకి తీసుకుంది. ఆయనకు విజయవాడలోని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ కమీషనర్‌గా డీజీ హోదాలో ఆయనకు ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి విధుల్లో చేరిన ఏబీవీ, ఇదే రోజు పదవి విరమణ చేయనున్నారు. గతంలో ఆయనపై ఏపీ ప్రభుత్వం రెండవ సారి సస్పెన్షన్ వేటు వేసే నాటికి అవే బాధ్యతలను ఆయన నిర్వహిస్తున్నారు. పలు అవినీతి అభియోగాలపై ఏబీవీని ప్రభుత్వం గతంల సస్పెండ్ చేసింది. దాంతో ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. అయితే క్యాట్ ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్ధించింది. దాంతో ఏబీవీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆయన సస్పెన్షన్‌ను కొట్టివేసింది. దీనిపై ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పిల్ చేసింది. అయితే హైకోర్ట్ నిర్ణయాన్ని సమర్ధిస్తూ ఆయన వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సర్వీసులో ఉన్న ఉద్యోగిని రెండేళ్ళ కంటే ఎక్కువ సస్పెన్షన్‌లో ఉంచకూడదని సుప్రీం ఈఆదేశాల సందర్భంగా స్పష్టం చేసింది. ఈక్రమంలో ప్రభుత్వం ఆయనను విజయవాడలోని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ కమీషనర్‌గా నియమించింది. ఈ పోస్టులో ఆయన చేరిన కొద్ది కాలానికే ప్రభుత్వం అవినీతి ఆరోపణలతో మరల సస్పెండ్ చేసింది. ఎబీవీ క్యాట్‌ను ఆశ్రయించగా ఒక అధికారిని ఒకే కారణంపై రెండు సార్లు సస్పెండ్ చేయడం సరికాదని తెల్చిచెప్పింది. ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేసింది. అయితే ఏపీ ప్రభుత్వం ఈ అంశాన్ని హైకోర్టులో సవాల్ చేసింది. గురువారం అక్కడ ఎబీవీకి అనుకూలతీర్పు వచ్చింది. ఆయనను వెంటనే విధుల్లో చేర్చుకోవాలని ఆదేశించింది. దాంతో ఆయన ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి పోస్టింగ్ కోసం లేఖను ఇచ్చారు. పరిశీలిస్తామని సీఎస్ >>2



శుక్రవారం విజయవాడలోని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చే కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ఎబి వెంకటేశ్వరరావు



శుక్రవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి ప్రణమిల్లుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## తిరుమలేశుని దర్శించిన అమిత్‌షా

### సకుటుంబంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

### కొండపై భారీ భద్రతా ఏర్పాట్లు

**తిరుమల, మే 31ప్రభాతవార్తప్రతినిధి:** మరో నాలుగురోజుల్లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో కేంద్రహోమ్ శాఖామంత్రి అమిత్‌షా శుక్రవారం వేకువజామున ఏడు కొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. సతీమణి సోనాల్ షాతో కలసి ఆయన వేకువ >>2

# పోలీసు దిగ్బంధంలో పల్నాడు



శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో జగిరిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మల్లికా గార్గ్

### కౌంటింగ్ ప్రశాంతంగా జరగడానికి ఏర్పాట్లు

### జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలు

### అల్లరిమూకలను గుర్తించడానికి డ్రోన్లు

### సిబ్బందితో సమీక్షలో జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్

**అమరావతి, మే 31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపుకేంద్రాలతోపాటు జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, అల్లర్లు జరగకుండా కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయటమే మా లక్ష్యమని పల్నాడుజిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ విధులు నిర్వహించబోతున్న రెవెన్యూ అధికారులు, ఇతర ప్రభుతన అధికారులు, జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ సమా వేశంలో ఎస్పీ మాట్లాడారు. కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ అధికారులకు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా దగ్గర్లో ఉన్న పోలీసు వారికి తెలియజేయాలని, పోలీసువారు కౌంటింగ్ సిబ్బందికి రెవెన్యూ అధికారులకు అందుబాటులో ఉండి ఎలాంటి సాయం కావాలన్నా చేస్తారని తెలిపారు. అనంతరం జిల్లాలో కౌంటింగ్ బందోబస్తుకు వచ్చిన ఇతర జిల్లాల పోలీసు అధికారులు రాష్ట్ర ప్రత్యేక పోలీసు బలగాల అధికారులు, ఆక్టోపస్ కమాండోలు, సాయుధ బలగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మల్లిక గార్గ్ మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించిన అన్ని విషయాలను ప్రస్తుత రాజకీయ పరిస్థితులను క్షుణ్ణంగా వివరించారు కొత్తగా బయట జిల్లాలనుంచి వచ్చిన అధికారులకు ఆ మండలం, గ్రామం జియో గ్రాఫికల్ మ్యాప్‌ను, అదేవిధంగా ఆయా మండలాల్లో ఎన్నికల సమయంలో జరిగిన నేరాలకు సంబంధించిన వివరాలు, >>2

## పోస్టల్ బ్యాలట్ ఇసి మార్గదర్శకాలపై హైకోర్టు తీర్పు రిజర్వు

**విజయవాడ, మే31,ప్రభాతవార్తప్రతినిధి:** పోస్టల్ బ్యాలెట్‌పై ఏపీ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు(మెమో)పై రాష్ట్ర హైకోర్టులో దాఖలైన లంచ్‌మోషన్ పిటిషన్‌పై శుక్రవారం వాదనలు ముగిసాయి. ఇరు పక్షాల వాదనలు ముగిసిన నేపథ్యంలో తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది. శనివారం సాయంత్రం ఈ తీర్పును వెల్లడిస్తామని స్పష్టం చేసింది. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఏపీ సీఈవో నిబంధనలు కేంద్ర ఎన్నికల సంఘం విధివిధానాలకు భిన్నంగా ఉన్నాయని వైకాంగ్రెస్ పార్టీకి చెందిన >>2



## సజ్జలపై క్రిమినల్ కేసు

### టిడిపి ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమ ఫిర్యాదు


**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. తమ పార్టీ కౌంటింగ్ ఏజెంట్లపైపరోక్షంగా అనుచిత వ్యాఖ్య >>2

## ముగ్గురు డిప్యూటీ కలెక్టర్లపై బదలీ వేటు

### ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం ఆరోపణ

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహారించారనే అభియోగంపై ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ముగ్గురు డిప్యూటీ కలెక్టర్లపై బదలీ వేటు పడింది. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆ మేరకు ఉత్తర్వులు జారీచేసారు. ఈ ఆదేశాలకు అనుసరణగా బదిలీ అయిన వారి స్దానంలో వేరొక చోటు నుంచి అధికారులను నియమించారు. ఒంగోలు పార్లమెంటు పరధిలోని ఎర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు పి.శ్రీలేఖను బదిలి చేసారు. కర్నూలు డిప్యూటీ కలెక్టర్ ఏ.మురళీ, అనంతపురం డిప్యూటీ కలెక్టర్ రాంభూపాల్‌రెడ్డిలు కుడా ఎన్నికల విధుల్లో అశ్రద్ద వ్యవహారించారని బదిలి చేసారు. ఈ ముగ్గురు అధికారులు సాధారణ పరిపాలన శాఖ ప్రిన్సినల్ సెక్రటరీ వద్దకు తదుపరి ఉత్తర్వుల కోసం రిపోర్టు చేయాలని సీఎస్ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. బదిలి వేటుకు గురైన డిప్యూటీ కలెక్టర్ల స్దానంలో ఒంగోలు పార్లమెంటు పరిధిలో ఎం, వెంకట సత్యనారాయణ, కర్నూలు పార్లమెంటు పరిధిలో సి.విశ్వనాథ్, అనంతపురం పార్లమెంటు పరిధిలో జె.శిరీషలను నియమించారు. వీరు ఎన్నికల కౌంటింగ్‌తో పాటు తదనంతర ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారు.

# సిట్ కస్టడీకి రేవణ్ణ



ఎయిర్‌పోర్టునుంచి రేవణ్ణను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

### బెంగళూరు విమానాశ్రయంలో దిగగానే అరెస్టు చేసిన పోలీసులు

### పలు లైంగిక నేరారోపణలు ఎదుర్కొంటున్న ప్రజ్వల్ రేవణ్ణ

### హాసన్ నుంచి ఎంపి సీటుకు బరిలో ఉన్న ప్రజ్వల్

**బెంగళూరు, మే31:** పలువురు మహిళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు పోలీసులు గురువారం అర్ధరాత్రి దాటాక అరెస్టు చేశారు. జర్మనీ నుంచి బయలుదేరిన ఆయన బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగిన వెంటనే సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను భారీ భద్రత మధ్య విచారణ నిమిత్తం సిఐడి కార్యాలయానికి తరలించారు. >>2




శుక్రవారం న్యూఢిల్లీలో 'ప్రపంచ పొగాకు నిర్మూలన దినం' కార్యక్రమానికి హాజరైన కేంద్ర హెల్త్ సర్వీసుల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్

# సూర్యునికి అర్ఘ్యం

>> ముందు ఆశీనులయి ధ్యానంచేస్తున్న ఫోటోలను పార్టీ విడుదలచేసింది. ధ్యాన మండపంలో ప్రధాని ధ్యానముద్రలో ఉన్న విడియోలు ఫోటోలు విడుదలయ్యాయి. భవిష్యత్ భారతావని కోసం ఆనాడు అంటే 1892లో స్వామి వివేకానంద ఇక్కడే మూడురోజులపాటు ధ్యానముద్రలోకి వెళ్లారు. ఈప్రాంతం హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం, అరేబియా సముద్రం మూడు సముద్రాలు కలిసే కూడలిగా ఈ ప్రాంతానికి పేరు. కన్యా కుమారిలో మోడీ ధ్యానం చేసేందుకు ప్రధాన కారణం కూడా ఉందని, జాతీయ సమైక్యతకు చిహ్నంగానే స్వామి వివేకానంద రాక్‌మెమోరి యల్‌ను ఎంపికచేసుకున్నారన్నారు. సూర్యోదయాన్నే ప్రధాని ఆదిత్యునికి అంజలి ఘటించారు. కలశం చేతబూని పవిత్రజలాలను వదులుతున్న మోడీ తన జపమాలను కూడా చేతబట్టి ప్రార్థనలు చేసారు. మూడోసారి కూడా ఖచ్చితంగా విజయం సాధిస్తామన్న ధీమాతో ఉన్న మోడీ కన్యాకుమారికి గురువారం సాయంత్రమే చేరుకున్నారు. ఏడు దశల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో విస్తృత ప్రచారం నిర్వహించిన మోడీ గతంలో వలే ఈసారి కూడా కన్యాకుమారిలోనే ధ్యానం చేయాలని నిర్ణయించుకుని అక్కడే గడిపేందుకు వచ్చారు. శనివారం సాయంత్రం తిరిగి ఢిల్లీకి వెళతారు. ఎన్నికలఫలితాలు వెలువడే ముందు ప్రధాని మోడీ 2014, 2019లలో కూడా ఇదేవిధంగా ఆధ్యాత్మికచింతనవైపు వెళ్లారు. 2019లో ఉత్తరాఖండ్, 2014లో ఉత్తరప్రదేశ్‌లలోని పవిత్ర మందిరాల్లో మోడీ ధ్యానంచేసారు. కేవలం ద్రవాహారం మాత్రమేస్వీకరిస్తున్నమోడీకి కొబ్బరి నీళ్ల, ద్రాక్షరసం సిద్ధం చేసారు. కాషాయ దుస్తులు ధరించి ధ్యానంలో కూర్చున్న ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి.

# సజ్జలపై క్రిమినల్ కేసు

>>లు చేసారంటూ టీడీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, గుడపాటి లక్ష్మీనారాయణ తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఐపీసీ సెక్షన్ల 153,505,125 కింద సజ్జలపై కేసు నమోదైంది. దేవినేని ఉమా సజ్జలపై చేసిన ఫిర్యాదులో వైకాంగ్రెస్ పార్టీ చీఫ్ కౌంటింగ్ ఏజెంట్ల అవగాహన సదస్సులో సజ్జల ఇటీవల మాటాడారు. మన టార్గెట్‌ను దృష్టిలో పెట్టుకుని, దాని అవసరమైన విషయాలు తెలుసుకోవాలన్నారు. అవతలి వారు అడ్డపడకుండా వారిని ఆపేందుకు ఎలాంటి నిబంధనలు ఉన్నాయో చూసుకోవాలి, మన ఓటు ఒక్కటి కుడా చెల్లనవిగా చేసే పరిస్థితి రాకుండాఅడ్డుకునేందుకు ఏం చేయాలో చూసుకోవాలలి, అంతే తప్ప రూల్ ఇలా ఉంది కాబట్టి దాని ప్రకారం పోదాం అని మనం కూర్చోకూడదని సజ్జల వ్యాఖ్యానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మనకు అనుకూల రీతిలో అవతలి వాళ్ళ సాగకుండా రూల్‌ని ఎలా చూసోవాలని ఆలోచించి, అవసరమైతే ఎంత వరకు ఫైట్ చేయాలనేది నేర్చుకుందామన్నారని ఫిర్యాదులో వివరించారు. సజ్జలపై ఇచ్చిన ఫిర్యాదును తాడేపల్లి పోలీసులు స్వీకరించి కేసు నమోదు చేసారు. ఈ కేసుకు సంబంధించి విచారణను నిర్వహించి అన్ని చర్యలు తీసుకుంటామని తాడేపల్లి పోలీసులు తెలిపారు.

# పోలీసు దిగ్బంధంలో పల్నాడు

>> ఆ కేసుల్లో ఉన్న నిందితుల వివరాలను, అరెస్టు అయిన వారి వివరాలు, అరెస్టు కావాల్సినవారి వివరాలు, బైండోవర్ అయ్యారా? అవ్వలేదా? అన్న వివరాలు, ట్రబుల్ మంగార్స్ వివరాలు, రౌడీషీటర్ల వివరాలు కలిగిన ఒక బుక్‌లెట్‌ను అందజేశారు. దీని ద్వారా కొత్తగా బందోబస్తుకు వచ్చిన అధికారులకు కూడా ఆయా మండలాల పరిస్థితి త్వరగా అర్థమవుతుందని అనానరు. కౌంటింగ్ రోజున ముఖ్యమైన పట్టణాల్లోకి బయటి వ్యక్తులు రాకుండా టౌన్‌ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, చెక్ చేయాలని, అదే సమయంలో సామాన్య ప్రజలకు, మహిళలకు, సీనియర్ సిటిజన్స్‌కు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని అన్నారు. పల్నాడు జిల్లాలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున జూన్ 1వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఎలాంటి షాపులు తెరవకూడదని, ఎక్కడా కూడా ముగ్గురు అంతకంటే ఎక్కువ మంది గుమికూడరాదన్నారు. అలా గుమిగూడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. జూన్ 2,3,4,5 తేదీల్లో ఇదే విధమైన కర్ఫ్యూ వాతావరణం ఉండబోతుందని, పోలీసు సిబ్బంది గట్టిగా అమలు చేయాలని ఆదేశించారు. 1వ తేదీ సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ అనంతరం రోడ్లపై ప్రజలు గుమిగూడి ఉండరాదని, పార్టీ కార్యాలయాల్లో ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఉండకూడదన్నారు. పార్టీల కార్యాలయాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.. .రౌడీషీటర్లను, ట్రబుల్ మంగార్స్‌ను స్టేషన్‌కు పిలిపించి, కౌన్సిలింగ్ ఇవ్వాలని స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలకు ఎస్పీ ఆదేశించారు.. కౌంటింగ్ రోజు తదనంతరం ఏవైనా రాజకీయ పరమైన గొడవలు, ,అల్లర్లు చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్గించాలని చూస్తే వారు ఎలాంటి వారైనా ఉపేక్షించేది లేదని వారిక ధీటుగానే సమాధానం చెప్పాలని, సిబ్బందికి అండగా ఉన్నానని ఎస్పీ అన్నారు. జిల్లాలో పట్టణ వ్యాప్తంగా సమస్యాత్మక గ్రామాల్లో సిసి టివి కెమేరాలు ఏర్పాటు చేశామని, ఎవరైనా అల్లర్లు చేయాలని చూస్తే వారి ఆటలు సాగవని ఎస్పీ హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో, సమస్యాత్మక గ్రామాల్లో అల్లరి మూకల కదలికలు గుర్తించటానికి డ్రోన్లను కూడా ఉపయోగించబోతున్నామని ఎస్పీ తెలిపారు. అనంతరం పిడుగురాళ్ల, జానపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన సభలో ఎస్పీ మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తదనంతరం ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలకు అనుమతి లేదన్నారు.

అనంతరం దాచేపల్లి పోలీసుస్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన సభలో ఎస్పీ మాట్లాడారు.

# హైకోర్టులో తీర్పు రిజర్వు

>> నాయకులు ఈ పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై హైకోర్టు ప్రత్యేక సమ్మర్ వేకేషన్ కోర్టు విచారణ చేపట్టింది. పోస్టల్ బ్యాలెట్ ధృవీకరణపై డిక్లరేషన్ గెజిటెడ్ అధికారి సంతకం మాత్రమే ఉండి. సీల్, హోదా లేకపోయినా ఆ ఓటు చెల్లుతుందని సీఈవో మెమోలో పేర్కొన్నారని పిటిషనర్లు ఆరోపించారు. గతంలో ఇసి ఇచ్చిన మార్గదర్శకాలకు సీఈవో భిన్నంగా మార్గదర్శకాలు ఇచ్చారని వివరించింది. ఈ క్రమంలో హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు న్యాయస్థానం విచారణలో ఉండగానే కేంద్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాది ఏపీ సీఈవో ఇచ్చిన మెమోను వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించినట్లు సమాచారం!. ఈ అంశంపై హైకోర్టు విచారణ చేపట్టింది.

# రాష్ట్ర ఆర్థికానికి సుస్తీ!

>>వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రోడ్లు బాగుపడలేదు. కేంద్రం ఇచ్చిన నిధులకు లెక్కలేదన్నారు. ఏపీలో సంక్షేమ పథకాల్లో అత్యాధికం ప్రధాని మోడీ వేనన్నారు. నిధులు కేంద్రానివి, సీఎం జగన్ ఆర్భాటం అధికంగా జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో మార్పు తప్పదన్నారు. బిజెపిలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. మోడీ అధికారంలోకి వస్తే రాబోయే అయిదేళ్లలో దేశం ప్రపంచంలో మూడవ అగ్రరాజ్యంగా ఉంటుందన్నారు.

# నేడే ఎగ్జిట్‌పోల్స్

>> నసభ, పార్లమెంటు ఎన్నికలపై ఈ సారి సర్వత్రా ఉత్కంఠనెలకొంది. అలాగే ఉత్కంఠభరితంగా సాగిన ఎన్నికలపరంగాచూస్తే దేశ రాజధాని ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలున్నాయి. దక్షిణాదిపై ఎక్కువ ఫోకస్ పెంచిన బిజెపి ఈసారి దక్షిణాదిలో ఎక్కువ సీట్లు గెలుచుకునే ఏకైక లక్ష్యంతో బహుముఖ ప్రచారం నిర్వహించింది. పార్లమెంటు ఎన్నికల పైనే ఎక్కువ ఫోకస్ పెంచిన ఎన్డీయే కూటమి ఈసారి ఒడిశా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలపైనా దృష్టిపెట్టింది. గణనీయంగా సీట్లు పెంచుకోగలమని బిజెపి నేతలు ఘంటాపథంగా చెపుతున్నారు. దక్షిణాదిపరంగాచూస్తే ఇపుడు ఆంధ్రప్రదేశ్‌పైనే అన్నివర్గాల ఫోకస్ ఎక్కువగా ఉంది.



శుక్రవారం స్వామివారి చిత్రపటం అందుకుంటున్న అమిత్ షా దంపతులు

# తిరుమలేశుని దర్శించిన అమిత్‌షా

>> జాముున ఆలయ మహద్వారం మీదుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, అర్చకులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలోపల ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో పాల్గొన్నారు. స్వామివారి అభిషేకసేవ వీక్షించిన అనంతరం కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, శేషవస్త్రం బహుకరించారు. దేశంలోని ప్రజలందరికీ శుభాలు కలగాలని, మంచి జరగాలని ఆకాంక్షించారు. నాలుగురోజుల్లో ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సమయంలో అమిత్‌షా కుటుంబంతో కలిసి శ్రీవారి అభిషేకసేవలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే పలువురు రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు తిరుమలకు చేరుకుని ఇష్టదైవమ్ వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకుంటున్నారు. దర్శనానంతరం అమిత్‌షాకుటుంబంతో కలిసి అతిథిగృహం చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గంలో బయలుదేరి రేణిగుంట విమానాశ్రయం వెళ్ళారు. ఈ సందర్భంగా తిరుమలలో కట్టుదిట్టమైన భద్రత కల్పించారు.

**ధ్వజస్తంభానికి సాష్టాంగనమస్కారం:** కేంద్రహోమ్ మంత్రి అమిత్‌షా శ్రీవారి దర్శనానంతరం వెండివాకిలికి ముందున్న ధ్వజస్తంభాన్ని తాకారు. అక్కడ నమస్కారం చేసి సాష్టాంగంగా పడుకుని నమస్కరించారు. పూర్తిగా భక్తివాతావరణంలో ఆలయంలోపల గడిపిన అమిత్‌షా దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించారు. సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి చిత్రపటం బహుకరించారు. కాగా ఆలయం వెలుపల క్యూలైన్లో ఉన్న భక్తులతో అమిత్‌షా ఆత్మీయ పలకరించారు.

# నేడు రాష్ట్రానికి సిఎం జగన్ రాక

>> గంటలకు విమానాశ్రయానికి చేరుకుంటారు.. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో తాడేపల్లి నివాస గృహానికి చేరుకుంటారు. ఆయన శుక్రవారం అర్ధరాత్రి సమయంలో లండన్ నుంచి బయలు దేరతారని సమాచారం., శనివారం సాయంత్రం ఆయన ముఖ్య కార్యకర్తలతో మాట్లాడే అవకాశం ఉంది. ఎన్నికల ప్రచారంలో సీఎం జగన్ రాష్ట్రమంతటా బీజీ. బీజీగా పర్యటించారు. పోలింగ్ తరువాత ఓటింగ్ సరళి ఇతరంశాలపై సమీక్షలు నిర్వహించారు. ఈ నెల 16న ఆయన తిరిగి తాము 161 వరకు సీట్లు సాధించి అధికారంలోకి వస్తున్నామని ప్రకటించారు. మరుసటి రోజు విజయవాడ విమానాశ్రయం నుంచి ఆయన లండన్ వెళ్ళారు. అక్కడ నుంచి భార్య, పిల్లలతో కలిసి స్విట్జర్లాండ్, ఫ్రాన్స్‌లో పర్యటించారు. ఆయన విదేశీ పర్యటన నుంచి రాగానే ముఖ్యనాయకులతో కీలక సమావేశంలో పాల్గొంటారని సమాచారం.

# పదవి.. విరమణ

>> చెప్పడంతో ఏబీవీ లేఖ పత్రిని ఏపీ సీఈవోకు ఇచ్చారు. ఈ పరిణామాల నడుమ శుక్రవారం ప్రభు త్వం ఏబీ వెంకటేశ్వరరావుకు విజయవాడలోని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులను ఇచ్చింది. వాటిని అనుసరించి ఏబీవీ ఈ రోజు ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలోని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ కమిషనర్‌గా కీలక బాధ్యతలు స్వీకరించిన రోజే పదవీ విర మణ చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా వివాదస్పద అంశాలపై మాట్లాడలేనన్నారు. ప్రస్తుతానికి ఇంతవరకే మాట్లాడగలను, ఇన్నాళ్లతోడుగా ఉండి ధైర్యం చెప్పిన శ్రేయోభిలాషులకు రుణపడి ఉంటానన్నారు. రెండేళ్ళ కితం ఏ పోస్టులో అయితే అదే పోస్టులో జాయిన్ అయ్యాను. ఇదే రోజు రిటర్మెంట్ అనే విషయాన్ని పక్కనపెడితే, నా కల నెరవేరింది, పోలీసు ఉన్నతాధికారిగా, ఖాకీ దుస్తుల్లోనే పదవి విరమణ చేస్తున్నా అది సంతోషంగా ఉందన్నారు. ఈ పరిస్థితికి కారణాలు ఎన్నో ఉన్నాయి, అవన్నీ ఇప్పుడు అప్రస్తుతమన్నారు.

### పదవి విరమణ చేసిన ఏబీ వెంకటేశ్వరరావు

ప్రింటింగ్ అండ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ కమీషనర్‌గా డీజీ హోదాలో ఈ ఉదయం బాధ్యతలు స్వీకరించి సీనియర్ ఐపీఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు ఈ సాయంత్రమే పదవి విరమణ చేసారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధికారులు, మిత్రులు, రాజకీయ నాయకులు కలుసుకుని అభినందించారు. వారితో తాను ఉద్యోగ బాధ్యతల్లోనే రిటైర్ కావడం సంతోషంగా ఉందని ఏబీవీ వ్యాఖ్యానించారు. తనపై తీవ్ర ఆరోపణలతో నిబంధనలకు విరుద్ధంగా సస్పెండ్ చేసినా న్యాయపోరాటం చేసానన్నారు. తనది ధర్మపోరాటమన్నారు. అందుకే విజయం సాధించానన్నారు. ఇక ఎక్కడ అన్యాయం జరిగిందనుకున్నా, తాను బాధితుల పక్షాన ఉంటానన్నారు. తన పట్ల అభిమానం చూపించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 01-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
నవమి ఉ.7.25, దశమి తె.5.04
వర్జ్యం ఉత్తరాభాద్ర రా.3.15,
దు.మ.1.46-3.16,
శుభసమయం ఉ.5.41-7.21
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఇంటా బయటా ఎదురైన ఒత్తిడులు తొలగుతాయి. గృహనిర్మాణ ఆలోచనల్లో తొందరపాటు వద్దు.

**వృషభం :** నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందులు అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**కర్కాటకం :** నూతన ఉత్సాహంతో కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. సంఘంలో ఆదరణ పెరుగుతుంది.

**సింహం :** చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**కన్య :** వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. కాంట్రాక్టులు పొందుతారు.

**ధనుస్సు:** దూరపు బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం :** కొత్త వ్యాపారాలలో తొందరపాటు వద్దు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. వస్తులాభం.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మీనం :** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిట్ కస్టడీకి రేవణ్ణ

>> పూర్తి విచారణ తర్వాత ఆయన్ను కోర్టులో హాజరుపరిచేస్తే కోర్టు జూన్ ఆరవ తేదీవరకూ సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలిచ్చింది. సిట్ అధికారులు 14 రోజులు కస్టడీ కోరగా ప్రస్తుతం కోర్టు ప్రజ్వల్‌కు ఏడురోజులు కస్టడీ ఇచ్చింది. మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు అయిన ప్రజ్వల్ రేవణ్ణ ఎన్డీయే కూటమి తరఫున హాసన నుంచి ఎంపిగా బరిలోకి దిగారు. పలువురు మహిళలపై ఆయన లైంగిక దాడి చేసినట్లు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో ఆయన గత ఏప్రిల్‌లో దేశం విడిచి పరారయ్యారు. ఇప్పటివరకు రేవణ్ణపై మూడు కేసులు నమోదు అయ్యాయి. ఆయన జాడకోసం బెంగళూరు పోలీసులు ముమ్మరంగా గాలించారు. ఆయనపై నాలుగుసార్లు నోటీసులు, ఒక అరెస్టు వారెంటు, బ్లూ కార్నర్, రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. దౌత్య పాస్‌పోర్టు రద్దు చేసేందుకు కేంద్ర విదేశాంగశాఖ చర్యలు చేపట్టింది. విచారణకు హాజరు కావాలని ఆయన తండ్రి హెచ్‌డి రేవణ్ణ, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి, మాజీప్రధాని హెచ్‌డి దేవెగౌడ బహిరంగానే కోరారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసుల విచారణకు సహకరిస్తానని, మే 31న సిట్ ముందు హాజరవుతానని తొలిసారి వీడియో సందేశంలో రేవన్న పేర్కొన్నారు. మరో వైపు బెంగళూరు కోర్టులో రేవన్నకు ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు తిరస్కరించింది.

**మహిళా పోలీసుల చేతిలో ప్రజ్వల్ అరెస్టు..**

అనేకమంది మహిళలపై లైంగిక దాడికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవన్నను సిట్ అధికారులు అరెస్టు చేసినప్పటికీ ఆయనను అదుపులోకి తీసుకునేందుకు మహిళా పోలీస్ బృందం ఎయిర్‌పోర్టుకు వెళ్లింది. ఇద్దరు మహిళా ఐపిఎస్ అధికారిణులు దీనికి నేతృత్వం వహించారు. జర్మనీ నుంచి బెంగళూరు ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రజ్వల్‌ను మహిళా పోలీసులు చుట్టుముట్టారు. అరెస్టు వారెంట్ చూపించి అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి మహిళా అధికారిణులే సిఐడి కార్యాలయానికి తరలించారు. ఐపిఎస్‌లు సుమన్ డీ పెన్నేకర్, సీమా లాట్కర్‌ల నేతృత్వంలో అరెస్టు జరిగింది. ఎంపి ప్రజ్వల్ పదవిని, పలుకుబడిని అడ్డం పెట్టుకుని మహిళలపై బెదిరింపులకు పాల్పడ్డాడు. అతన్ని అరెస్టు చేసేఅధికారం మహిళలకే ఉండాలని, మహిళా అధికారులు ఎవరికీభయపడరనే సందేశాన్ని బాధిత మహిళలకు భరోసా కల్పించేందుకు మహిళా పోలీసులు అధికారులను పంపామని సిట్ అధికారులు వెల్లడించారు. ప్రజ్వల్ అరెస్టులో దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు ఆయన తల్లి భవానీ రేవన్నను విచారించనున్నారు. బాధితురాలి కిడ్నాప్ కేసులో భాగంగా జూన్ 1న విచారించనున్నట్లు ఆమెకు ఇచ్చిన నోటీసులో పేర్కొన్నారు. మహిళా పోలీసుల సమక్షంలోనే విచారణ ఉంటుందన్నారు. బాధిత మహిళపై ప్రజ్వల్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఉన్న వీడియోలో భవానీ రేవన్న కూడా కనిపించారు. ఈ వ్యవహారంపై బాధిత మహిళ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై కిడ్నాప్ కేసు నమోదయింది. ఈ క్రమంలోనే ఆమెను విచారించేందుకు సిట్ సిద్ధమైంది. అయితే ముందస్తు బెయిల్ కోసం ప్రజ్వల్, భవానీలు ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:31/05/24

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:241 | DAY - KUIL SERIES Dr No:241 |
| 1st Prize Rs.100000/- 067699 | 1st Prize Rs.100000/- 627857 |
| 2nd Prize Rs.7000/- 59420 | 2nd Prize Rs.7000/- 05525 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00020 06275 17999 22288 24720 | 02863 06506 20754 27163 43291 |
| 32686 47875 60490 84476 91360 | 49149 53009 62484 76779 94946 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0385 0805 1858 2684 4164 5126 6624 | 1834 3924 4470 4526 6178 8159 8397 |
| 7417 7463 9855 | 8686 8981 9886 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0091 0706 1486 2068 3398 6665 7333 | 1647 1780 1786 1824 2979 6525 7776 |
| 7435 8002 9767 | 8278 8401 8697 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0118 1659 2518 4292 5768 7283 9243 | 0026 1597 3053 4808 6078 7523 8670 |
| 0227 1709 2552 4498 6052 7677 9325 | 0031 1715 3062 4854 6155 7552 8896 |
| 0467 1711 2878 4562 6426 7736 9383 | 0274 1812 3324 4869 6199 7645 8953 |
| 0508 1823 2964 4574 6661 7740 9502 | 0353 1837 3397 4882 6258 7690 9055 |
| 0556 1867 3177 4626 6682 8208 9559 | 0386 2056 3399 4894 6417 7781 9072 |
| 0687 1992 3194 4678 6736 8221 9563 | 0675 2259 3612 5010 6423 7816 9196 |
| 0702 2045 3260 4722 6786 8255 9714 | 0888 2405 3720 5086 6643 7861 9222 |
| 0752 2066 3415 4753 6864 8294 9827 | 0993 2442 4132 5275 6802 7891 9357 |
| 0788 2112 3530 5002 6877 8350 9887 | 1107 2527 4162 5334 6936 7976 9519 |
| 0950 2143 3646 5248 6906 8686 9934 | 1110 2586 4257 5607 7024 8045 9538 |
| 1063 2158 3694 5255 6957 8696 | 1241 2596 4267 5701 7135 8065 |
| 1168 2289 3807 5293 7003 8699 | 1336 2646 4335 5744 7196 8275 |
| 1216 2303 3894 5315 7052 8901 | 1342 2706 4478 5955 7384 8318 |
| 1221 2354 4185 5424 7130 9138 | 1348 2729 4571 5995 7417 8433 |
| 1282 2412 4197 5562 7203 9171 | 1573 2802 4736 6057 7431 8549 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:31/05/24

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:241 | DAY - DEAR SERIES Dr No:241 |
| 1st Prize Rs.100000/- 568544 | 1st Prize Rs.100000/- 471102 |
| 2nd Prize Rs.7000/- 81840 | 2nd Prize Rs.7000/- 69172 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09490 15739 31646 36413 43166 | 03765 10144 16658 30770 37465 |
| 45667 65275 80824 81526 94163 | 44423 58528 59415 65020 96291 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1883 2642 3671 4927 5854 6661 7382 | 0031 1510 1998 4304 4798 7342 7855 |
| 7527 9381 9442 | 8551 8708 8878 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0838 1518 4157 4710 5958 6098 6111 | 0618 0819 3002 4415 5286 5622 6041 |
| 6577 7398 9924 | 6431 7369 8756 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0147 1349 3380 4967 6189 7675 9382 | 0112 1883 3356 4919 6073 7394 8656 |
| 0229 1477 3443 5042 6338 7781 9388 | 0122 1899 3364 4929 6117 7654 8712 |
| 0250 1568 3997 5050 6372 7859 9572 | 0176 1919 3376 4940 6169 7656 8793 |
| 0377 1624 4136 5061 6379 7899 9624 | 0347 1965 3420 5008 6361 7723 9107 |
| 0389 1765 4142 5372 6418 8069 9734 | 0440 1978 3871 5054 6534 7781 9146 |
| 0730 1871 4245 5479 6470 8081 9771 | 0494 2064 3903 5055 6626 7787 9210 |
| 0801 2048 4320 5571 6510 8140 9789 | 0532 2163 4081 5127 6671 7899 9304 |
| 0815 2364 4445 5749 6600 8300 9928 | 1008 2333 4248 5138 6802 7943 9746 |
| 0853 2606 4447 5776 6703 8464 9942 | 1098 2371 4321 5407 6887 8009 9749 |
| 0940 2749 4508 5817 6745 8510 9949 | 1104 2794 4333 5450 7090 8186 9797 |
| 1004 2849 4538 5885 6944 8597 | 1257 2923 4448 5651 7154 8197 |
| 1057 2907 4647 5895 6945 8712 | 1354 3051 4458 5744 7179 8214 |
| 1254 3054 4661 5909 7288 8956 | 1663 3092 4585 5782 7193 8367 |
| 1327 3088 4760 5917 7324 8970 | 1665 3167 4736 5794 7268 8421 |
| 1333 3141 4784 6182 7450 9333 | 1733 3278 4824 6064 7352 8513 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:31/05/24

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:241 | DAY - VAIRAM SERIES Dr No:100 |
| 1st Prize Rs.100000/- 783333 | 1st Prize Rs.50000/- 153519 |
| 2nd Prize Rs.7000/- 27695 | 2nd Prize Rs.7000/- 88548 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04262 05336 16801 28889 38013 | 06588 07449 10205 13782 18161 |
| 40724 47142 57774 59789 84574 | 28107 63238 68624 94783 99178 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0892 1040 2330 2342 3893 3939 5130 | 0676 1840 2065 2292 2903 3320 4393 |
| 7454 7465 8620 | 5245 5653 7936 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0299 1249 2491 2704 2997 3169 5212 | 0332 0517 2295 4194 4211 4394 5280 |
| 7055 7992 8480 | 7284 8861 9547 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0016 1675 2952 4414 6032 6965 8545 | 0094 1596 2947 4205 6170 7359 8898 |
| 0056 1713 3135 4442 6161 6966 8783 | 0104 1826 2955 4247 6194 7378 8929 |
| 0234 1726 3142 4444 6252 7003 8931 | 0317 2010 2998 4413 6214 7619 8962 |
| 0374 1784 3162 4492 6358 7090 8938 | 0434 2014 3061 4415 6221 7645 8964 |
| 0446 1941 3304 4537 6377 7133 9015 | 0515 2069 3179 4495 6254 7691 9082 |
| 0531 2098 3410 4728 6401 7267 9285 | 0537 2105 3222 4578 6388 8193 9216 |
| 0532 2310 3534 4734 6453 7321 9460 | 0604 2388 3311 4599 6795 8367 9259 |
| 0805 2396 3827 5013 6597 7342 9513 | 0711 2470 3350 4784 6816 8392 9412 |
| 0817 2490 3890 5019 6606 7386 9622 | 0771 2483 3571 4863 6836 8413 9736 |
| 0835 2527 4041 5051 6660 7585 9817 | 0781 2502 3969 5013 6959 8507 9878 |
| 0891 2550 4067 5316 6763 7669 | 1120 2530 3994 5019 7039 8649 |
| 1149 2652 4072 5431 6835 7731 | 1175 2629 4006 5600 7058 8680 |
| 1337 2657 4251 5455 6877 7781 | 1286 2634 4101 5687 7159 8792 |
| 1480 2708 4278 5585 6925 8448 | 1302 2745 4109 5921 7179 8838 |
| 1584 2939 4347 5617 6934 8513 | 1439 2931 4133 5929 7188 8860 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:31/05/24

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:241 | DAY - MANI SERIES Dr No:100 |
| 1st Prize Rs.50000/- 635773 | 1st Prize Rs.50000/- 697807 |
| 2nd Prize Rs.7000/- 56913 | 2nd Prize Rs.7000/- 50583 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01795 13207 15181 33930 41347 | 03089 19491 21113 37310 63413 |
| 62250 62750 72138 90332 92904 | 87857 88033 92099 95093 96061 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0752 1367 1656 3346 3637 4311 4600 | 0501 0696 0802 4247 5187 5318 5821 |
| 4731 7645 9727 | 7004 7429 9877 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0550 0968 5208 6802 7305 7435 7485 | 0096 6095 6524 6884 7278 7640 8487 |
| 8039 9371 9448 | 8595 9660 9755 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1447 2846 4227 5532 7070 8651 | 0021 2178 3622 4977 6674 7607 9222 |
| 0243 1484 2852 4388 5656 7135 8738 | 0088 2308 3758 4996 6824 7613 9244 |
| 0460 1495 2907 4508 5761 7233 8857 | 0105 2422 3848 5212 6855 7688 9370 |
| 0480 1506 3096 4536 6080 7316 9220 | 0214 2455 3910 5458 6962 8048 9451 |
| 0531 1519 3152 4655 6102 7560 9284 | 0443 2526 4153 5466 7050 8310 9683 |
| 0534 1805 3291 4786 6154 7610 9294 | 0854 2714 4246 5676 7167 8397 9697 |
| 0698 1958 3313 4816 6189 7622 9387 | 0937 2764 4371 5708 7215 8504 9704 |
| 0726 2003 3360 4929 6268 7840 9668 | 1139 2771 4442 5728 7216 8582 9738 |
| 0765 2309 3427 4953 6554 7930 9714 | 1148 3012 4554 5880 7306 8587 9801 |
| 0786 2413 3710 4978 6668 7944 9824 | 1403 3051 4644 5909 7381 8601 9881 |
| 0942 2415 3713 5072 6690 8014 | 1563 3093 4776 5997 7398 8674 |
| 1110 2442 3799 5287 6707 8095 | 1583 3132 4781 6091 7416 8700 |
| 1152 2539 3983 5288 6898 8225 | 1899 3225 4783 6100 7472 8848 |
| 1191 2552 4166 5322 6950 8536 | 2000 3260 4849 6149 7523 9066 |
| 1230 2711 4177 5477 7034 8542 | 2137 3495 4953 6604 7567 9090 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:31/05/24

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:241 | DAY - VISHNU SERIES Dr No:241 |
| 1st Prize Rs.50000/- 465544 | 1st Prize Rs.50000/- 247979 |
| 2nd Prize Rs.7000/- 35955 | 2nd Prize Rs.7000/- 63160 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03883 03999 14182 27437 31434 | 06277 12071 20440 20487 40916 |
| 33454 58059 84262 85575 96124 | 43145 50222 53312 57303 92803 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0200 0220 1933 5234 5427 5731 5824 | 0036 2478 2995 3514 4813 5296 6655 |
| 6269 9935 9992 | 7793 8692 8937 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1037 1430 2825 4321 5634 8061 8155 | 0138 1487 1574 2432 6339 8727 8954 |
| 8298 8331 9823 | 9392 9399 9739 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1436 3288 4557 6297 7885 9463 | 0010 1692 2514 3988 5632 7285 9024 |
| 0039 1576 3308 4576 6409 7897 9565 | 0087 1874 2797 4025 5675 7353 9138 |
| 0278 1651 3373 4696 6481 8129 9607 | 0166 1928 2872 4418 5804 7359 9150 |
| 0279 1666 3376 5080 6527 8519 9620 | 0239 1972 2963 4441 5950 7361 9174 |
| 0412 1793 3833 5250 6538 8534 9681 | 0284 2026 2978 4472 6095 7464 9235 |
| 0417 1803 4075 5419 6718 8549 9682 | 0293 2112 3068 4723 6183 7802 9286 |
| 0670 1852 4170 5421 6735 8842 9724 | 0449 2128 3127 4828 6247 7856 9287 |
| 0897 1892 4185 5446 6785 8893 9750 | 0727 2181 3207 4886 6266 7922 9406 |
| 0924 2505 4270 5452 6931 8925 9979 | 0835 2245 3282 4991 6588 8048 9452 |
| 1115 2522 4285 5485 7000 8953 9988 | 1093 2279 3326 5036 6891 8120 9623 |
| 1132 2755 4313 5493 7097 8970 | 1362 2282 3495 5128 6898 8153 |
| 1134 2869 4326 5623 7110 8985 | 1373 2327 3634 5248 6930 8495 |
| 1159 2985 4471 5745 7522 9108 | 1457 2369 3689 5329 6947 8539 |
| 1215 2989 4503 6066 7806 9218 | 1544 2371 3730 5438 6956 8558 |
| 1253 3154 4554 6252 7853 9320 | 1587 2457 3821 5618 7146 8595 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:31/05/24

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:241 | DAY - LION SERIES Dr No:100 |
| 1st Prize Rs.50000/- 965137 | 1st Prize Rs.50000/- 831938 |
| 2nd Prize Rs.7000/- 87921 | 2nd Prize Rs.7000/- 86819 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19857 21869 32199 32663 43713 | 18340 29276 31340 42353 53150 |
| 54496 65586 76377 87215 98629 | 64308 75902 86515 97276 97628 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1065 1598 3048 3930 5580 6326 7855 | 0959 2114 3868 3946 4702 4826 6298 |
| 8219 8387 9909 | 7742 8470 9346 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0099 2487 2619 2881 3038 5412 5876 | 0017 0349 1220 2667 3922 4485 4908 |
| 6893 9263 9461 | 5266 7546 8052 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 0964 2778 4807 6399 7174 8645 | 0060 1646 2111 3883 4965 6952 8586 |
| 0181 1112 2880 4813 6425 7190 8858 | 0189 1678 2194 3912 5046 6963 8720 |
| 0207 1117 2976 5003 6441 7569 9007 | 0313 1683 2287 4018 5317 6991 8799 |
| 0264 1295 3174 5326 6494 7620 9190 | 0576 1691 2404 4035 5421 7006 9067 |
| 0283 1638 3629 5417 6548 7838 9306 | 0698 1748 2611 4192 5507 7081 9285 |
| 0311 1864 3662 5615 6640 7915 9381 | 0707 1772 2836 4202 5554 7189 9300 |
| 0322 1904 3702 5653 6694 7946 9603 | 0743 1776 2867 4275 5633 7263 9372 |
| 0324 2239 3752 5737 6767 7972 9727 | 0756 1785 2889 4353 5923 7278 9651 |
| 0337 2297 3808 5865 6870 8143 9741 | 0902 1972 3008 4402 6042 7360 9800 |
| 0414 2336 3879 5888 6914 8199 9980 | 1002 1991 3143 4550 6052 7554 9880 |
| 0498 2380 4009 5998 6986 8253 | 1075 2007 3169 4687 6211 7580 |
| 0666 2404 4164 6098 7046 8502 | 1338 2070 3374 4699 6336 7622 |
| 0841 2547 4254 6130 7069 8525 | 1555 2075 3469 4857 6369 7637 |
| 0913 2621 4383 6337 7077 8550 | 1584 2079 3656 4900 6590 7763 |
| 0928 2702 4656 6359 7105 8598 | 1599 2109 3804 4937 6606 7766 |



ఎవి శేషసాయి వీడ్కోలు సభలో ప్రసంగిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్

# పదవీ విరమణ చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి శుక్రవారం పదవి విరమణ చేసారు. ఈ సందర్భంగా ఆయనకు హైకోర్టులోని మొదటి సమావేశ ప్రాంగణంలో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది. ఈ సభలో హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ జస్టిస్ ఏవీ శేషసాయిసేవలను కొనియాడారు. న్యాయమూర్తిగా శేషసాయి 23వేలకు పైగా కేసులు పరిష్కరించారన్నారు. న్యాయవ్యవస్థల్లో ఆయన అందించిన అమూల్యమైన సేవలు ప్రశంసనీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014లో పదోన్నతి పొంది ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా న్యాయస్థానం అన్ని విభాగాల్లో ఆయన సేవలను అందించారన్నారు. శేషసాయి ఏపీ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగాను వ్యవహరించారు. విద్యావేత్తగాను, సాహిత్య,. సాం స్కృతిక రంగాల పట్ల అవగాహన వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. బ్యాంకు రుణాలకు సంబంధించిన కేసులు ,మోటార్ వెహికల్ చట్టాలు. ఇతర సామాజిక చట్టాలు, మానవ హక్కులు తదితరంశాలపై జస్టిస్ ఏవీ శేషసాయి సింపోజియంలు, సెమినార్‌ల నిర్వహణ సందర్భంలో కీలకంశాలపై మార్గ దర్శనం చేసారు.

కారాగారాల్లోను చట్టాలపై అక్కడి వారికి అవగాహన కల్పించారు. సభలో జస్టిస్ శేషసాయి మాట్లాడుతూ తాను భౌతికంగా పదవి విరమణ చేస్తున్నా, మనస్సు అంతా న్యాయస్థానంపై ఉంటుందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక బార్ అసోషియేషన్ మన ఏపీలో ఉండటం సంతోషదాయకమన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. నాగిరెడ్డి, హైకోర్టు బార్ అసోషియేషన్ అధ్యక్షులు కె. చిదంబరం. ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకా నాథ్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయ శాఖ రాష్ట్ర కార్యదర్శి సత్యప్రభాకరరావు, హైకోర్టు రిజిస్ట్రార్ వై. లక్ష్మణరావు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మత్స్యకారులు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 31, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం జొన్నాడ – మండపేట ఆర్‌అండ్‌బి రోడ్డుపై గుమ్మిలేరు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆలమూరుకు చెందిన ఇద్దరు మత స్యకారులు సంఘటనా స్థలంలోనే మృతిచెందగా ఒకరికి తీవ్ర గాయాలైనట్లు ఆలమూరు ఎస్సై శ్రీను నాయక్ తెలిపారు. ఆలమూరు గ్రామానికి చెం దిన లంకె సూరిబాబు (49), వనమాడి సాయి బాబు (62) మరికొందరు మత్స్యకారులతో కలిసి బొలెరో వాహనంలో తుంగపాడు చెరువులో చేపల వేటకు వెళ్ళుచుండగా స్థానిక జయలక్ష్మి రైస్‌మిల్ సమీపంలో పౌర సరఫరాల శాఖకు చెందిన ట్రాక్టర్ మండపేట నుండి ఆలమూరుకు వస్తుండగా బొలెరో, ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొనడంతో బొలెరో తొట్టెలో ఉన్న సూరిబాబు, సాయిబాబు సంఘటన స్థలంలోనే మృతి చెందగా డ్రైవర్ పక్కన కూర్చున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా మరికొందరికి స్వల్ప గాయాలు అయినట్లు ఆయన తెలిపారు.



గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

# 15 కిలోల గంజాయి పట్టివేత

**గూడూరు, మే 31, ప్రభాతవార్త:** గూడూరు పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని వినాయకుని గుడి వద్ద అక్రమంగా గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన సంఘటన చోటు చేసుకుంది. శుక్రవారం ఎస్ఈబి కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈబి సిఐ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన పాపన్న అనే వ్యక్తి గంజాయిని చెన్నైకి తీసుకొని వెళ్తుండగా మార్గమధ్యంలో గూడూరు ఆర్టీసి సమీపంలోని వినాయకుని గుడి దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతుండగా సాధారణ తనిఖీల్లో భాగంగా అరెస్టు చేశామన్నారు. అతని వద్ద 15 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. దీని విలువ సుమారు 75 వేల రూపాయిలు ఉంటుందన్నారు. గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మోసెస్, కిరణ్ సింగ్, ప్రసాద్, కృష్ణయ్య, గౌస్ భాషా, ఆనంద్ బాబు , రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీత రచన పోటీ, ఎంపికైన గీతానికి రూ.లక్ష

## - ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 10ఏళ్ళు పూర్తయి, ఉమ్మడి రాజధాని గడువు ముగుస్తున్న సందర్భంలోను రాష్ట్ర గీత రచన పోటీని నిర్వహిస్తున్నట్లు ఏపీ సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మీడియాకు ఒక సమాచార పత్రంలోవివరించారు. రాష్ట్రం స్వయంగా అభివృద్ధి చాటుకుంటున్న దశలో కచ్చితంగా తన ప్రభావాన్ని వివరించే ఒక మహోత్తరగీతం అవసరమన్నారు. అనంతపురం నుంచి శ్రీకాకుళం దాక శోభిల్లుతున్న ఆంధ్రప్రదేశ్ భౌగోళిక, సాహితీ, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే గీతం అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని గుర్తించినందునే ఏపీ సారస్వత పరిషత్ సరి కొత్త రాష్ట్ర ప్రార్ధనా గీతం రూపొందించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అందించాలని సంకల్పించినట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్రగీతంగా ఉన్న "మా తెలుగుతల్లికి మల్లెపూదండ" గీతాన్ని అపూర్వవైభవంగా గుర్తిస్తూ,. గౌర విస్తూ వర్తమాన ఆంధ్ర ప్రాంత వైభవ స్వాభి మాన గీతాన్ని రూపొందించాలన్నారు. 30 జూన్ లోపున అయిదు నిమిషాలు నిడివి కలి గిన గీత రచన కోసం పోటీ నిర్వహి



స్తున్నామన్నారు. అభిలాష కలిగిన కవులు వారు రాసిన గీతాన్ని కార్యదర్శి, ఆంధ్ర సారస్వత పరిషత్, అల్లూరి సత్యనారాయణ రాజు సాంస్కృతిక కేంద్రం, నరసాపురం, పశ్చిమగోదావరికి జిల్లా చిరునామాకు పంపిం చాలన్నారు. జూలై15న ఎంపికైన గీతాన్ని ప్రకటిస్తామన్నారు. ఎంపికైన గీతానికి రూ.లక్ష బహుమతిగా అందిస్తామన్నారు. ప్రముఖ సంగీత విద్యాంసులచే గీతాన్ని స్వరబద్ధం చేయించి, ధ్వని ముద్రణ చేసి, అనంతరం ఆ గీతాన్ని ముఖ్యమంత్రికి సమర్పిస్తామన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్తరాదికి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 31 ప్రభాతవార్త** దక్షిణాది నుంచి ఉత్తరాదికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ నేటి నుంచి ( ఈ నెల 01 నుంచి ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ముజఫర్ పూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 05295 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 01న శనివారం బయల్దేరు తుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి ముజఫర్ పూర్ వెళ్లే నెంబర్05296 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 03న సోమవారం సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుంది. అలాగే పాట్నా నుంచి మంగళూరు వెళ్లే నెంబర్ 03243 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 01న శని వారం పాట్నా నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో మంగళూరు నుంచి పాట్నా వెళ్లే నెంబర్ 03244 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 04న మంగళశారం మంగళూరు నుంచి బయల్దేరుతుంది. ముజఫర్‌పూర్–సికింద్రాబాద్–ముజఫర్‌పూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 05295/96 ప్రత్యేక రైళ్లు మార్గ మద్యంలో హాజీపూర్, పాటలీపుత్ర, దానాపూర్, అరా, బక్సర్, మొఘల్ సరాయ్, అలహాబాద్, సత్నా, కత్నీ, జాబ్బల్పూర్, ఇటార్సీ, నాగ్‌పూర్; బల్హార్షా, సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, ఖాజీపేట స్టేషన్‌లలో నిలుస్తాయి.

# స్విమ్స్ మెడిసిన్ విభాగంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం

**తిరుపతి హెల్త్, మే 31, ప్రభాతవార్త** స్విమ్స్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ అల్లాడి మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్విమ్స్ ఓపిడి బ్లాక్ నందు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినంను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి కుమార్, స్విమ్స్ డీన్ మెడిసిన్ విభాగాధిపతి డా. అల్లాడి మోహన్, మెడిసిన్ విభాగపు వైద్యులు హరికృష్ణ, డా. మనోలాస్య, డా. సమీరజ, డా. భార్గవ్, డా. చంద్రశేఖర్, సైకియాట్రి విభాగం సహాయక ఆచార్యులు డా. గణేష్ సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఆర్థికంగా బలమైన పొగాకు వ్యాపారమని, మనిషి జీవితంలో ఈ పొగాకు వాడకం మొదటి ఫ్యాషన్‌తో మొదలయ్యి తరువాత వదలలేని మానసిక స్థితికి వచ్చి మానసికంగా కృంగిపోయి దీనికి బలౌతున్నారని పేర్కొన్నారు. అనంతరం స్విమ్స్ డీన్, మెడిసిన్ విభాగాధిపతి డా. అల్లాడి మోహన్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం వారి సంయుక్త ఆదేశానుసారం 19 87వ సంవత్సరం నుంచి వరల్డ్ హెల్త్ అసెంబ్లీ డబ్ల్యూహెచ్‌ఏ 40.38 రిజల్యూషన్ ప్రకారం ఓరల్డ్ నో స్మోకింగ్ డేగా, 1988వ సంవత్సరం డబ్ల్యూహెచ్‌ఏ 41.19 రిజల్యూషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా మే 31వ తేది ఓరల్డ్ నో టొబాకో డేగా జరుపుకుంటామని తెలిపారు. పొగ తాగడం, పొగ తాగే వారికి ఆరోగ్యహాని కలిగించడమే కాకుండా, పొగను పీలుస్తూ ఉన్న పక్క వారి ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుందని పొగాకు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా పర్యావరణం పై కూడా అనేక విధాలుగా చెడు ప్రభావం చూపుతుందని తెలియజేసారు. అనంతరం పొగాకు వినియోగం, దాని ఉత్పత్తికి సంబంధించిన ప్రమాదాల గురించి, కుటుంబం, సమాజం, పర్యావరణంపై దాని దుష్ప్రభావం గురించి అవగాహన



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్విమ్స్ డైరెక్టర్, తదితరులు

కల్పించేందుకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కార్యక్రమానికి హాజరైన పేషంట్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడిసిన్ విభాగం వైద్యులు, నర్సింగ్ డిప్యూటి డైరెక్టర్ ప్రభావతి, అసిస్టెంట్ డైరెక్టర్ పిఆర్‌వి రాజశేఖర్, ఎంఎస్‌డబ్ల్యూ ప్రసాద్, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

# శివయ్యకు నిత్యోత్సవం: జ్ఞానప్రసూనాంబకు ప్రత్యేకాలంకారాలు

**శ్రీకాళహస్తి,మే 31 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంక రించారు. ఇటీవల ఆలయానికి అతిథుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణంగా శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనో భావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళ హస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి.

# దుర్గమ్మ ఆలయానికి రూ.38లక్షల ఆదాయం

**ఇంద్రకీలాద్రి, మే 31, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయానికి శుక్రవారం రాత్రి 8 గంటల వరకు వచ్చిన ఆదాయాన్ని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. వివిధ టికెట్ల ద్వారా రు.38, 53,664లు లభించినట్లు తెలిపారు. రు.500 టికెట్లు 1965 ద్వారా రు.9,82,500, రు.300 టికెట్లు 1390 ద్వారా రు.4,17, 000, రు.100 (6272) ద్వారా రు.6,26, 200, కేశఖండన (3444) మంది భక్తులు, లడ్డూ ప్రసాదం (రు.15) ద్వారా రు.56, 986లు, పులిహోర ద్వారా రు.27,683, విరాళాల ద్వారా రు.2,51,999లు లభించాయన్నారు. శుక్రవారం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.

# అవ్వ ఇంట్లో బంగారానికి కన్నం వేసిన మనవడు

## - 3.84లక్షల విలువ చేసే బంగారం స్వాధీనం.. నిందితుడు అరెస్ట్ !

కుప్పం, మే 31 ప్రభాతవార్త : వరుసకు మనవడు అయిన ఓ యువకుడు అవ్వ ఇంట్లో బంగారానికి కన్నంవేశాడు. ఇంట్లో ఉన్న 3.84లక్షల విలువ చేసే బంగారు నగలను చోరీ చేశాడు. 24గంటల్లోనే బంగారంతో సహ పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి కుప్పం డిఎస్పీ బండారు శ్రీనాథ్ శుక్రవారం నిందితుడి అరెస్ట్ చేసి బంగారం స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పీ తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని ఊరినాయనపల్లి గ్రామానికి శివమ్మ అనే వృద్ధురాలు బెంగళూరులో కూలీ పనులు చేసి జీవనం సాగించేదన్నారు. రెండు నెలలకు ఓసారి స్వగ్రామానికి వచ్చి వెళ్లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 29వతేది ఆమె స్వగ్రామం వచ్చి ఇంటిని పరిశీలించిందన్నారు. ఇంట్లో ఉన్న సుమారు 64 గ్రాముల విలువ చేసే జత బంగారు గాజులు, బంగారు గొలుసు కన్పించకుండాపోయేసరికి తమకు ఫిర్యాదు చేసిందన్నారు. అదే రోజు కేసు నమోదు చేసి సిఐ రమణ, ఎస్సై సుబ్బారెడ్డి నేతృత్వంలో సిబ్బందితో కేసు దర్యాప్తు చేయించామన్నారు. అదే గ్రామానికి చెందిన శివమ్మకు మనవడి వరుస అయిన కదిరివేలు (23)ను విచారించగా అతనే చోరీకి పాల్పడి బంగారాన్ని తస్కరించినట్లు నేరం అంగీకరించాడన్నారు. నిందితుడ్ని అరెస్ట్ చేయడంతో పాటు సుమారు 3.84లక్షల విలువ చేసే బంగారు నగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. చోరీ కేసును 24గంటల్లోనే ఛేదించిన అర్బన్ సిఐ రమణ, ఎస్సై సుబ్బారెడ్డి, సిబ్బంది శంకర్, ప్రభు, చంద్రలకు నగదు రివార్డును డిఎస్పీ అందజేశారు. గ్రామాల్లో



చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సాధ్యమైనంత మేర సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

# తిరుమల సమాచారం



**తిరుమల,మే 31ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు దాత భారీ విరాళమిచ్చాడు. తెలంగాణా హైదరాబాద్‌కు చెందిన అక్షక్ గ్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేతలు వివేక్‌కైలాస్, విక్రమ్ కైలాస్ 1.5కోట్ల రూపాయలు డిడిలను శుక్రవారం ఉదయం తిరుమలలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మేనెలలోనూ వందకోట్లు దాటిన వెంకన్న హుండీ ఆదాయం !

## - కానుకల రాబడి రూ.108కోట్లు


**తిరుమల, మే 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవ ంకటేశ్వర స్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకు రెట్టింపుగా, స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. మేనెలలో తిరుమలకు చేరుకున్న భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించిన కానుకలు 108కోట్లు రూపాయలుగా నమోదైంది. 2024 నూతన ఏడాది ఆరంభం నుండి టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించు కుంటోంది. కోట్లాదిమంది హిందు భక్తులు దేశవిదేశాల్లో స్థిరపడి వున్నవాళ్ళంతా ఏడు కొండలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని, కుల దైవాన్ని దర్శించుకోవడం జరుగుతోంది. ఈ ఏడాది జనవరిలో వెంకన్న హుండీద్వారా ఖజానాకు 116.46కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఫిబ్రవరిలో 111.71కోట్లు, మార్చినెలలో 118.49కోట్లు, ఏప్రిల్‌నెలలో 101.63కోట్లు రూపాయలు,

జూన్‌నెలలో 108.36కోట్లు రూపాయలు ఇలా వరుసగా ఐదునెలలు వంద కోట్లు రూపాయలు పైగానే దాటి రికార్డుస్థాయిలో నమోదైంది. మేనెలలో కూడా 18. 80లక్షలమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుని వెంకన్నను దర్శించుకోగా కానుకల ద్వారా హుండీకి ఆదాయం 108 కోట్లు రూపాయలు లభించడం ప్రత్యేకత.

# అంజనాద్రిలో నేడు హనుమజ్జయంతి

## - ఉదయం బాలాంజనేయునికి ప్రత్యేకాభిషేకం

**తిరుమల,మే 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల ఆకాశగంగ అంజనాద్రిలోని బాలాంజనేయస్వామికి శనివారం (నేడు) హనుమజ్జయంతి వేడుకలు జరుగుతాయి. జూన్ 1వతేదీ నుండి 5వరకు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. నేడు హనుమజ్జయంతి సందర్భంగా అంజనాదేవి, బాలాంజనేయస్వామికి ఐదురోజులు ఉదయం 8.30గంటల నుండి 10గంటల వరకు అభిషేకం చేస్తారు. నేడు మొదటిరోజు మల్లెపూలు, 2న తమలపాకులు, 3న ఎర్ర గన్నేరు, కనకాంబరాలు, 4న చామంతి పూలు, జూన్ 5వతేదీ బుధవారం సింధూరంతో అభిషేకం చేస్తారు. వేదపండితులు ఆంజనేయసహస్రనామార్చన, మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 10గంటలకు



ఆకాశగంగ వద్ద ఆంజనేయ జన్మవృత్తాంతంపై ప్రవచన కార్యక్రమం ఉంటుంది. అంజనాద్రిని టిటిడి సర్వాంగసుందరంగా ముస్తాబుచేసింది, భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేశారు.

# తెలుగు ప్రజలు సంతోషంగా ఉండాలి

## -మాజీ మంత్రి శిద్దారాఘవరావు



**తిరుమల,మే 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు మాజీమంత్రి శిద్దారాఘవరావు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన దంపతులు వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,మే 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్ , సినీ నటి డింపుల్‌హాతియ, సినీ దర్శకుడు శ్రీకాంత్‌ఓడెల, నటుడు తేజ, పాండిచ్చేరి



మాజీమంత్రి చంద్రప్రియాంక వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆతరువాత స్వామివారి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు.


pnb Housing Finance Limited

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్: www.pnbhousing.com

బ్రాంచి కార్యాలయం: సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అలెన్ సాల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003

తేదీనాటికి సవరించిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

సవిత ఎడిఫైస్, 2వ అంతస్తు, సంపత్ వినాయక టెంపుల్ రోడ్, అలెన్ సాల్లీ షోరూమ్ పైన, విశాఖపట్నం-530003 వద్ద ఉన్న మా విశాఖపట్నం కార్యాలయం ద్వారా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇటుపై చట్టంగా రిఫరు చేయబడును) యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL" గా ఇటుపై రిఫరు చేయబడును) డిమాండు నోటీసును జారీ చేసినారు. ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించని కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ అకౌంట్ నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడిన కారణంగా, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్, వడ్డీ వగైరాల యొక్క ఇన్‌స్టాల్‌మెంట్ల చెల్లింపులో మీ ద్వారా విషయాల్లో విఫలమైనారు. రావలసిన బకాయి మొత్తం దిగువ పేర్కొనబడినది. తదుపరి కారణాల వలన మేము భావించునది ఏమనగా, డిమాండు నోటీసు సర్వీసును అతిక్రమించినారు మరియు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అవసరమైన విధంగా ఈ డిమాండు నోటీసు ప్రచురించబడినది. అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతోపాటు పైన తెలిపిన మొత్తం ఈ డిమాండు నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా PNBHFL కు చెల్లించవలెనని మీకు ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది, లేనిచో రుణగ్రహీతలు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకొనుటతోపాటు సెక్యూర్డ్ ఆస్తులు అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకు మించి దానిపై సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) యొక్క ఏర్పాట్లు అన్ని లేదా ఏదైనా దాని క్రింద PNBHFL ద్వారా అవసరమైన చర్య తీసుకొనబడును. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండర్లు, కొటేషన్లు కోరుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే PNBHFL ద్వారా సంభవించు అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులతోపాటు రావలసిన మొత్తం బకాయి చెల్లింపు/టెండరు క్రింద సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను మీరు గమనించగలరు. పబ్లిక్ లేదా ప్రైవేటు ట్రీటీ నుండి టెండరు, కొటేషన్లను పిలుచుట ద్వారా బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ల అమ్మకం కొరకు నోటీసు ప్రచురణ తేదీలోగా PNBHFL ద్వారా సంభవించు ఖర్చులు మరియు ఛార్జీలు, ధరలతోపాటు రావలసిన మొత్తం బకాయిలను టెండరు చేయనిచో ఆటుపై సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి రాబట్టుటకు మీకు అవకాశం లేదు. పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులు ఏదైనా ఇతర విధంగా లేదా అమ్మకం, లీజు ద్వారా గానీ బదిలీ చేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద తదుపరి మీరు నిషేధించబడుదురు.

| రుణ అకౌంట్ నంబరు బ్రాంచ్ | రుణగ్రహీత & సహరుణగ్రహీత పేరు/చిరునామా | హామీదారు(లు) పేరు/ చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి(లు) | డిమాండు నోటీసు తేదీ | డిమాండు నోటీసు తేదీ నాటికి O/s మొత్తం |
|---|---|---|---|---|---|
| HOU/ VSKP/ 0421 881663 B.O.: విశాఖపట్నం | శ్రీ లక్ష్మీ నారాయణ్ జయంతి S/o శ్యామ్ సుందర్ జయంతి ఫ్లాట్ నం. F-2, శ్రీ సాయి వెంకట నివాస్, దుర్గ గుడి ప్రక్కన, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 530026. శ్రీ జయంతి వెంకట కామేశ్వరీ దేవి W/o శ్రీ లక్ష్మీ నారాయణ్ జయంతి ఫ్లాట్ నం.F-2, శ్రీ సాయి వెంకట నివాస్, దుర్గ గుడి ప్రక్కన, శ్రీనగర్, గాజువాక, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026. | లభ్యం కాలేదు | సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు: షెడ్యూల్ 'A' ఆస్తి: విశాఖపట్నం జిల్లా, గాజువాక జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలోని, విశాఖపట్నం, విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాజువాక మండలం, కణితి గ్రామం యొక్క సర్వే నం.296/19 పార్ట్‌చే కవర్డ్, విద్యుత్ నగర్ లేఅవుట్ యొక్క 83 నం. కలిగిన ఫ్లాట్, 311 చ.గజాలు లేదా 260.041 చ.మీటర్లు యొక్క విస్తీర్ణం కొలతల మొత్తం స్థలం అదంతా మరియు మొత్తం ఆస్తి సరిహద్దులు మరియు కొలతలు ఈ విధంగా: సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నం.84లోని స్థలం, ఉత్తరం: ప్లాట్ నం.82లోని స్థలం. కొలతలు: తూర్పు నుంచి పడమర: 40'-00" లేదా 12.18 మీటర్లు, ఉత్తరం నుంచి దక్షిణం: 69'-10" లేదా 21.27 మీటర్లు. షెడ్యూల్ 'B' ఆస్తి: విస్తీర్ణంలో ఒక అవిభాజ్య మరియు అనిర్దేశిత 38.875 చ.గజాలు లేదా 32.504 చ.మీటర్లు యొక్క విస్తీర్ణం కొలతల వాటా (232.25 చ.గజాలు లేదా 195.027 చ.మీటర్లు యొక్క డెవలపర్ల వాటాలోని U/S) స్థలం యొక్క ఫ్లాట్ నం.101 కలిగిన కొత్తగా నిర్మించబడిన నివాసిత యూనిట్‌తో కలిపి ఉన్నది. సూపర్ బిల్ట్అప్ ఏరియా 923 చ.అడుగులతోసహా (కామన్ ఏరియా & బాల్కనీలు అన్నీ కలిపి) గ్రౌండ్ ఫ్లోర్‌లోనిది మరియు 80 చ.అడుగుల ఏరియాతో కార్ పార్కింగ్, "భారతాంబ" యొక్క స్టిల్ట్ ఫ్లోర్‌లో మరియు కవర్డ్ ఫ్లాట్. సరిహద్దులు: తూర్పు: సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, దక్షిణం: సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, పడమర: సెట్ బ్యాక్ ఓపెన్ స్పేస్, ఉత్తరం: లిఫ్ట్, మెట్ల వరుస & కామన్ కారిడార్ మరియు ఆ ఫ్లాట్ నం.102 తర్వాత. | 13.05.24 | రూ.25,24,384.44/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల ఎనభై నాలుగు మరియు నలభై నాలుగు పైసలు మాత్రమే) 13-05-2024 నాటికి |

ప్రదేశం: విశాఖపట్నం, తేదీ: 31.05.2024 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మనకున్నప్పుడు, అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.

-ఫిలప్‌మాసింగర్

# తెలుగుకు అన్యాయం చేయొద్దు

తెలుగు భాష విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు కడుపుచించుకుంటే కాళ్లమీదపడ్డట్టుగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుంటే ఆవేదన కలగక తప్పదు.తెలుగుప్రజల ప్రతినిధులమని గొప్పచెప్పుకుంటున్న నేతలు తెలుగు రాష్ట్రాల్లోనే తెలుభాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఎక్కడో ఉన్న పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలుగుభాషను గుర్తించి రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఆ ప్రభుత్వం మూడేళ్లక్రితమే ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలు ఉన్నా తెలుగు భాషకు ఇంతటి గుర్తింపు ఇవ్వడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామం. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగు భాషప్రాముఖ్యత,మాట్లాడేవారి సంఖ్య రానురాను తగ్గిపోతుందేమోననిపిస్తున్నది.దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండో స్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1 శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3 శాతానికి ఎగబాకి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగు భాష మూడుస్థానంలో ఉండేది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడేవారి సంఖ్య 6.3శాతానికి పడిపోవడంతోమూడో స్థానాన్ని మరాఠి భాష దక్కించుకున్నది. 2001లో6.99శాతంతో ఉన్న మరాఠిభాష 2011 నాటికి7.09 శాతానికి చేరింది. దీంతో తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది. ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గిపోతున్నది. అసలు తెలుగు భాషకు పుట్టినిల్లు అయిన తెలుగురాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణ శుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందుతుంటే తెలుగు తెలుగుఅంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు లేకపోలేదు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాషలు నేర్చుకోవాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. అన్యభాషలను ఉద్దేశించమని చెప్పడంలేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం ఏమాత్రం మంచిది కాదు. మాతృభాషగా విశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రపీఠంవేయడం మాత్రం నిజంగా క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరుగుతు న్నది. ఇంగ్లీషులో చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారి పోయింది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషిగా భావించే దురదృష్టపురోజులు దాపురించాయి.తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధికార భాషా సంఘాన్ని ఏర్పాటు చేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ రెండు అధికార భాషా సంఘాలు ఏర్పడ్డాయి.తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారం కట్టబెట్టలేదు. తెలుగు భాషకు సుదీర్ఘమైన చరిత్రఉంది. క్రీ.పూ. నాటికి తెలుగు భాష ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలున్నాయి. క్రీ.పూ 200 సంవత్సరాల నుంచి తెలుగు ఉనికిని చాటే శాసనాలు ఎన్నో ఉన్నాయి. కడపజిల్లా కులమల్లా ఎర్రగూడి పాడువద్ద లభించిన శాసనాలు క్రీ.శ 575కు సంబంధించినవి. వీటిని రేనాటి చోళ్లవంశానికి చెందిన రాజు ఎరికల్ ముత్తురాజ్ ధనుంజేయుడు చెక్కించినట్లు చరిత్ర చెబుతున్నది. ఏకోణంలో చూసినా తెలుగుభాషకు రెండు వేల ఏళ్లకుపైగా చరిత్రఉంది.భారతదేశం నుంచి అరబ్‌లు, ఫ్రెంచ్, డచ్,బ్రిటిష్ తదితర విదేశీయుల ద్వారా అనంతమైన భారతీయ సంస్కృతి విదేశాలకు తరలిపోయింది. ఈ సంపదతోపాటు సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలు మరుగునపడిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలుగుభాషకు సముచిత ప్రాధాన్యతఇవ్వ లేదనే చెప్పొచ్చు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నామని పదేపదే చెప్పుకుంటున్నారు. సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను కూడా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు.కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్న నిర్లక్ష్యానికి సామాన్యులు సైతంఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారోపట్టించుకోవడం లేదు.ఇటు అభివృద్ధి అటు శాంతి భద్రతలపైన ఈ ప్రభావం పడుతుందంటే ఆశ్చర్యం కలగకమానదు. పోలీసు స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల్లో న్యాయ స్థానంలో వాద నలు, ప్రతివాదనలు చివరకు తీర్పులు కూడా ఆంగ్లంలో ఉండడంతో అర్థంకాక ఎన్నోకేసులు వీగిపోతున్నాయి. రాజ్యాంగంపై అవగాహన కల్పించేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలుగులో రాజ్యాంగంపై రెండేళ్ల ఎల్ఎల్ఎం, మూడేళ్ల లా డిగ్రీ ఏర్పాటు చేసేందుకు నల్సార్ విశ్వవిద్యాలయం ప్రయత్నాలు ప్రారంభించడం ఎంతో హర్షించదగ్గ పరిణామం. ఇకప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషు వాడడం వల్ల ఎన్నో వైఫల్యాలు గురవుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు కృషి చేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసిన వారవుతారు.

ఒక మనిషి అభివృద్ధికి, దిగజారడానికి స్వయంకృతమే కారణం అవుతుంది.



అబ్రహాంలింకన్

పది రూపాయల ఆదాయానికి వంద రూపాయలు ఖర్చు చేస్తే జీవితాంతం కష్టాలు తప్పవు.



బెర్నార్డ్ షా

# ప్రజావాక్కు



### మార్కెటింగ్ అవసరమా?

ప్రధాని మోడీ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'గాంధీ గురించి కాంగ్రెస్‌పార్టీ గట్టిగాప్రపంచానికి చాటి చెప్పలేదు.ఆయనపై సినిమావచ్చేవరకూ ప్రపంచానికి తెలియలేదు అన్నారని వార్త. ఆవ్యాఖ్య సత్యదూరం.గాంధీ పేరుని ఇంటిపేరుగా వాడుకుని కాంగ్రెస్ అధిష్టానం అరవైయేళ్లైనాఇప్పటికీ రాజకీయ లాభం పొందుతుందని, అసలుఆయనకీ,ఆకుటుంబానికీ సంబంధంలేదన్నది కాంగ్రెస్ వ్యతిరేక పార్టీలన్నింటిదీ ప్రధాన ఆరోపణ. బిజెపి ది కూడా అదే అభిప్రాయం. అయినా ప్రభుత్వాలు ప్రచారం చేస్తేతప్ప ప్రపంచానికి తెలియని పేరాఆయనది? అక్షరాస్యత, సాంకేతికత తక్కువగా ఉన్నరోజుల్లో ఆయన పిలుపుకి దేశమంతా స్పందన ఎలా సాధ్యమయ్యేది అని. కాబట్టి ఏరకంగా చూసినా ప్రధాని చెప్పిన విషయం అదే సినిమా వచ్చాక తెలిసింది అన్నది అతిశయోక్తి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### పునరావృతం కాకూడదు

పోలింగ్ సందర్భంగానూ, ఆతరువాత రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిణామాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో చెలరేగిన హింస, ఘర్షణలు ప్రజాస్వామ్య ప్రక్రియకు సవాల్ విసురుతున్నాయి. పోలింగ్ జరిగి వారాలు గడుస్తున్నా రాష్ట్రవ్యాప్తంగాపలుప్రాంతాలు పోలీసు పహారాలోనే కొనసాగుతున్నాయి. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాలతోపాటుమరికొన్ని చోట్లకౌంటింగ్ తరువాత కూడా 25రోజులపాటు భద్రతా దళాలను మోహరించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయంతీసుకోవడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రాజ్యాంగ సవరణ అవసరం

వృద్ధులకు సామాజికపెన్షన్‌ను పెంచడంపెద్దకష్టమైన పని కాదు. ఉద్యోగులు, రాజకీయ నాయకులు ప్రజలకు మోయలేని భారంగామారారు. వీరినిర్వహణ ఖర్చు తగ్గించుకుంటే మంచిది. పదవులు పొందిన రాజకీయనాయకులు ఎవరైనా ఇకపైవాళ్ల ఐదేళ్లకాలంలో ఒక్క రూపాయి ఆదాయం కూడా పెంచుకోకుండా, వాళ్లకి ఇచ్చిన పెన్షన్ జీతభత్యాల లెక్కలు పాన్‌కార్డు ఆధార్‌కార్డు లింకులతో చెప్పేటటువంటి రాజ్యాంగ సవరణజరగాలి. వృద్ధులకు పెన్షన్ పెంచడంపై దృష్టిసారించాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### మిగతా కోర్సులపై దృష్టి ఏది?

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులలో ఎక్కువ మంది తమ పిల్లలు ఇంజినీరింగ్ పూర్తి చేసిన వెంటనే అమెరికా వెళ్లి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడాలని కోరుకుంటున్నారు.అలాకోరుకోవడంలో తప్పులేదు.కానీ పరిస్థితులు ఎప్పుడూ ఒకే విధంగా ఉండవు. కొంతకాలం నుంచి అమెరికాలో ఆర్థిక మాంద్యం నడుస్తోంది. స్థానికంగా ఉండే అమెరికన్స్‌కే సరిగ్గా ఉద్యోగాలు దొరకడంలేదు.పైగా గత కొన్నిసంవత్సరాలుగా మనదేశం నుండి అమెరికాకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతోంది. కొందరు అక్కడ చదువుకోవడానికి వెళుతుంటే మరికొందరు ఉద్యోగాలు చేయడానికి వెళుతున్నారు.అమెరికాలో ఉన్న విద్యార్థుల సంఖ్యలో వీరు 25శాతంగా ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. చదువు అంటే కేవలం ఇంజినీరింగ్, మెడిసిన్ మాత్రమేకాదు. చాలా కోర్సులున్నాయి. విద్యార్థులు పరిశోధనారంగంపై కూడా దృష్టిపెట్టవచ్చు. ప్రభుత్వాలు కూడా ఇటువంటి వాటిపై దృష్టి సారించి అవగాహన కల్పించాలి.

-యం.రాంప్రదీప్, తిరువూరు

### సోలార్ విద్యుత్‌పై అవగాహన అవసరం

నిజమే ప్రపంచం ఇప్పుడు శిలాజ ఇంధనాలకు బదులుగా సూర్యరశ్మివైపు దృష్టిమళ్లించింది.దానిలో భాగంగానే ఇంటర్నేషనల్ సోలార్ అలియన్స్ భారత్ ప్రారంభించిన ప్రధాన మంత్రి సూర్యోదయ యోజనను అర్థంచేసుకోవాలి.భారత్ కోటి ఇండ్లకు సూర్యరశ్మి ద్వారా కరెంట్‌అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టుని ప్రారంభించింది. దాని ద్వారా సోలార్ పలకల పరిశ్రమ అభివృద్ధి చెందడమే కాకుండా కొన్ని లక్షల మందికి ఉద్యోగాల కల్పన కూడా జరుగుతుంది. ఎందుకంటే ఇప్పటివరకు సేవా రంగంమీదనే ఆధారపడి వృద్ధిని కొనసాగించిన భారత్ కేవలం 17 శాతం మాత్రమే తమవంతు పాత్ర వహించిన పారిశ్రామిక రంగం ఇకనైనా కుదుటపడి తేరుకుంటుందేమో చూద్దాం.

-భారత అవినాష్, జనగామ

### నీటి వృథాను అరికట్టాలి

ఈ వేసవికాలం నీటి కొరతతో ప్రజానీకం ఇబ్బంది పడుతుంది. ప్రస్తుతం ఎండలు తీవ్రతరం కావడంతో బోరు బావులు ఎండిపోతున్నాయి. దీంతో గ్రామీణ,పట్టణప్రాంతాలలో నీటి సమస్య ఏర్పడింది. భూగర్భజలాలు రోజురోజుకి అడుగంటిపోతున్నాయి. ఇలాంటి సమస్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలి. అందరూ నీటి వృథాను అరికట్టాలి.

-కె.రామకృష్ణ, నాగర్ కర్నూల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# బాలకార్మికుల వెట్టికి మూలం పేదరికమే

**తల్లిదండ్రులకు దూరమైన వారి ప్రేమవాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు, ఇటు ఇష్టంలేని వ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. ఇందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకాని మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకున్నాం, నిర్ణయాలు తీసుకుంటున్నాం, సమావేశాలు, సమీక్షలు చేస్తున్నాం అంతా సజావుగా జరిగిపోతున్నట్లుగా ప్రకటనలు ఇచ్చుకోవడం అంటే మనలను మనం మోసం చేసుకోవడమే.**

దామెర్ల సాయిబాబ

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీలు ఇచ్చి ప్రజల ముందు ప్రమాణాలు చేసి, ఆ తర్వాత మాట మార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చినమాట నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోతారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా?అందుకు తగిన వనరులు ఉన్నాయా? తదితర అంశాలు అన్ని పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాల కార్మికవ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేశారు, చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. అందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమనేది కాదనలేని వాస్తవం. చట్టాలు చేసేటప్పుడు ఉన్నశ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. అందుకే ఈ వ్యవస్థ చాపకిందనీరులా విస్తరిస్తున్నది. ప్రధానంగా కరోనా రక్కసి ప్రభావం విద్యారంగంపై ముఖ్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలపై తీవ్రంగా చూపింది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది విద్యార్థులు మరీ నిరుపేదల పిల్లలు బడిబాట మానేసి బాలకార్మికుల అవతారం ఎత్తారు. ఆర్థిక వసతులు లేకపోవడం, కంప్యూటర్, వాట్సాప్ ఫోన్‌లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం లేకఇవన్నీ ఉంటే అక్కడ ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో చాలామంది విద్యార్థులు చదువులకు స్వస్తిచెప్పారనే చెప్పొచ్చు. ఆ తర్వాత పాఠశాలలు తెరిచినా ఆవైపు చూడలేదు. వ్యవసాయ పనుల్లోనూ, పరిశ్రమల్లో కార్మికులుగా ఏదో చిన్నాచితక జీవనోపాధి చూసుకొని కాలం గడుపుతున్నారు. దీంతో బాలకార్మికవ్యవస్థ మళ్లీ బాగాపుంజుకున్నది. అప్పటి నుంచి యేడాదియేడాదికి పెరుగుతూ వస్తున్నదే తప్ప తగ్గడంలేదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం, ప్రకటనలు హర్షధ్వానాలు వ్యక్తం చేయడం, ఆ తర్వాత ఆచరణ గురించి పట్టించుకోకపోవడంతో ప్రయోజనాలు చేకూరలేదు. ఫలితంగా ఆటపాటలు, చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదును పెట్టి కొత్త చట్టాలు తీసుకొచ్చామని ఎన్నిసార్లు నేతలు ప్రకటించుకుంటున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో మార్గంలో ఏదో ఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది.అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపం నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలు పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నో ఏళ్ల నుంచి జరుగుతున్నా ఇటీవల పెరిగినా చాలామంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాల మీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. మన రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయంలో అప్పట్లోనే ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు.రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాల వయసుగల పిల్లలను, వ్యక్తులు కానీ, సంస్థలుకానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు

## ఒక్క మాట

కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారం పనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరోపక్క ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమల్లో గనుల వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. అయినా ఫలితం లేకుండాపోయింది. 1986లో పదమూడు రకాల వృత్తులకు సంబంధించి యాభైఏడురకాల పనులను బాలలతో చేయించరాదని మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ చట్టప్రకారం బాలకార్మికులను పనుల్లో నియమించుకునే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. అయినా లక్ష్యానికి చేరువ కాలేకపోయారు. 1994లో ఆందోళన చెందిన కేంద్రపాలకులు పటిష్టమైన చర్యలకు ఆదేశించారు. రెండు వేల సంవత్సరం నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించగలమని అధికారికంగానే ప్రకటించారు. మరొక పక్క రోజురోజుకు పెరిగిపోతున్న బాలకార్మికుల సంఖ్యను, పరిస్థితులను చూసి ఆందోళన చెందిన దేశ అత్యున్నత న్యాయస్థానం పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాల్సిందిగా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించింది. 2006లో మరొక చట్టాన్ని తీసుకువచ్చారు.దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే కోట్లాదిమంది బాలకార్మికులకు భరోసా కల్పించి వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులుగా చేయాలనే దిశగా నడుం బిగించింది. ఈ చట్టప్రకారం హోటళ్లలోనూ, ఇళ్లలోనూ రెస్టారెంట్లలోనూ, బార్లలోనూ తదితర చోట్ల పనిచేసే బాలకార్మికులందరికి విముక్తి కల్పించి ప్రత్యామ్నాయం చూపాలని నిర్దేశించారు. అలాగే బాలలను పనుల్లో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని, జరిమానాలతోపాటు జైలుశిక్ష కూడా విధించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రకటించారు. అప్పట్లో తెలుగు రాష్ట్రాల్లో వేలాది మంది బాలకార్మికులకు విముక్తి కల్పించారు. వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలబాలికలను ఎందరినో బయటకు తీసుకువచ్చి వారి వారి రాష్ట్రాలకు పంపారు. ఇందులో ఆనాటి పోలీసులు చేసిన కృషి అభినందనీయం. కానీ అలా వెళ్లినవారు తిరిగి పాతపనుల్లో ఏదోమార్గం ద్వారా వచ్చి చేరిపోయారు.ఇందుకు ముఖ్యంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేవు. బాలకార్మికులను కూపం నుంచి బయటకు తీసుకువచ్చామని పునరావాసం కల్పించామని చేస్తున్న ప్రకటనలు, ప్రచార్భాటాలుగానే మిగిలిపోతున్నాయి. అధికశాతం అలాంటి పిల్లలు తమతమ పాత పనులకే వెళ్తున్నారు.చట్టాలు తెచ్చామని సంబరపడితే సరిపోదు. అవి అమలుకు అవసరమైన సిబ్బందిని, వాతావరణ పరిస్థితులను కల్పించాలి. మరొకపక్క కొన్ని ముఠాలు దుర్భర దారిద్ర్యంలో మగ్గిపోతున్న కుటుంబాలను మాయమాటలతో గ్యాలం వేసి అంతోఇంతో డబ్బు ముట్టచెప్పి వారి పిల్లలను తీసుకువచ్చి చెరపట్టి, వెట్టిచాకిరి చేయిస్తున్నారు. ఇటుక బట్టీలు, హోటళ్లు, గాజుల తయారీ, తదితర పరిశ్రమల్లో బలవంతంగా పనిచేయిస్తున్న ఉదంతాలెన్నో బయటకు వచ్చాయి. ఈ రాక్షసముఠాలకు చిక్కిన ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కొందరు బాలలను మొన్నమధ్య కాజీపేట రైల్వేస్టేషన్‌లో అధికారులు గుర్తించారు. తల్లిదండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బుల కోసం ఇలాంటి పనుల్లో చేరుస్తున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. పాలకులు మనసుపెట్టి ఒక విషయాన్ని ఆలోచించాలి. లేత వయసులో చదువుసంధ్యలతో ఆడుతూపాడుతూకళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించనిప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతుంటారో వేరే చెప్పక్కర్లేదు. ఏ తల్లిదండ్రులు తమ పిల్లలను మనస్ఫూర్తిగా ఆవయసులో ఆ పనులకు పంపరనేది వాస్తవం.అయినా పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలు పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కేవలం వారి ఆర్థిక పరిస్థితేనన్నది సత్యం. ఆ పిల్లలు చేయరాని, చేయలేని, చేయకూడని పనులు ఎన్నో చేస్తూ ఇంకెన్ని బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా తల్లిదండ్రులకు తెలియందికాదు. అయినా వారి ఆర్థికపరిస్థితులు నోరు విప్పనీయడంలేదు. తల్లిదండ్రులకు దూరమైన వారి ప్రేమ వాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు దొరకవు. అటు తల్లిదండ్రులకు, ఇటు ఇష్టంలేని వ్యవస్థలోకి పిల్లలు బలవంతంగా ప్రవేశిస్తున్నారు. ఇందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకాని మూలాలు వదిలి చట్టాలు తెచ్చుకున్నాం, నిర్ణయాలు తీసుకుంటున్నాం, సమావేశాలు, సమీక్షలు చేస్తున్నాం, అంతా సజావుగా జరిగిపోతున్నట్లుగా ప్రకటనలు ఇచ్చుకోవడం అంటే మనలను మనం మోసం చేసుకోవడమే. ●

# భ్రూణహత్యల దశ దాటలేమా?

బి.మధుపాళి

నేటి ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తున్నా ఇంకా పుత్రుడు కావాలనే భావజాలం నుంచి తల్లిదండ్రులు బయటపడలేకపోవడం అత్యంత దురదృష్టకరమైన అంశం. ఈ మధ్యకాలంలో కర్ణాటక ప్రభుత్వం అల్ట్రాస్కానింగ్ గదిలోకి గర్భిణులతోపాటు వచ్చే అటెండర్స్‌ను నిషేధిస్తూ సర్క్యులర్ జారీ చేయడం ఎంతైనా శుభపరిణామం. ఎందుకంటే అటెండర్స్ రూపంలో అల్ట్రాస్కానింగ్ గదిలోకి వచ్చి వీడియో తీసి మరీ లింగ నిర్ధారణ చేయడమే కాదు తద్వారా మహిళ కడుపులో ఉన్నది ఆడపిల్ల అని తేలితే నిర్దాక్షిణ్యంగా అబార్షన్ చేయిస్తుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. ఇక 2011 లెక్కల ప్రకారం కశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాలలో 120 మంది అబ్బాయిలకు కేవలం 100 మందే అమ్మాయిలు ఉన్నారు. ఇలాంటి దారుణ పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉన్న నేటికీ ఒడిశా, కర్ణాటక, రాష్ట్రాలలోని లింగ నిర్ధారణ జరిపించి మరీ ఆడపిల్లలను ఏ మాత్రం జాలి, దయ, కరుణ లేకుండా వారిని మహిళ కడుపులోనే చిద్రం చేస్తున్న కడు దయనీయ పరిస్థితిని చూస్తే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరి హృదయాలు తీవ్రంగా గాయపడటం, క్షోభించడం తథ్యం. అయితే సింగపూర్, థాయిలాండ్, దుబాయ్ దేశాలలో లింగ నిర్ధారణ చేయడం నేరం కాకపోవడంతో తీరా ఈ బలహీనతను ఆధారంగా చేసుకొని పైశాచిక, రాక్షస దుర్మార్గపు ప్రవృత్తిగల కొందరు ఒక రాకెట్‌లాగా ఏర్పడి ఆ వీడియోలను ఈ దేశాలలోని వైద్యులకు పంపించి మరీ లింగ నిర్ధారణ చేయించి ఆ తర్వాత అబార్షన్ చేయిస్తున్నారు. అంటే ఎంతటి వికృత,అమానుష చేష్టలు ప్రస్తుత సమాజంలో పొడచూపుతున్నాయో ఒక్కసారి మనం వింటేనే మనం ఒళ్లు తీవ్ర గగుర్పాటుకు, మానసిక వేదనకు గురవ్వడం తథ్యం. తాగాజా మాండ్యాలో ఇలాంటి అపాయకరమైన, అనారోగ్యకరమైన, అనాగరికమైన రాకెట్‌ను పోలీసులు చేధించి పట్టుకోవడంతో తీగ లాగితే డొంకంత కదిలినట్లు ఈ విషయంలో పోలీసు డిపార్ట్‌మెంట్ వారు దేశవ్యాప్తంగా కూడా గట్టి నిఘా ఉంచడంతో ఇక చేసేదేమీలేక సమస్య అత్యంత జటిలం కావడంతో కర్ణాటక ప్రభుత్వం సత్వరమే ఈ అంశంపై కొత్త సర్క్యులర్ జారీ చేసింది. కోరడా ఝుళిపించింది. ఏదిఏమైనా ఆడపిల్లలు చదువులో అద్భుతంగా రాణిస్తున్నా, ఉపాధి అవకాశాలు పొందుతున్నా, క్రీడల్లో పథకాలతో మెరుస్తున్నా, ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నా ఇంకా జ్ఞానోదయం కాని కొంతమంది తల్లిదండ్రులు అవివేకంతో, మూర్ఖత్వంతో, మూఢనమ్మకాలతో వితండవాద వైఖరితో సుపుత్రుడే కావాలని పగటి కలలు కనడం అత్యంత దౌర్భాగ్యం. పైగా ఇది కొంత మంది మానవాళి ఉన్మాదంతో కూడుకున్న వైఖరి కూడా. ఏమైనా ప్రీ కన్సెప్షన్ అండ్ ప్రీ నాటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్-యాక్ట్ 1994 కింద లింగ నిర్ధారణ చేయించేవారికి గరిష్టంగా ఐదు సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష జరిమానా ఉన్నప్పటికీ లెక్కబెట్టని కొందరు ప్రబుద్ధులు దొంగచాటున ఈ అత్యంగ జుగుప్సాకరమైన తంతు కార్యక్రమాన్ని ఇంకను నిర్వహిస్తుండడం ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి అత్యంత ఆక్షేపణీయం. ఈ అప్రజాస్వామిక దుందుడుగు వైఖరిని శాశ్వతంగా నిర్మూలించడానికి కర్ణాటక ప్రభుత్వం తీవ్ర కసరత్తు జరుపుతుండటం ఎంతైనా అభినందనీయం. ఇలాంటి అత్యంత క్లిష్టమైన బాధ్యతను భుజస్కంధాలకు ఎత్తుకోవాల్సిన గురుత బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ●

# దశాబ్దాల కల సాకారమైన వేళ

డాక్టర్ తిరునాహరి శేషు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు తెలంగాణ ప్రజల కల నిజమైన రోజు రాష్ట్ర అవతరణ జరిగిన రోజు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకి పండుగ రోజుగానే చెప్పాలి. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినం దశాబ్దాల పోరాటం ఫలించిన రోజు ఆత్మగౌరవ స్వయం పాలన బావుటా ఎగురవేసి మోముపై చిరునవ్వు ఆవిష్కరించిన రోజు. తెలంగాణ ప్రజల ఉద్యమకారుల ఆకాంక్ష నెరవేరి తెలంగాణ ఉద్యమ నేలపది వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని నాటి ఉద్యమానికి, ఉద్యమకారులకి సమున్నత గౌరవం ఇవ్వాలని నిర్ణయించడంతో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. భాషాప్రయుక్త రాష్ట్రంగా సమైక్య ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కి బీజాలు పడ్డాయి. 1969 తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం కోసం అమరులైన వారు చేసిన పోరాట తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను దేశం ముందు పెడితే మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగాలు అంతిమ లక్ష్యాన్ని ముద్దాడి రాష్ట్రాన్ని సాధించిన ఘట్టం అపురూపం రాష్ట్రం ఆవిర్భావం అజరామరం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల బలమైన ఆకాంక్ష మాత్రమే కాదు. త్యాగాల పునాది కూడా రాష్ట్ర ఏర్పాటు కోసం 1969లో 369మందిని ప్రభుత్వం బలి తీసుకుంటే మలిదశ ఉద్యమంలో 1200 మంది తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలు మొక్కవోని దీక్ష దక్షతతో ఆరు దశాబ్దాలకుపైగా ఉద్యమించి రాష్ట్రం సాధించుకున్నారు. ఉద్యమాన్ని అణచడానికి రాజకీయ కుట్రలు జరిగినా, ప్రభుత్వ నిర్బంధాలు పెరిగినా ప్రజల ఆకాంక్షల ముందు, పోరాటాల ముందు త్యాగాల ముందు రాష్ట్ర సాధన ప్రక్రియలో ఎదురైన అవరోధాలు ఏవి నిలబడలేదనే చెప్పాలి. 1969 తెలంగాణ ఉద్యమంలో పోలీసు తూటాలకు ఎదురు నిలిచి ప్రాణాలను బలిఇచ్చినా మలిదశ ఉద్యమంలో రాష్ట్రం కోసం ప్రాణాలను లెక్కచేయని తెగింపు తెరువలాంటి ఒక అరుదైన సంఘటనలు ఒక్క తెలంగాణ ఉద్యమంలోనే కనపడతాయి. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను త్యాగాలను గుర్తించి ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌కి దేశవ్యాప్తంగా మద్దతు దొరకడంతో రాష్ట్రం ఇవ్వవలసిన అనివార్యత ఏర్పడిందనే చెప్పాలి. తెలంగాణ ఉద్యమం 1971లో 5వ లోక్‌సభకి జరిగిన ఎన్నికల నుండి మొదటిసారిగా రాజకీయ రూపం తీసుకుందనే చెప్పాలి. ఆ లోక్‌సభఎన్నికలలో తెలంగాణ ప్రజాసమితి నుండి14మంది పోటీచేస్తే 11 ఎంపిస్థానాలలో తెలంగాణ ప్రజాసమితిని గెలిపించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ ఎంత బలమైనదో కాంగ్రెస్ అధిష్టానానికి ముఖ్యంగా ఇందిరాగాంధీకి తెలిసి వచ్చేలా ప్రజలు తీర్పు ఇచ్చారనే చెప్పాలి. కానీ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తెలంగాణ ప్రజాసమితి నుండి గెలిచిన ఎంపిలు మర్రి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో




కాంగ్రెస్‌లో చేరిపోవడంతోపాటు 1972లో తెలంగాణ ప్రాంతానికి చెందిన పివి నరసింహారావుని సమైక్య ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేయడంతో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణఉద్యమం తాత్కాలికంగా సద్దుమణిగిందనే చెప్పాలి. కానీ రాజకీయంగా ఇబ్బందులు ఎదురైనా ప్రజాసంఘాలు విప్లవ సంఘాలు తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా ఉంచే బాధ్యతను భుజాలకి ఎత్తుకున్నాయి. మళ్లీ 2001లో కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటైన తర్వాత తెలంగాణ ఉద్యమం బలమైన రాజకీయ రూపం తీసుకుందనే చెప్పాలి. 2001 తరువాత ప్రత్యక్షంగానూ అయిష్టంగానూ తెలంగాణ ఉద్యమానికి మద్దతు ఇవ్వవలసిన అనివార్య పరిస్థితి అన్ని పార్టీలకి ఏర్పడింది కాబట్టే 2004లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన యూపిఏ ప్రభుత్వం తన కామన్ మినిమం ప్రోగ్రాంలో ఏకాభిప్రాయంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఒక అంశంగా పెట్టింది. టిఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి ఊదితే జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమమా- సంకల్పమమా! ఆరు దశాబ్దాలకుపైగా తెలంగాణ ఉద్యమం అవిశ్రాంతంగా కొనసాగిందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమం ఎంతటి కీలకపాత్రను పోషించిందో కాంగ్రెస్‌పార్టీ సంకల్పం కూడా ఉద్యమానికి తోడై ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష, సఫలీకృతమైందనే చెప్పాలి. ఉద్యమకాంక్షతోపాటు కాంగ్రెస్‌పార్టీ సంకల్పబలం తోడైంది కాబట్టే తెలంగాణప్రత్యేక రాష్ట్ర కల సాకారమైంది. 1999 జార్ఖండ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ఏర్పాటైనా నాటిబిజెపి పార్టీ సంకల్పించకపోవడం వలనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాలేదనేది నిజం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా విదర్భ, గుర్ఖాల్యాండ్, బుందేల్ఖండ్,పూర్వాంచల్, సౌరాష్ట్ర, బోడోలాండ్, కొంగునాడు,తులనాడు, సింధురాష్ట్రం, హరిత ప్రదేశ్, వింధ్యప్రదేశ్ లాంటి సమాంతర ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు జరిగాయి. కానీ ఏ ఒక్క రాష్ట్రం ఏర్పడకపోయినా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని కాంగ్రెస్ పార్టీ బలంగా సంకల్పించడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందనే విషయాన్ని మర్చిపోకూడదు. ఒకనాడు ఆంధ్ర లాబీయింగ్‌కి తలొగ్గి రాష్ట్ర ఏర్పాటును ఆలస్యం చేసినా కాంగ్రెస్ పార్టీ మరొకసారి ఆంధ్ర లాబీయింగ్‌కి వెరువక రాష్ట్ర ఏర్పాటుకే ముందడుగు వేసింది. రాష్ట్ర విభజన చేస్తే కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందనే అభిప్రాయం కలిగినా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియని కాంగ్రెస్ పార్టీ పూర్తి చేసింది. కాబట్టే దక్షిణాదిలో అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ బలంగా ఉన్నా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం తన ఉనికినే కోల్పోయిందనేది వాస్తవ రాజకీయ ముఖచిత్రంగా కనపడుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంచేర్చటంలో యూపిఏ ఛైర్‌పర్సన్‌గా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా సోనియా గాంధీ చొరవ మరువలేనిది. 2009లో అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి పి.చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందనే ప్రకటనకి కట్టుబడిన సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా అటుపార్టీని ఇటుప్రభుత్వాన్ని భాగస్వామ్యపక్షాలను ఒప్పించి తెలంగాణ రాష్ట్రఏర్పాటులో సోనియాగాంధీ తనదైన ముద్ర వేసుకున్నారు. సోనియాగాంధీ చొరవతోనే క్రియాశీలతతోనే రాష్ట్రం ఏర్పాటుకి ఉన్న అన్నిఅడ్డంకులు తొలగాయనేది జగద్వితం.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ఒక అత్యున్నత రాష్ట్రంగా నిలబెట్టినప్పుడే ప్రజలు ఆకాంక్షలు ఉద్యమ లక్ష్యాలు నెరవేరి తెలంగాణ అమరులకు నిజమైన నివాళి రాష్ట్ర సాధకులకు గౌరవం దక్కుతుంది. ●

# రఫాపై ఆగని ఇజ్రాయెల్ దాడులు



**రఫా, మే 31:** అంతర్జాతీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, అగ్రరాజ్యం అమెరికా మొత్తుకుంటున్నా ఇజ్రాయెల్ మాత్రం వెనకడుగు వేయడం లేదు. హమాస్ నిర్మూలనే ధ్యేయంగా మొండిగా ముందుకెళ్తోంది. దాడులను తక్షణమే ఆపాలన్న అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలను పెడచెవిన పెట్టి రఫా నగరంపై లాంఛర్లు, బాంబులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఉగ్రవాదుల మాట అటుంచింతే.. సాధారణ పౌరులే ఎక్కువగా మృత్యువాత పడుతున్నారు.

## మరో 11మంది పౌరులు మృతి

హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా శుక్రవారం రఫాలోని రెండు వేర్వేరు ప్రాంతాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో 11 మందికి పైగా పౌరులు మృత్యువాత పడ్డారు. ఆ దేశం వైమానిక దాడులకు పాల్పడుతుండటంతో ఎప్పుడేం జరుగుతుందోనని పాలస్తీనియన్లు బిక్కుబిక్కుమంటున్నారు. మరోవైపు సెంట్రల్ గాజాలోని ఓ శరణార్థి శిబిరంపై జరిగిన వైమానిక దాడిలో పదులు సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రఫా ప్రాంతంలో ఆపరేషన్ ఇకముందూ కొనసాగుతుందని ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది. సులభంగా దాడులు చేసేందుకు వీలుగా నగరంలోనే పలు రాకెట్ లాంఛర్లు, సొరంగాలను ధ్వంసం చేసే ప్రత్యేక ఆయుధాలను సిద్ధం చేసుకుంది. గతేడాది అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడి చేసినప్పటి నుంచి ఆ దేశం ప్రతీకారంతో రగిలిపోతోంది.

ఐదు రోజుల క్రితం రఫాపై ఇజ్రాయెల్ చేసిన భీకర వైమానిక దాడిలో ఏకంగా 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. 60 మందికి గాయాలయ్యాయి. ప్రాణాలు కోల్పోయిన వారిలో సగం మంది మహిళలు, చిన్నారులే. ఇప్పటివరకు గాజా పోరులో అత్యంత పాశవికమైన దాడుల్లో ఒకటిగా దీన్ని పేర్కొంటున్నారు. గుడారాలు తగలబడుతున్న దృశ్యాలు, మంటల్లో కాలిపోతున్న మృతదేహాలు, అవయవాలను కోల్పోయిన చిన్నారులకు సంబంధించిన విడియోలు ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఇంత జరిగినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా దాడులను ఉధృతం చేస్తామని ఆ దేశం చెబుతుండటంతో.. ఇంకా ఎలాంటి పరిణామలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని అక్కడి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# జూలై 11న ట్రంప్‌కు శిక్ష ఖరారు!

## శృంగార తార కేసులో దోషిగా తేలిన మాజీ అధ్యక్షుడు

**న్యూయార్క్, మే 31:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దోషిగా తేలారు. శృంగార తార స్టార్మీ డేనియల్‌తో అక్రమ సంబంధం కేసులో ఆయనపై నమోదైన అన్ని ఆరోపణలు రుజువైనట్లు న్యూయార్క్ కోర్టు తేల్చింది. దాదాపు 34 అంశాల్లో ఆయనను దోషిగా నిర్ధారించింది. ఇలా ఓ కేసులో దోషిగా తేలిన అమెరికా తొలి మాజీ అధ్యక్షుడు ట్రంపే కావడం గమనార్హం. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన బైడెన్‌తో తలపడనున్న విషయం తెలిసిందే. మరో ఐదు నెలల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ తీర్పువెలువడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఆరోపణలేమిటి?:** స్టార్మీ డేనియల్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. 2016 అధ్యక్ష ఎన్నికల సమయంలో దీనిపై ఆమె నోరు విప్పకుండా ట్రంప్ పెద్ద మొత్తంలో డబ్బు ముట్టజెప్పారని అభియోగాల్లో పేర్కొన్నారు. తన న్యాయవాది ద్వారా ఆమెకు సొమ్ము ఇప్పించారని తెలిపారు. 34 అంశాల్లో ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. సుదీర్ఘ విచారణ అనంతరం అవన్నీ నిజమేనని తాజాగా కోర్టు తేల్చింది. ట్రంప్‌తో అక్రమ సంబంధం వాస్తవమేనని స్టార్మీ డేనియల్స్ స్వయంగా కోర్టులో వాంగ్మూలం ఇచ్చిన సంగతి తెలిసిందే.

దోషిగా తేలడంతో ట్రంప్ జైలుకెళ్లాల్సిందేనా అనే ప్రశ్న అందరిలో తలెత్తుతోంది. జూలై 11న ఆయనకు కోర్టు శిక్ష ఖరారు చేయనుంది. బిజినెస్ రికార్డులు తారుమారు చేయడమనేది న్యూయార్క్‌లో తక్కువ తీవ్రత ఉన్న నేరంగా పరిగణిస్తారు. గరిష్టంగా నాలుగేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుంది. దీనిపై పూర్తి విచక్షణాధికారం న్యాయమూర్తిదే. ఒకవేళ జైలుశిక్ష కాకపోతే జరిమానా కూడా విధించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.



**ఎన్నికల్లో పోటీ పరిస్థితేమిటి?:** తాజా కోర్టు తీర్పుతో ట్రంప్ అధ్యక్ష అభ్యర్థిత్వంపై ఎలాంటి ప్రభావం ఉండదని న్యాయనిపుణులు తెలిపారు. నేరారోపణలు రుజువైతే ఎన్నికల్లో పోటీ నుంచి వైదొలగాలనే నిబంధనేమీ లేదని వెల్లడించారు. 1920లో ఓ సోషలిస్టు నేత జైలులో ఉండే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారని కొందరు గుర్తు చేశారు. తాజాగా ట్రంప్ సైతం యథావిధిగా ప్రచారం కొనసాగించొచ్చని వెల్లడించారు. ఇప్పటికీ బైడెన్‌ను ఓడించే సత్తా ట్రంప్‌నకు ఉందని అక్కడి ప్రముఖ రాజకీయ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నారు.

# వడగాడ్పులను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

## రాజస్థాన్ హైకోర్టు ప్రభుత్వానికి సూచన

**జైపూర్, మే 31:** వేసవి వడగాడ్పులను జాతీయ విపత్తుగా పరిగణించాలని రాజస్థాన్ హైకోర్టు కేంద్రానికి సూచనలు చేసింది. వడగాడ్పులను జాతీయ అత్యవసర పరిస్థితిగా ప్రకటించాలని, గత కొద్దివారాలుగా దేశవ్యాప్తంగా వేసవి ఉష్ణోగ్రతల తాపానికి అనేకమంది చనిపోతున్నారని హైకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. కఠిన కార్యాచరణ అమలుచేయకపోతే మన భావి తరాలు కూడా మనం నష్టపోయే ప్రమాదం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఒక్క రాజస్థాన్‌లోనే వేసవి వడగాడ్పులకు ఐదుగురు చనిపోయినట్లు ప్రభుత్వ గణాంకాలే చెపుతున్నాయని న్యాయమూర్తులు అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధండ్ మాట్లాడుతూ మృతులు కుటుంబాలకు తక్షణమే పరిహారం అందచేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించారు. వేసవి వేడి నివారణ తక్షణ కార్యాచణకు ప్రణాళిక రూపొందించాలని రాజస్థాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. హీట్ యాక్షన్ ప్లాన్ అమలుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని, రాజస్థాన్ వాతావరణ మార్పుల ప్రాజెక్టుప్రణాళిక కింద తక్షణ ప్రణాళికలు అమలు చేయాలన్నారు. తీవ్రస్థాయికి చేరిన వేసవి వడగాడ్పులనుంచి ప్రజలను రక్షించే సంక్షేమ కార్యాచరణ అమలుచేయడంలో ప్రభుత్వం కొంత వెనుకబడే ఉందని ప్రణాళికలు ఉన్నా అమలులో జాప్యం ఉందని న్యాయమూర్తి ధండ్ అన్నారు. అలాగే అధికారులు కూడా ఈ వడగాడ్పుల సమయంలో ఎస్ఎంఎస్‌లు, ఎఫ్ఎం రేడియో టెలివిజన్, మొబైల్ యాప్స్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలద్వారా విస్తృత అవగాహన కల్పించే ప్రకటనలు ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా కల్తీ ఆహారాన్ని సేవించకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, వాతావరణ కాలుష్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని అందుకుగాను ప్రత్యేక చట్టం చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈతీర్పును ఈ భూగోళాన్ని రక్షించండి, ప్రపంచ భావితరాన్ని పరిరక్షించండి అన్నశీర్షికతో తీర్పును వెలువరించారు.



# విమానానికి బాంబు బెదిరింపు

## శ్రీనగర్ ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్



**శ్రీనగర్, మే 31:** హగాల్లో ఉన్న విమానానికి బాంబు బెదిరింపు ఘటన కలకలం రేపింది. ఇది కాస్తా శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కార్యకలాపాలకు అంతరాయం కలిగించింది. ఎయిర్ విస్తారాకు చెందిన ఒక విమానం178మంది ప్రయాణీకులతో ఢిల్లీనుంచి శ్రీనగర్‌కు బయలుదేరింది. అయితే ఆ విమానంలో బాంబు ఉందంటూ శ్రీనగర్ ఎయిర్ పోర్టులోని ఎటిసికి సమాచారం అందింది. దీనితో అధికారులు భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తం అయ్యారు. ఆవిమానం ఎయిర్ పోర్టులో సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణీకులను సిబ్బందిని కిందికి దించి వేసారు. అనంతరం దాన్ని ఖాళీప్రదేశానికి తరలించి బాంబు స్క్వాడ్ బృందాలు జాగిలాల సాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. పేలుడు పదార్థాలేమీ లభించకపోవడంతో అంతా ఊపిరి తీసుకున్నారు. ఈ పరిణామాలతో ఎయిర్ పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు గంటపాటు కార్యకలాపాలు నిలిచిపోయాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై విచారణ ప్రారంభించామని ఎయిర్ పోర్టు, డిజిసిఎ అధికారులు తెలిపారు.

# జూన్ 2న లొంగిపోతా..నా తల్లిదండ్రులు జాగ్రత్త

## ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఉద్వేగం

**న్యూఢిల్లీ, మే 31:** ఎన్నికల ప్రచారం నిమిత్తం మధ్యంతర బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జూన్ రెండున తిరిగి లొంగిపోనున్నారు. శుక్రవారం మీడియాలో సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. జైల్లో తనను ఎన్ని వేధింపులకు గురిచేసినా తలవంచనని తన మద్దతుదారులకు వెల్లడించారు. జూన్ రెండున నేను లొంగిపోవాల్సి ఉంది. ఈసారి ఎంతకాలం జైలులో ఉంటానో తెలియదు. నియంతృత్వం నుంచి ఈ దేశాన్ని కాపాడేందుకు నేను జైలు వెళుతున్నాను. అందుకు గర్వంగా ఉంది. వారు నన్ను అణచివేయడానికి ప్రయత్నించారు. జైల్లో ఉన్నప్పుడు మెడిసిన్ అందకుండా అడ్డుకున్నారు. అరెస్టయినప్పుడు 70 కేజీలు ఉన్నాను. అక్కడున్న సమయంలో ఆరు కేజీలు తగ్గిపోయాను. బయటకు వచ్చిన తర్వాత ముందులాగా బరువు పెరగలేదు. దాంతో కొన్ని పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అంతర్గతంగా ఉన్న ఆరోగ్యపరిస్థితికి ఇది ఒక సంకేతం కావచ్చని వారు అనుమానిస్తున్నారు అని వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటినుంచి బయలుదేరి పోలీసుల ముందు లొంగిపోతానని కేజ్రీవాల్ చెప్పారు. ఈసారి తనను ఇంకా వేధింపులకు గురిచేసేలా ప్రయత్నాలు జరగవచ్చు. నేను జైలుకెళ్లిన తర్వాత ప్రజల గురించే ఎక్కువ ఆలోచిస్తాను. ఈ సమయంలో మీకు ఒక హామీ ఇస్తున్నాను. మీకు అందుతున్న సేవల్లో ఎలాంటి మార్పు ఉండదు. త్వరలో నా తల్లులు, సోదరీమణులకు రూ.1000 అందుతాయి. ఒక కుమారుడిలా నేను మీ కోసం పనిచేశాను. ఈ రోజు మీకొక అభ్యర్థన చేస్తున్నాను. అనారోగ్యంతో ఉన్న నా తల్లిదండ్రుల్ని జాగ్రత్తగా చేసుకోండి అని కోరారు. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఇటీవల సుప్రీంను ఆశ్రయించారు. జూన్ 9న జైలుకు వెళ్లి లొంగిపోతానని పేర్కొన్నారు. అయితే దానిపై ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. ప్రస్తుతం ఢిల్లీ కోర్టులో, రెగ్యులర్, మధ్యంతర బెయిల్ కోసం ఆయన వేసిన పిటిషన్లు విచారణ దశలో ఉన్నాయి.



# కర్ణాటక సిఎం, డిప్యూటీ సీఎంకు చేతబడి..!



**బెంగళూరు, మే 31:** కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు చేశారు. రాజకీయ ప్రత్యర్థులు తనకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు వ్యతిరేకంగా కేరళలోని ఓ దేవాలయంలో అఘోరాలు, తాంత్రికుల ద్వారా చేతబడి చేయిస్తున్నారని చెప్పడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఇదంతా తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు చేస్తున్నారన్నారు. కేరళలోని రాజరాజేశ్వరి ఆలయానికి సమీపంలో ఎకాంత ప్రదేశంలో అఘోరాలతో ప్రత్యేకయాగం నిర్వహిస్తున్నట్లు తనకు పక్కా సమాచారం అందిందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రత్యర్థులు తమపై ఇలాంటి చర్యలకు పాల్పడు తున్నారని మండి పడ్డారు. శత్రువులను నిర్మూలించే 'రాజకంటక', 'మరణ మోహన స్తంభన' యాగాలు చేయిస్తున్నారని, పూజలో పాల్గొన్న వారే దీని గురించి తమకు తెలిపారని సంచలన విషయాలు వెల్లడించారు. అఘోరాల ద్వారా 21 ఏర్రమేకలు, మూడు గేదెలు, 21 నల్లగొర్రెలు, 5 పందులు చేత బడిలో బలిఇస్తున్నారని తెలిపారు. బీజేపీ, జేడీ-ఎస్ నాయకులు చేతబడి చేయిస్తున్నారా అని పలువురు ప్రశ్నించినపుడు .. కర్ణాటకకు చెందిన రాజకీయ నాయకులే అంటూ శివకు మార్ బదిలిచ్చారు. 'దీన్ని ఎవరు చేయిస్తున్నారో నాకు తెలుసు, వారు తమ ప్రయత్నాలను కొనసాగించనివ్వండి, నేను ఇబ్బంది పడను, అది వారి విశ్వాసానికే వదిలేస్తున్నా. నేను నమ్మిన శక్తి నన్ను రక్షిస్తుంది' అని శివకుమార్ చెప్పారు. ఎవరు నిర్వహిస్తున్నారో చెప్పమంటూ మీడియా ప్రతినిధులు ఒత్తిడి చేయగా అందుకు ఆయన నిరాకరించారు. దీనిపై మీడియా దర్యాప్తు చేయాలంటూ బదులిచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం శివకుమార్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలపై స్పందించారు.

జూన్ 2న బెంగళూరులో శాసనభ్యుల సమావేశం ఉంటుందని ప్రకటించారు. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలందరినీ ఆహ్వానించామన్నారు. ఈ సమావేశంలో పార్టీ వ్యవహారాలు, ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి '300 మంది అభ్యర్థుల్లో 65 మందిని షార్ట్‌లిస్ట్ చేశామని వెల్లడించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కుమారుడు డాక్టర్ యతీంద్ర తన తండ్రికోసం ఎమ్మెల్యే సీటు వదులుకున్నప్పటి నుంచి ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలనే నిబద్ధతతో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పరాజయం పాలైన వారితోపాటు ప్రముఖ నేతలు టికెట్లు కోరుతున్నారని, ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన అభ్యర్థులను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు.




## 90 సెకన్లలో 29 పదాలు

### అమెరికా 'స్పెల్లింగ్ బీ' విజేతగా తెలుగు సంతతి బాలుడు!

**వాషింగ్టన్, మే 31:** అగ్రరాజ్యం అమెరికాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్పెల్లింగ్ బీ పోటీల్లో ఈ ఏడాది కూడా భారత అమెరికన్ విద్యార్థుల హవా కొనసాగింది. 2024 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బీ పోటీల్లో తెలుగు సంతతికి చెందిన 12 ఏళ్ల బృహత్ సోమ విజేతగా నిలిచాడు. 90 సెకన్లలో .. సహా 29 పదాల స్పెల్లింగ్‌లను తప్పు లేకుండా చెప్పి.. కప్‌తో పాటు 50 వేల డాలర్ల నగదు బహుమతి గెలుచుకున్నాడు. ఫ్లోరిడాకు చెందిన బృహత్ ప్రస్తుతం ఏడో గ్రేడ్ చదువుతున్నాడు. అతడి తండ్రి శ్రీనివాస్ సోమ స్వస్థలం తెలంగాణలోని నల్గొండ. ఈ ఏడాది స్పెల్లింగ్ పోటల్లో 245 మంది విద్యార్థులు పాల్గొనగా.. వీరిలో 8 మంది ఫైనల్‌కు చేరుకున్నారు. ఇందులో బృహత్, ఫైజ్ జాకీ మధ్య టై అయ్యింది. టై బ్రేకర్‌గా ఇద్దరికీ 90 సెకన్ల సమయం ఇచ్చారు. ఇందులో జాకీ పదాలను సరిగ్గా చెప్పగా.. బృహత్ 29 పదాల స్పెల్లింగ్‌లను తప్పుల్లేకుండా చెప్పి టైటిల్ గెల్చుకున్నాడు.

# 'పోల్' పదనిసలు



చివరి విడత లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్ సామాగ్రితో బయలుదేరిన సిబ్బంది

## ఏడో విడత పోలింగ్ నేడే

### 57 నియోజకవర్గాల్లో 904 మంది పోటీ

### బరిలో కాశీ నుంచి మోడీ, హిమాచల్ నుంచి కంగనారనౌత్



**న్యూఢిల్లీ, మే 31**: సార్వత్రిక ఎన్నికల్లో చిట్టచివరి అంకానికి తెరలేచింది. ఏడో విడత పోలింగ్‌కు ఎన్నికల సంఘం అధికారులు సర్వం సిద్ధంచేసారు. శనివారం దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల్లోని 57 నియోజకవర్గాలకు పోలింగ్ జరుగుతుంది. ఈ చివరి అంకం అటు జాతీయ పార్టీలకు, ఇటు ప్రాంతీయ పార్టీలకు కూడా కీలకంగా నిలిచింది. మొత్తం 904 మంది అభ్యర్థులు ఈ దశలో పోటీచేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు అన్ని దశలతోపాటే జూన్ నాల్గవ తేదీ విడుదలవుతాయి. ఏప్రిల్ 19వ తేదీ ప్రారంభం అయిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జూన్ 1వ తేదీతో ముగుస్తోంది. బీహార్‌లో ఎనిమిది స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. నలందా, పాట్నాసాహిబ్, పాటలీపుత్ర, ఆర్రా, బుక్సర్; ససారాం, కారాకత్, జహనాబాద్‌లలో పోలింగ్ జరుగుతుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో నాలుగుస్థానాలు అంటే కాంగ్రా, మండి, హమీర్‌పూర్, సిమ్లాలకు ఎన్నికలు జరుగతాయి. ఒడిశాలో ఆరు స్థానాలకు ఏడోదశలో పోలింగ్ జరుగుతోంది. మయూర్‌బంజ్, బాలాసోర్, భద్రక్, జాజ్‌పూర్, కేంద్రపారా, జగత్‌సింగ్‌పూర్‌లలో‌పోలింగ్ జరుగుతుంది. పంజాబ్‌లో 13స్థానాలు ఏడోదశ పోలింగ్‌కు వస్తున్నాయి. గురుదాస్‌పూర్, అమృత్‌సర్; ఖాదూర్‌సాహిబ్, జలంధర్ ఎస్సీ, హోషియార్‌పూర్‌ఎస్సీ, ఫిరోజ్‌పూర్, భటిండా, సంగ్రూర్, పాటియాలా స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఉత్తరప్రదేశ్‌లో కూడా ఏడో విడతలో మహరాజ్‌గంజ్, గోరఖ్‌పూర్, కిషన్‌నగర్, డియోరాయి, బాంగ్స్ న్, ఘోసి, సలేమ్‌పూర్, బల్లియా, ఘాజిపూర్, చందౌలి, వారణాసి, మీర్జాపూర్; రాబర్ట్స్ గంజ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. పశ్చిమబెంగాల్‌లో తొమ్మిది స్థానాలు అంటే దమదమ్, బరసాత్, బసీర్హట్, జయ్‌నగర్, మథురాపూర్, డైమండ్ హార్బర్; జాదవ్‌పూర్, కోల్‌కత్తా దక్షిన్, కోల్‌కత్తా ఉత్తర్ నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. జార్ఖండ్‌లోకూడా మూడుస్థానాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. రాజ్‌మహల్, దుంకా, గొడ్డా స్థానాలుంటే కేంద్రపాలితప్రాంతం చండీఘర్‌లో కూడా ఏడోదశలోనే ఎన్నికలు జరుగుతాయి. ఈదశలో వారణాసినుంచి ప్రధాని మోడీ పోటీలో ఉంటే హిమాచల్‌ప్రదేశ్‌నుంచి బాలివుడ్‌నటి కంగనారనౌత్ మండి స్థానం నుంచి పోటీలో ఉన్నారు.

## ప్రధానిగా రాహుల్ గాంధీయే బెస్ట్!

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, మే 31:** సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని స్థానంలో రాహుల్‌గాంధీయే బెస్ట్ అని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రకటించారు. కూటమి బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయేను ఓడించి అధికారంచేపట్టడం ఖాయమని, తమ కూటమి ప్రభుత్వంలో రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేందుకు అన్ని అర్హతలు ఉన్న నాయకుడని ఆయన అన్నారు. అలాగే ప్రియాంక గాంధీ వాద్రా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం అన్న అంశంపై స్పందిస్తూ ఆమె పోటీచేయాల్సి ఉండాల్సిందని, అయితే కుటుంబ పార్టీ అన్న అపవాదును రానీయకుండా ఉండేందుకే ఆమె ఎన్నికల్లో పోటీకి వెనుకాడారన్నారు. ప్రియాంక తన సోదరుడికి మద్దతుగా రాయ్‌బరేలి, అమేథిల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎన్నికలకు ముందు భారత్‌జోడో యాత్రలు నిర్వహించి ప్రజల మనస్సుల్లో రాహుల్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అంతేకాకుండా మిత్రపక్షాలతో కలిసి కొన్ని సందర్భాల్లో వేదికలు కూడా పంచుకున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీపై నేరుగా విమర్శలు చేసే సత్తా ఉన్న నాయకుడని అన్నారు. తనవరకూ నాఛాయిస్ ఎవరని అడిగితే ప్రధాని పదవికి రాహుల్ గాంధీయేనని ఖర్గే చెప్పారు. యువతకుప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్ దేశం మొత్తం పర్యటించి అవగాహన పెంచుకున్న నాయకుడని అన్నారు. అయితే గతంలో ఎఐసిసి అధ్యక్షుడిగానే ఖర్గే మాట్లాడుతూ కూటమి ఎన్నికల్లో సంఘటితంగా పోటీచేస్తుందని, ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రధాని అభ్యర్థి ఎవరన్నది కూటమి నిర్ణయిస్తుందన్నారు. ఢిల్లీసీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కూడా కూటమి నేతలు ఎన్నికలు ఫలితాలు వెల్లడి అయిన తర్వాత నాయకుడు ఎవరన్నది నిర్ణయిస్తారని చెప్పారు. ఖర్గేపరంగాచూస్తే ఇటీవలే పిఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై వ్యాఖ్యానించేందుకు తిరస్కరించారు. ఇండియా కూటమి విజయం సాధించిన తర్వాతనే ప్రధాని అభ్యర్థి ఎవరన్నది తెరపైకి వస్తుందని అంతవరకూ ఉమ్మడిగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. పిఎం అభ్యర్థి రేసులో తాను కూడా ఉన్నట్లువస్తున్న వార్తలను ఖర్గే ఖండించారు. ప్రధాని అభ్యర్థిగా నేనెలా ప్రతిపాదించుకుంటానని, కూటమి పార్టీలు నిర్ణయించాల్సి ఉంటుందని, అయినా తాను రేసులో లేనని స్పష్టంచేసారు. తనవరకూ తాను ప్రియాంక పోటీచేయాలనే భావించానని, అయితే రాహుల్ జీ తన ప్రచారానికి ఒకరు ఉండాల్సి ఉంటుందని, తాను దేశవ్యాప్త ప్రచారానికి వెళితే తాను పోటీచేసే నియోజకవర్గాల్లో ప్రియాంక ఉంటారన్న ఉద్దేశ్యంతోనే ఆమె ఎన్నికల్లో పోటీచేయలేదని అన్నారు. పోలింగ్ అనంతర పరిణామాలను చర్చించుకునేందుకే ఈనెల ఒకటవ తేదీ కూటమి నేతలు అందరూ సమావేశం అవుతున్నామన్నారు.




## బిగ్‌స్క్రీన్‌పై ఎన్నికల ఫలితాలు

### మహారాష్ట్రలో థియేటర్లు హౌస్‌ఫుల్

### ప్రత్యేక రేట్లతో టికెట్లు జారీ



**న్యూఢిల్లీ,మే 31:** సార్వత్రిక ఎన్నికల సందడి ముగింపుదశకు చేరుకుంది. శనివారం అంటే జూన్ ఒకటవ తేదీ చివరి విడతపోలింగ్ జరుగుతుంది. దేశప్రజల కళ్లన్నీ ఎన్నికల ఫలితాలపైనే రేపు ఓ టింగ్‌ముగిసిన వెంటనే మీడియా సోషల్‌మీడియాలో ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు కూడా మారుమోగుతాయి. జూన్ 4నాటి ఓట్లలెక్కింపుపై ఉత్కంఠ మరింతపెరిగే అవకాశం ఈ ఎగ్జిట్‌పోల్స్ కల్పిస్తున్నాయి. ఆరోజు దేశం మొత్తం టివిలు ఫోన్లకు అతుక్కుపోతుంది. ఇపుడు మరో కొత్త ఒరవడి తెరపైకి వచ్చింది. ఎన్నికల ఫలితాలు థియేటర్ స్క్రీన్స్‌పై కనిపించనున్నాయి. మహారాష్ట్రలోని కొన్ని థియేటర్లు ఈఫలి తాలను ప్రత్యక్షప్రసారం చేసేందుకు సిద్ధం అయ్యాయి. ముంబయిలోని ఎస్ఎం5 కల్యాణ్, సియాన్, కంజూర్‌మార్గ్‌లోని మూవీ మ్యాక్స్ థియేటర్లు ఠాణెలోని ఎటర్నిటీ మాల్, వండర్‌మాల్, నాగ్‌పూర్ లోని మూవీమ్యాక్స్ ఎటర్నిటీ, పూణెలోని మూవీ మ్యాక్స్ తదితర థియేటర్లు జూన్ 4న ఎన్నికల ఫలితాలను పెద్దస్క్రీన్‌పై ప్రసారంచేయనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే పేటిఎం వంటి వేదికల్లో బుకింగ్స్‌ను ప్రారంభించారు. ఆరుగంటలపాటు ఫలితాలను థియేటర్లలో ప్రత్యక్షప్రసారం చేస్తారు. ఇందుకోసం టికెట్‌ధరలు రూ. 99 నుంచి రూ.300వరకూ ఉన్నాయి. ఇప్పటికే అన్ని థియేటర్లలో ఫలితాలప్రదర్శనకు హౌస్‌ఫుల్ అయినట్లు తెలుస్తోంది. టికెట్ బుకింగ్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్లను కొందరు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంతో ప్రస్తుతం ఇవి వైరల్ అయ్యాయి.

1-6p6exHMNWJQE.qxd:1-6p6exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1



# పోస్టల్ బ్యాలట్‌పై వైఎస్సార్సీ నేతల ఆందోళన

## ప్రజలకు వాస్తవాలు తెలియాలి :టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు



**అమరావతి, మే 31, ప్రభాతవార్త ప్రతినిధి:** పోస్టల్ బ్యాలట్ అంటే వైఎస్సార్సీ నేతలు ఎందుకు అంతగా భయపడుతున్నారో అర్థం కావటం లేదని టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు అన్నారు. శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాజాగా హైకోర్టులో వైఎస్సార్సీ పార్టీ తరపున సిఇఇ ఇచ్చిన ఒక వివరణ మీద వైఎస్సార్సీ నేతలు రిట్ ఫైల్ చేశారన్నారు. వైఎస్సార్సీ నేతలు ఆ కేసులు విత్‌డ్రా చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అది చెప్పకుండా సిఇఇ , మేం ఒక మెమోని విత్ డ్రా చేసుకుంటున్నామని చెప్పారన్నారు. వైఎస్సార్సీ దాన్ని హైలెట్ చేస్తోందన్నారు. అదేదో పెద్ద విజయం సాధించినట్టు చెప్పుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర సిఇఇ టిడిపికి ఫేవర్‌గా చేసినట్టు చెప్పుకుంటున్నారని అన్నారు. ఇలా వివిధ రకాలుగా వారి నీలి మీడియాలో రాసుకున్నారని అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ పోస్టల్ బ్యాలట్‌లో ఓటేసినపుడు 13ఏ డిక్లరేషన్ ఇవ్వాలని సర్క్యులర్ ఇచ్చిందన్నారు. అందులో గెజిటెడ్ ఆఫీసర్ సంతకం పెట్టాలని,ఆయనే సంతకం పెట్టి సీల్ వేసి ఇవ్వాలన్నారు. ఇది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ఎక్కడైనా పొరపాటున స్టాంప్, సీల్ లేకపోయినా, ..అలాంటి బ్యాలట్స్‌ను తిరస్కరించొద్దని వ్యాలిడ్‌లోకి తీసుకుని కౌంట్ చేయాలని 2023లోనే కేంద్ర ఎన్నికల కమిషన్ సర్క్యులర్ జారీ చేసిందని తెలిపారు. నేడు దాన్ని ఉటంకిస్తూ, 27.5.24 తేదీన ఎపి సిఇఇ పోస్టల్ బ్యాలట్‌ను మేం రిజెక్ట్ చేయము.. అని స్పష్టంగా సర్క్యులర్ ఇచ్చిందన్నారు. టిడిపి మొదటి నుంచి పోస్టల్ బ్యాలట్‌పై అనుమానులున్నా... మార్పులు, చేర్పులు చేయాలన్నా.. సిఇఇను కలుస్తున్నారన్నారు. కొన్నిచోట్ల ఆర్వోసంతకం లేదని అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ సర్క్యులర్ ప్రకారం వీటన్నింటికని వ్యాలిడ్ చేయమని ఉందన్నారు. రూల్ ఉన్నప్పటికీ , కూడా ప్రస్తుత అధికారులు మళ్లీ స్పష్టంగా సర్క్యులర్ ఇస్తే తప్ప పరిసినతి చక్కబడదు అని అన్నారు. లేకుంటే పోస్టల్ బ్యాలట్ పనిచేయకుండా పోయే పరిస్థితి నెలకొని ఉందని అడిగామని అన్నారు.. పోస్టల్ బ్యాలెట్ విషయంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ ఇచ్చినదాన్ని యదాతథంగా వివరిస్తూ ఆయన 25.7.24న సర్క్యులర్ ఇచ్చారని గుర్తుచేశారు. గత ఏడాది 2 లక్షల 68వేల పోస్టల్ బ్యాలట్స్‌లో అనేక కారణాలతో దాదాపు 56 వేల పోస్టల్ బ్యాలట్స్ ఇన్‌వాల్యూడ్ అయ్యాయని తెలిపారు.. ఇన్ వాల్యూడ్ అనేది ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి చిన్న చిన్న వాటిని సర్దుబాటు చేయమని మేంఅడిగామని తెలిపారు. దాన్ని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లు ఒప్పుకున్నారని తెలిపారు. ఇంత జరిగాక కూడా..ఎందుకు వైఎస్సార్సీ పార్టీ గోల చేస్తుందో అర్థం కావటం లేదన్నారు. వైఎస్సార్సీ దుష్ప్రచారం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఏది ఏమైనా స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ఒకవేళ ఏదైనా ఇబ్బంది ఉంటే కచ్చితంగా దీనిపై మళ్లీ మేం కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కలిసి ఎన్నికల కమిషన్ ఏదైతే వివరణ ఇచ్చిందో ఆ వివరణను అమలు చేయాలని కోరతామని అశోక్ బాబు తెలిపారు. వైఎస్సార్సీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఉద్యోగ సంగాలు కూడా ఆలోచించాలని కోరారు.. ఇది కేవలం ఉద్యోగులకు, ఉద్యోగ సంఘాలకు సంబంధించిన అంశమని, పౌరులందరికీ అప్లై కాదని అన్నారు.

# టిడిపి గెలవాలని కనకదుర్గమ్మ సన్నిధికి పాదయాత్ర చేసిన గల్లీ బాయ్స్



**జగ్గయ్యపేట, మే 31, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి విజయదుందుభి మ్రోగించాలని ధ్యానిస్తూ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన గల్లీ బాయ్స్ (టిడిపి యువకులు) పట్టణంలోని వినాయకుడి గుడి వద్ద పూజలుచేసి విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధికి శుక్రవారం పాదయాత్ర చేశారు. మొక్కు తీర్చుకున్న అనంతరం అమ్మవారి ప్రసాదాలను రాజగోపాల్‌కు అందించారు. పాదయాత్రలో గల్లీ బాయ్స్ పవన్, బాజీ, నజీర్, శ్రీహరి, గోపాల్, రవీంద్ర, సుధీర్, వినయ్, జాన్‌బాబు, నాగులు, నన్నేసా పాల్గొన్నారు.

**స్పోర్ట్స్ మీట్‌లో విజయం సాధించిన క్రీడాకారునకు అభినందన:** పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో మే 22 నుండి 24 జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో జగ్గయ్యపేట రామ్-కో సిమెంట్స్‌నకు చెందిన రామిశెట్టి నరసింహారావు 55 ఏండ్ల వయసు విభాగంలో 5 కి.మీ. వాక్‌లో, ట్రిపుల్ జంప్‌లలో తృతీయస్థానాన్ని సాధించారు. శుక్రవారం రాజగోపాల్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్న సందర్భంలో రాజగోపాల్ నరసింహారావును అభినందించారు.





శుక్రవారం గుంటూరులో పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపుపై ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపు

## - అవగాహన సమావేశంలో గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

**అమరావతి, మే 31, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టర్ బ్యాలట్ ఓట్లు ఈసిఐ మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా లెక్కింపు చేయాలని గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి గుంటూరు పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపుపై విధులు కేటాయించిన అదనపు సహాయక రిటర్నింగ్ అధికారులు, వారికి సహాయకంగా నియమించిన ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, పోస్టల్ బ్యాలట్ ఓట్ల వ్యాలిడేషన్‌కు సంబంధించి ఎన్నికల సంఘం తాజాగా జారీ చేసిన మార్గదర్శకాలపై కౌంటింగ్ సిబ్బంది పూరినత అవగాహన కలిగి ఉండాలన్నారు. పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపు సక్రమంగా సత్వరమే లెక్కింపు కోసం సహాయ కంగా నియమించిన ఉద్యోగులు బాధ్యతగా పనిచేయా లన్నారు. పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపుపై శనివారం రెవెన్యూ కళ్యాణ మండపంలో మరోసారి హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ కూడా ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, ఐటి నోడల్ అధికారి రఘు, అదనపు సహాయక రిటర్నింగ్ అధికారులు, సహాయక విధులు కేటాయించిన ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ రోజున అప్రమత్తం

## - చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లకు అవగాహనలో టిడిపి నేతలు



శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో కౌంటింగ్ ఏజెంట్లకు వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న టిడిపి నేతలు యనమల, పల్లె రఘునాథరెడ్డి తదితరులు

అమరావతి, మే 31, ప్రభాతవార్త ప్రతినిధి: ఈనెల 4వ తేదీన ఓట్ల లెక్కింపునకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టిడిపి చీఫ్‌ఎలక్షన్ ఏజెంట్ల సమావేశంలో సమీక్ష నిర్వహించింది. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, పట్టాభి, పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ, కౌంటింగ్ రోజైన జూన్ 4వ తేదీన గొడవలు జరిగే అవకాశం ఉందని ఇప్పటికే వైఎస్సార్సీ నేతల వ్యాఖ్యల ద్వారా తెలుస్తోందన్నారు. వారు ఓటమి భయంతో ఘర్షణలకు దిగబోతున్నారని తెలుస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ హాలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవహరించాల్సి అంశాలపై పార్టీ సీనియర్ నేతలు ఏజెంట్లకు సలహాలు, సూచనలు అందజేశారు.

కౌంటింగ్ రోజున ఏ విధంగా వ్యవహరించాలి, ఆ ప్రక్రియ ఎలా ఉండబోతుంది.. తదితర అంశాలపై పూర్థిస్థాయిలో శిక్షణ నిచ్చారు.

# చింతవానిపాలెంలో ఘోర రోడ్డు ప్రమాదం..

## లోయలోకి దూసుకెళ్లిన బైక్

### తండ్రి కొడుకులు మృతి.. గాయాల పాలైన తల్లి కూతుళ్లు

**కొయ్యూరు, మే 31, ప్రభాతవార్త** బంధువుల ఇంటికి చుట్టపు చూపుకని వెళ్లి వారితో రెండు రోజుల పాటు ఆనందంగా గడిపి స్వగ్రామం వెళ్లేందుకు తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు మృతి చెందగా తల్లి కూతుళ్లు తీవ్రగాయాలపాలయ్యారు. జిల్లాలోని అడ్డతీగల మండలం వీరవరం పంచాయితీ సీతవరం గ్రామానికి చెందిన వెలమ రాంబాబు, వెలమ కాసులమ్మ తమ పిల్లలతో బాల్ రేవుల గ్రామినిక దంపతులు బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో చింతవానిపాలెం దాటాక ఘాట్‌రోడ్డులో బైకు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వెలమ రాంబాబు, వెలమ ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందగా వెలమ కాసులమ్మ, కుమార్తె మీనాక్షి తీవ్రగాయాల పాలయ్యారు. వారిని రాజేంద్ర పాలెం ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నర్సీపట్నం ఆసుపత్రికి తరలించి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్తు వినియోగం

## - రోజు వారి 260 మిలియన్ల విద్యుత్తు వాడకం

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎండల తీవ్రత నేపథ్యంలో గత మూడు రోజులుగా విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరిగిందని ఇంధనశాఖాధికారులు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.గతంలో రాష్ట్రంలో ఇంత భారీ స్ధాయిలో విద్యుత్తు వినియోగం జరుగలేదని వారు వివరించారు.ఎండలు అధికంగా ఉండటంతో ప్రజలు కరెంటును ఎక్కువగా వినియోగిస్తున్నారని వారు తెలిపారు.ఫ్యాన్లు,కూలర్లు,ఏసీలు అధిక వినియోగంలో ఉన్నాయంటున్నారు. ఏపీ వ్యాప్తంగా రికార్డు స్ధాయిలో బుధవారం 253 మిలియన్ యూనిట్లు,గురువారం 259 మిలియన్ యూనిట్లు విద్యుత్తు వినియోగం జరిగిందని ఇంధనశాఖాధికారులు వివరిం చారు. శుక్రవారం అంటే ఈ రోజు విద్యుత్తు వినియోగం 260 మిలియన్ యూనిట్లు విద్యుత్తు వినియోగం ఇప్పటికే జరిగినట్లు గుర్తించామన్నారు.గత ఏడాది ఇదే రోజుల్లో గరిష్టంగా 219 మిలియన్ యూనిట్లు విద్యుత్తు మాత్రమే జరిగిందన్నారు.గత ఎనిమిదేళ్ళలో మే నెలలో రికార్డు స్ధాయిలో విద్యుత్తు వినియోగం జరుగడం ఇదేనని ఇంధనశాఖ అధికారులు వివరించారు.గత ఏడాది కంటే 26శాతం విద్యుత్తు డిమాండ్ అధికంగా ఉందన్నారు.ఈ డిమాండ్ మరింత పెరిగిన విద్యుత్తు వినియోగదారులకు ఇబ్బంది ఉండదన్నారు.

# వైఎస్సార్సీ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారు, చర్యలు తీసుకోండి

## - ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి నేతల ఫిర్యాదు

**అమరావతి, మే 31, ప్రభాతవార్త ప్రతినిధి**: పల్నాడు జిల్లా ఎన్నికల విధుల్లో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ విజయభాస్కరరరెడ్డి, వినాయక్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డిపై విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు టిడిపి నేతలు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పల్నాడుజిల్లా పంచాయతీ అధికారి విజయభాస్కరరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వినాయక్‌రెడ్డి, 'పుడా' డిప్యూటీ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికల విధుల నిర్వహణలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. వైఎస్సార్సీకి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. ఈ ముగ్గురు అధికారులు కౌంటింగ్ సిబ్బందిని నియమించటం, ఇతర అనుమతులు, తదితర విషయాల్లో వైఎస్సార్సీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. డిపిఓగా పనిచేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి ఎన్నికల విధుల్లో భాగంగా మాచర్ల నియోజకవర్గంలో కంట్రోల్ రూమ్, వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణ అధికారిగా నియమించారని, వీరు సుదీర్ఘకాలంగా పల్నాడు ప్రాంతంలో పనిచేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సిఫార్సుల మేరకు ఆయనకు ఎన్నికల విధుల్లో అత్యంత కీలమైన పోస్టుల్లో నియమించారన్నారు. ఈ సమాచారాన్ని ఏప్రిల్ 15న రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదు చేయటం జరిగిందని గుర్తుచేశారు. సదరు ఫిర్యాదుపై విచారణ కోసం పల్నాడు జిల్లా కలెక్టర్‌కు పంపించారని గుర్తుచేశారు. విచారణ అధికారిగా డిఆర్వో వినాయక్‌రెడ్డిని నియమించారి, కేసును నీరుగార్చటానికి వినాయక్‌రెడ్డికి విచారణ బాధ్యతలు అప్పగించారన్నారు. ఆయన తప్పుడు నివేదిక ఇవ్వడంతో విజయభాస్కర్‌రెడ్డిని అక్కడే కొనసాగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల విదులన సచివాలయ సిబ్బంది, విఆర్వోలు, విఏలోలు తదితర విభాగాల్లోని సిబ్బందిని ఈ ముగ్గురు అధికారులు నియమించారని తెలిపారు. ఉద్దేశ్యపూర్వకంగా సదరు సిబ్బందికి ఎన్నికల విధులు అప్పగించారని అన్నారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ సమయంలో వీరు వైఎస్సార్సీ అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరించేఅవకాశం ఉందని తెలిపారు. మాచర్లలో ఈవిఎంను పగులగొట్టిన సంఘటన వారం రోజుల పాటు వెలుగులోకి రాకుండా దాచిపెట్టంలో , పోలింగ్ బూత్‌ల్ల దౌర్జన్యంగా ప్రవేశించి పోలింగ్ ఏజెంట్లను వైఎస్సార్సీ నేతలు భయభ్రాంతులకు గురిచేయటంలో, ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కల్గించటంలో పూర్తిబాధ్యత విజయభాస్కర్‌రెడ్డి, వినాయన్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్‌రెడ్డిలదే అని స్పష్టమవుతోందన్నారు. కౌంటింగ్ రోజున పెద్దఎత్తున హింసాత్మక ఘటనలకు వైఎస్సార్సీ పాల్పడే అవకాశం ఉందని, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసునతన్న ఈ ముగ్గురు అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామని టిడిపి నేతలు పేర్కొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలపాల కట్టడే లక్ష్యం :డిజిపి హరీష్‌కుమార్ గుప్తా



**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలపాల కట్టడే లక్ష్యంగా రాష్ట్రంలో పోలీసు కార్యకలపాలు నిర్వహిస్తున్నట్లు డీజీపీ హరీష్‌కుమార్ తెలిపారు.అందులో భాగంగా గత అయిదు రోజులుగా కార్డన్ అండ్ సేర్చ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ నెల 27వ తేది నుంచి నేటి వరకు నిర్వహించిన 579 ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 3524 సరైన పత్రాలు లేని వాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.16 మందిని అరెస్ట్ చేసినట్లు వివరించారు.307 లీటర్లు మద్యం,67 లీటర్లు ఎన్‌డిపిఎల్ లిక్కర్,1400 లీటర్లు ఎఫ్‌జె (పులియబెట్టిన బెల్లం) స్వాధీనం చేసుకున్నారు. కార్డన్ అండ్ సేర్చ్‌ను గ్రామాల శివారుల్లో చేసామన్నారు.అనుమానిత వ్యక్తులు,నాత నేరస్తుల ఇళ్ళు,పలు షాపులు, గడ్డివాములు,ఇతర ప్రాంతాల్లో అక్రమ మద్యం,ఆయుధాలు, పేలుడు పదార్ధాలు, మాదక ద్రవ్యాలు,రికార్డులేని వస్తువులు,వాహనాలు మొదలైన వాటని గుర్తించేందుకు క్షుణంగా తనిఖీలు నిర్వహించామన్నారు.రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు,రౌడీ షీటర్లు,అనుమానితులపై నిఘా పెట్టామని,అనుమానితులను బైండోవరు చేసినట్లు తెలిపారు.ప్రతి స్టేషను పరిధిలోను గత సార్వత్రిక ఎన్నికల సందర్భంలో నేరాలకు పాల్పడిన వారిని విచారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు.ఈ విషయంలో తమ పోలీసు గట్టిగా స్పందించి చర్యలు తీసుకుందన్నారు,అంతేకాకుండా ఎక్కడైనా ప్రజలను రెచ్చగొట్టెరీతిలో వ్యవహరిస్తున్నారనే అభియోగాలు వస్తే,వారిపై కేసులు నమోదు చేసారన్నారు. తమ మాటలు,రాతలు,ప్రసంగాల ద్వారా సామాజికంగా సున్నిత పరిస్దితులకు కారణమవుతారనుకుంటే వారిని గృహనిర్భందం చేయాలని ఆదేశించామన్నారు.కౌంటింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు.దీంతో పాటుగా ఇతర ప్రాంతాల్లోను ఎక్కడా గుంపులు,గుంపులు జనం కూడి వున్న అక్కడి నుంచి వారిని పంపించి వేయాలని ఆదేశించారు.నగరాలు,పట్టణాల్లో రద్దీగా ఉండే ప్రాంతాలు,శివారు ప్రాంతాల్లో కొత్త వ్యక్తులను చూసినా,,అనుమానస్పద ప్రవర్తన కలిగిన వారు కన్పిస్తే వారిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశాలున్నాయన్నారు. 31, సరిహద్దుల్లో 150 తనిఖీ కేంద్రాల్లో పోలీసు,సెబ్,వాణిజ్యపన్నుల శాఖ, రవాణా,రెవెన్యూ విభాగాల సిబ్బందితో పటిష్ట నిఘా పెట్టినట్లు డీజీపీ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు, వడ దెబ్బకు ముగ్గురు మృతి



ఎండలో పాదచారుల ఇబ్బందులు

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎండలు మండుతున్నాయి.రోహిణీ కార్తె ప్రభావం తీవ్రస్దాయిలో కన్పిస్తోంది.ఏపీలో గత మూడు రోజులుగా ఎండలు అదురుతున్నాయి.వడదెబ్బకు ముగ్గురు వృద్దులు మరణించారు.వారిలో ఇద్దరు వృద్దులు.ఒకరు యువకుడు ఇటీవల కాలంలో బంగాళా ఖాతంలో వాయుగుండం ,రేమాల్ తుపాన్ ప్రభావంతో వానలు పడి,వాతావరణం చల్లబడింది. ఆ పరిస్దితుల్లోను ఉక్కపోత జనాన్ని ఇబ్బంది పెట్టింది.ఈ లోగా ఎండలు తీవ్రమయ్యాయి,లభించిన సమాచారాన్ని అనుసరించి గత మూడు రోజులుగా ఏపీలో దాదాపు అన్ని ప్రాంతాల్లో సగటున 45,3 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత ఉంటే శుక్రవారం గరిష్ట ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలనుంచి 47.2 డిగ్రీల వరకు నమోదయ్యాయి. విజయవాడలో గరిష్టంగా 46 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది.ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు.శ్రీకాకుళం జిల్లాలో ఒకరు వడదెబ్బతో మరణించినట్లు సమాచారం.ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలను ఉదయం 8 నుంచి సాయంత్రం వరకు ఇంటిపట్టునే ఉండాలని వాతావరణ శాఖ అధికారులు చేబుతున్నారు. రాష్ట్రంలో 145 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచాయని ప్రకృతి విపత్తుల నిర్వహణాధికారులు వెల్లడించారు. వాతావరణశాఖ అధికారుల హెచ్చరికల మాట ఎలా ఉన్న ప్రజలు గడపదాటడానికి భయపడుతున్నారు. జనం బయటకు రాకపోవడంతో ఉదయం 8 దాటితే కీలక నగరాలన్నింటిలో రోడ్లు అన్ని నిర్మానుష్యంగా ఉంటున్నాయి.వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు ఫ్యాన్లు,ఏసీలు ఎక్కువగా వాడటంతో విద్యుత్తు వినియోగం పెరుగుతుంది.శీతల పానీయాలు,చెరుకు రసం,మజ్జిగలకు మంచి డిమాండ్ పెరిగింది. ప్రజలు తప్పని సరి పరిస్దితుల్లో గొడుగులు పట్టుకుని టోపీలు ధరించి,వస్త్రాలు కప్పుకుని బయటకు వెళ్తున్నారు.ఎండలు చిరు వ్యాపారులు. కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు.ఎండల్లో బయటకు వచ్చిన వారు దాహార్తితో అల్లాడుతున్నారు.సోడాలకు,ఇతర డ్రింకులకు ఎగబడుతున్నారు.ఎక్కడ నీరు దొరికితే అక్కడ సేద తీరుతున్న పరిస్దితులున్నాయి. ఎండలకు పక్షులు,ఇతర జంతువులు అల్లాడుతున్నాయి.

# కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఎసిబి దాడులు

## రూ. మూడు లక్షలతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన ఇన్‌స్పెకర్ వీరాస్వామి, ఎస్‌ఐ షఫీ



ఎసిబి అధికారులు అరెస్టు చేసిన ఇన్‌స్పెక్టర్ వీరాస్వామి, సబ్‌ఇన్‌స్పెక్టర్ షఫీ, మధ్యవర్తి ఉపేందర్.

**హైదరాబాద్ (కుషాయిగూడ), మే 31, ప్రభాతవార్త:** రెండేళ్లుగా కుషాయిగూడ పరిధిలోని బాధితుల నుంచి అక్రమార్జనకు అలవాటుపడిన ఎస్‌ఐ షఫీ రూ. 3 లక్షల లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే సింగిరెడ్డి భరత్‌రెడ్డి క్షత్రిపురంలోని 199 సర్వే నెంబర్లు తన భూమి పక్కనే ఉన్నవారి భూమిని కబ్జాచేయడమేకాక బాధితులను వేధింపులు గురిచేయడంతో వాని ఫిర్యాదు మేరకు, కాప్రా మండల తహశీల్దార్ ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ రెండు కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉండడం గమనార్హం. ఓ మాజీ కార్పొరేటర్ వెంట ఉండే ఉపేందర్ అనే మధ్యవర్తికి పోలీసులతో చనువు ఉంది. ఆ నమ్మకంతో భరత్ రెడ్డిపై ఉన్న రెండు కేసులు మాఫీ చేయడానికి అంగీకారం కుదుర్చుకున్నాడు. భరత్‌రెడ్డికి నమ్మకం కలిగించడానికి సబ్‌ఇన్‌స్పెక్టర్ షఫీ, ఇన్‌స్పెక్టర్ వీరా స్వామిని ఓ ప్రైవేటు ఆఫీసులో మధ్యవర్తి ఉపేందర్ కల్పించాడు. అయితే రెండు కేసుల్లో ఒక్కటే కొట్టి వేయిస్తానని సబ్ ఇన్‌స్పెక్టర్ షఫీ, ఇన్‌స్పెక్టర్ వీరాస్వామితో మాట్లాడి మూడు లక్షల రూపాయలు లంచం తీసుకోవడానికి భరత్‌రెడ్డితో అంగీకారం కుదుర్చుకున్నాడు. ఇందుకు సంబంధించి వీడియో, ఆడియో ఆధారాలు సైతం ఫిర్యాదుదారు సేకరించి పెట్టుకుని వాటిని ఎసిబి అధికారులకు అందించాడు. కాగా శుక్రవారం 12 గంటల ప్రాంతంలో మధ్యాహ్నం ఎస్‌ఐ షఫీకి రూ. 3 లక్షలు అంది స్తుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ వీరాస్వామితోపాటు బ్రోకర్‌గా వ్యవహరించిన ఉపేందర్‌ను అరెస్టుచేసి కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఏడు గంటలపాటు సోదాలు నిర్వహించి వివరాలు సేకరిస్తున్నారు. కాగా రెండు నెలల క్రితం ఎలక్షన్ కోడ్‌లో బదలీపై వచ్చిన వీరాస్వామి, ఎస్‌ఐ ప్రలోభాలకు లోనైన ఇన్‌స్పెక్టర్ వీరాస్వామి ఎసిబికి చిక్కాడు. కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో తనిఖీలు జరుగుతున్న క్రమంలోనే ఇన్‌స్పెక్టర్ వీరాస్వామి నివాసముంటున్న గుర్రం గూడాలో సైతం ఏసీబీ ఇన్ స్పెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఎస్‌ఐ షఫీ నివాసం ఉంటున్న దమ్మాయిగూడలో నివాసాన్ని చుట్టుముట్టి తనిఖీలు నిర్వహిస్తున్నారు. పక్కా వీడియో ఆడియో ఆధారాలను సేకరించామని డిఎస్‌పి ఆనంద్ తెలిపారు. ఈ మేరకు కుషాయిగూడ మొదటి నిందితుడు సబ్ ఇన్‌స్పెక్టర్ షఫీ, రెండవ నిందితుడు ఇన్‌స్పెక్టర్ వీరాస్వామి, మూడవ నింది తుడు మధ్యవర్తి ఉపేందర్‌లపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# హైదరాబాద్‌లో 7, 8 తేదీల్లో ప్రపంచ వరి సదస్సు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** ప్రపంచ వరి సదస్సు ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగుతుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పంటల సంస్థ డైరెక్టర్ మెర్సిడెజ్ జోన్స్ శుక్రవారం మంత్రితో భేటీ అయి సదస్సు నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సదస్సుకు దాదాపు 150 మంది విదేశీ ధాన్యం ఎగుమతి, దిగుమతి దారులు, వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలతో పాటు, ఇతర రాష్ట్రాల నుండి మరో 150 మంది వరి విత్తన సంస్థల ప్రతినిధులు, సైంటిస్టులు, రైస్ మిల్లర్లు పాల్గొంటారని వివరించారు. ఈ సదస్సులో వరి ఎగుమతులపై నేరుగా సంప్రదింపులు చేసే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా తెలంగాణలో దిగుబడి అవుతున్న ధాన్యం ఇతర దేశాలకు అనువైనవిగా ఉన్నాయా లేదా అనేది తెలుస్తుందని చెప్పారు. తద్వారా ఎగుమతికి అనుకూలమైన వరిని పండిచొచ్చని తెలిపారు. రాష్ట్రంలో విత్తనాలకు సంబంధించి రైతులకు ఎటువంటి కొరత, ఇబ్బందులు లేవని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్లు విత్తన సరఫరాపై పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. గత ఏడాది ఇదే సమయానికి 26,997 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలు ఉన్నాయన్నారు.



## నేత్రపర్వంగా సింహాచలేశుడి సహస్రనామార్చన

సింహాచలం, మే31, ప్రభాతవార్త :

ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీవరాహాలక్ష్మీ నృసింహ స్వామివారి సహస్రనామార్చన శుక్రవారం నేత్రపర్వంగా సాగింది. స్వామివారి ఆర్జితసేవలో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామి శ్రీదేవి, భూదేవితో ఉభయ దేవేరుల మండపంలో అధిష్టంజేశారు. భక్తుల గోత్రనామలతో సంకల్పం చెప్పి పాంచరాత్ర గమశాస్త్రం విధానంలో విశ్వక్సేరాధన ,పుణ్యాహవచనాలలో కమనీయంగా అర్చక స్వాములు జరిపించారు. మంత్రపుష్పం మంగళాశాసనాలు తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు శేషవస్త్రాలు, ప్రసాదాన్ని అందజేశారు.

## అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నాం : ముత్తంశెట్టి



9లో

## చంద్రబాబును కలిసిన పల్లా శ్రీనివాస్



10లో



8లో

## పచ్చదనానికి పాతర!

- జోన్ -2 పరిధిలో యథేచ్ఛగా గ్రీన్‌బెల్ట్ కబ్జా

-ఆరిలోవ హెల్త్‌సిటీలో నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్మాణం

- విశాలాక్షినగర్‌లో గ్రీన్‌బెల్ట్ కబ్జా - చోద్యం చూస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టిసారించాలి



## సజ్జలను అరెస్టు చేయాలి

- టిడిపి నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

- అనకాపల్లి పోలీస్ స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు ఫిర్యాదు



8లో

## నోటి క్యాన్సర్‌పై అవగాహన శిబిరం

దంత వైద్య విభాగాధిపతి డాక్టర్ వివిఎస్ త్రివేణి ఆధ్వర్యంలో..



8లో

## గాజువాకలో ట్రాఫిక్ స్ట్రెచ్ మేనేజ్‌మెంట్ ఔట్‌పోస్టు

- ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన సిపి రవిశంకర్ అయ్యన్నార్




10లో

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరు



8లో

## పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

- పొగాకు నియంత్రణ నోడల్ అధికారిగా జాయింట్ సిపి ఫకీరప్పకు బాధ్యతలు




8లో

## మధురవాడ వాంబే కాలనీలో కార్డెన్‌సెర్చ్

- రికార్డులు లేని 25 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



8లో

## విజయోత్సవ, ఊరేగింపు ర్యాలీలు నిర్వహించరాదు

-ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసి హెచ్చరించిన కలెక్టర్ మల్లికార్జున



విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

ఈనెల 4వ తేదీన జిల్లాలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని, ఈ మేరకు జిల్లా యంత్రాంగం తరపున ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. మల్లికార్జున పేర్కొన్నారు. ఫలితాల వెల్లడి నేపథ్యంలో అందరూ శాంతి యుతంగా వ్యవహరించాలని,ఎట్టి పరిస్థితిల్లోనూ శాంతి భద్రలకు విఘాతం కలింగించేలా వ్యవహరించరాదని హెచ్చరించారు. విజేతలు మిగతా 8లో

## కాక పుట్టిస్తున్న ఎగ్జిట్‌పోల్స్

అధికార, ప్రతిపక్ష పార్టీలలో ధీమా.. సర్వే సంస్థలకు డబ్బు ఎర...?




8లో

## వివాదస్పదంగా భవన నిర్మాణం

- ముందుగా గృహ సముదాయానికి అనుమతి.. అనంతరం చర్చిగా మార్చేందుకు సన్నాహాలు



10లో

## 666 రోజుల ఫిక్స్ డిపాజిట్ పథకం

నేటి నుంచి అమల్లోకి .. ప్రారంభించిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం మే 31, ప్రభాతవార్త

Union Bank of India

దేశంలో ఆదివారం నుంచి ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిట్లపై ఆకర్షణీయమైన రాబడిని అందించే 666 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని ప్రారంభించింది. కస్టమర్‌లు, సాధారణ ప్రజలు ఈ డిపాజిట్ తెరవడం ద్వారా ప్రత్యేకమైన పెట్టుబడి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. సూపర్ సీనియర్ సిటిజన్‌ల కోసం 7.95 శాతం, సీనియర్ల కోసం 7.80 శాతం, ఇతరుల కోసం 7.30 శాతం సవరించిన వడ్డీ రేట్లు దేశీయ, ఎన్ఆర్ఓ, ఎన్ఆర్ఈ రూపాయి టర్మ్ డిపాజిట్లకు వర్తిస్తాయి. ఇవి జూన్ 1 నుంచి అమలులోకి వస్తాయి. ఈ పథకం అత్యధిక రాబడిని అందిస్తుంది. ఉన్నతమైన ఆర్థిక ఉత్పత్తులను అందించాలనే నిబద్ధతను బలోపేతం చేస్తుంది. డిపాజిట్‌పై లోన్, ముందస్తు విత్‌డ్రా సౌకర్యం అందుబాటులో ఉంది. కస్టమర్‌లు ఏదైనా బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ని సందర్శించవచ్చు లేదా బిఓఐ ఓమ్ని నియో యాప్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్ తెరవవచ్చుని డిప్యూటీ జోన్ మేనజర్ ఎన్ .సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు.




## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రిటైల్ ఎక్స్‌పో

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం రిటైల్ ఎక్స్‌పో నగరంలోని డా. బి ఆర్ అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. నగరంలోని ప్రముఖ బిల్డర్స్ వాహన డీలర్స్ విద్యా రుణముల ఏజన్సీలు పాల్గొని వారి వాణిజ్య విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఇందులో భాగంగా యూనియన్ బ్యాంకు జోనల్ మేనేజర్ షానిని మీనన్ , ఉప జోనల్ మేనేజర్ శంకర్‌హేమ్‌రామ్, రీజనల్ మేనేజర్ నరసింహకుమార్ పాల్గొని బ్యాంకు రిటైల్ రుణముల గురించి వివరించి, ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసినదిగా కోరారు.

## బైకు అదుపు తప్పి లోయలోకి...

అక్కడికక్కడే తండ్రీ, కొడుకు మృతి.. తీవ్ర గాయాలపాలైన తల్లీ కూతురు.. సీతవరం గ్రామంలో విషాదఛాయలు





10లో

## గొడవలను ప్రేరేపిస్తున్న సజ్జలను అరెస్టు చేయాలి

అనకాపల్లి, మే 31, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఓడిపోతున్నామనే భయాందోళనతో జగన్‌రెడ్డి ఆదేశాలతో జూన్ 4వ తేదీన జరుగు కౌంటింగ్ హాల్లో నిబంధనలను పాటించవలసిన లేదని ఎన్నికల ఏజెంట్లకు పరిస్థితుల్లో కూటమి గెలవకూడదని సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి వైసీపీ శ్రేణులను రెచ్చగొడుతున్నారని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి తక్షణమే అరెస్టు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ శుక్రవారం అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకరరావుకు ఫిర్యాదు సమర్పించామని తెలియజేశారు. ఇప్పటి వరకు అధికార దర్పణం అహంకారంతో వీర్రవీగారని అరాచక పాలన సాగిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులపై దాడులు ఆస్తి నష్టం ఊళ్లో నుంచి తరిమి వేసిన సంఘటన అనేకమైన ఉన్నాయని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేశారని ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని రాష్ట్ర అభివృద్ధిని చూడాలని నిరుద్యోగ నిర్మూలనకు చంద్రబాబునాయుడు సరియైన నాయకుడనిగుర్తించారని ఓటమి తప్పదని తెలిసి జగన్‌రెడ్డి లండన్ పారిపోయారని ఎన్నికల జరిగి పది రోజుల వరకు మాట్లాడని సజ్జల తెర మీదకు వచ్చి వైసీపీ శ్రేణులను రాష్ట్రమంతా అల్లకల్లోలం చేయాలని వైసీపీ సమావేశంలో వెల్లడించారని సజ్జల రామకృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకొని జరిగిన సంఘటన పై విచారణ చేయాలని జగదీష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్ల గణేష్ బొడ్డేడ మురళి బుద్ధ కాశి బుద్ధ భువనేశ్వరరావు, విల్లూరి రమణబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

సిటీ వైడ్ కృష్ణ అండ్ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ రి.నెం (254/2016) డైమండ్ పార్క్ వారి ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ మద్ది రాజశేఖరరెడ్డి నేతృత్వంలో సూపర్ స్టార్ కృష్ణ 81వ జయంతి సందర్భంగా విశాఖపట్నంలో గల సంగం శరత్ థియేటర్ దగ్గర గొప్ప అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు విచ్చేసి అభిమానులను, ప్రజలకు అన్నవితరణ చేశారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని, ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టిన కృష్ణ మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ మద్ది రాజశేఖరరెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొదటిగా విశాఖ సిటీ వైడ్ కృష్ణ మహేష్‌బాబు అసోసియేషన్ వారే కూటమికి తమ మద్దతు తెలియజేసారని, వారి అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్నూరు శ్రీనివాస్ జోరీగల గణేష్ నున్న కృష్ణ , రామచంద్రరావు, నాని, మామిడి రాజు, లంక శ్రీను, కాకి శ్రీనివాసరావు, అక్బర్ బద్రితో పాటు పెద్దలు జగదీష్ సుజాత, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ, ఊరేగింపు
## ర్యాలీలు నిర్వహించరాదు : కలెక్టర్ మల్లికార్జున

7వ పేజీ తరువాయి..

గానీ వారి అనుచరులు గానీ విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి వీలులేదని స్పష్టం చేశారు. పార్లమెంటు శాసన సభకు జరిగిన సాధారణ ఎన్నికలు 2024 నేపథ్యంలో జూన్ 4వ తేదీన లెక్కింపు ప్రక్రియ శాంతియుతంగా నిర్వహించేందుకు సంఘ విద్రోహ శక్తుల జోక్యాన్ని అరికట్టడానికి, శాంతి భద్రతలను కాపాడేందుకు అనుగుణంగా జిల్లాలో 144సెక్షన్ విధించినట్లు గురువారం జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల్లో జిల్లా మేజిస్ట్రేట్ కలెక్టర్ పేర్కొన్నారు.తన అధికార పరిధిలోని అన్ని నియోజకవర్గాలు, ప్రాంతాలలో 1973నాటి యు/ఎస్ అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. క144సెక్షన్ విధిస్తూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల ప్రకారం ఐదుగురు వ్యక్తులతో చట్టవిరుద్ధమైన సమావేశాలు నిర్వహించరాదు. జిల్లా అధికార పరిధి అంతటా ఏ విధంగానైనా ఆయుధాలు, ముందుగుండు సామాగ్రిని బహిరంగంగా ప్రదర్శించరాదు. కౌంటింగ్ ప్రాంగణానికి సమీపంలో ప్రభుత్వ విధులు నిర్వహించే అధికృత సిబ్బంది మినహా ఇతరులెవరూ ఆయుధాలు కలిగి ఉండటానికి వీలులేదు. ఒట్ల లెక్కింపు ఫలితాల ప్రకటన పూర్తయ్యే వరకు కౌంటింగ్ కేంద్రం ఆవరణలో ఎలాంటి ఊరేగింపు, నినాదాలు చేయడానికి సంబరాలకు గానీ పబ్లిక్ అడ్రస్ సిస్టం ల లౌడ్‌స్పీకర్లు ఉపయోగించడానికి వీలులేదు. కౌంటింగ్ కేంద్రం నుంచి ఒక కిలోమీటరు పరిధిలో జెండాలు, లాఠీలు మారణాయుధాలు కర్రలు కలిగి ఉండానికి గానీ ఊరేగింపులు లేదా పెద్ద సమావేశాలు నిర్వహించడానికి వీలులేదు. బహిరంగ ప్రదేశాలలో బాణసంచా పేల్చడం , కాల్చడం పూర్తి గా నిషేధం.ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు. సంబంధిత రిటర్నింగ్ అధికారి జారీ చేసిన సరియైన ధృవీకరణ పత్రాన్ని స్వీకరించడానికి గెలిచిన అభ్యర్థి లేదా ఆతని ఆమె అధీకృత ప్రతినిధి తో పాటు ఇద్దరు వ్యక్తుల కంటేఎక్కువ మందికి అనుమతి లేదు. కౌంటింగ్ ప్రాంగణంలోకి వాహనాలకు అనుమతి లేదు మూడంచెల భద్రతా ప్రమాణాలకు లోబడి మూడవ లేయర్‌కు అవతలే నిలపాలి.

**కౌంటింగ్ హాల్‌లో వర్తించే షరతులు..**

జిల్లా ఎన్నికల అధికారి విశాఖపట్నం, సంబంధిత రిటర్నింగ్ అధికారి జారీ చేసిన చెల్లుబాటు అయ్యే ఐడీ కార్డులు, లేదా పాస్ పోర్ట్ ఉన్నవ్యక్తులు మాత్రమే ప్రాంగణంలోకి ప్రవేశించడానికి అనుమతి ఉంటుంది. కౌంటింగ్ కేంద్రం లోపలకు మొబైల్ ఫోన్ తీసుకెళ్లడానికి వీలులేదు ఈ ఆర్డర్ జూన్ 3 నుంచి 6 వ తారీఖు వరకు అమలులో ఉంటుంది. పై ఉత్తర్వులను ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా ఐపీసీలోని సెక్షన్ 188, ఇతర సంబంధిత చట్ట నిబంధనలకు అనుగుణంగా శిక్షార్హులవుతారు. వ్యక్తిగతంగా ఎవరికీ నోటీసు జారీ చేయరు కాబట్టి ఎక్స్‌పార్టీ గా పరిగణిస్తారు. విశాఖ జిల్లా పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో పై ఉత్తర్వులు సమర్థవంతంగా అమలవుతాయని జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నోటి క్యాన్సర్‌పై అవగాహన శిబిరం

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కింగ్ జార్జ్ ఆసుపత్రిలోని దంత వైద్య విభాగంలో శుక్రవారం నోటి క్యాన్సర్ పై వంద మంది రోగులకు అవగాహన కల్పించినట్లు దంత వైద్య విభాగాధిపతి డాక్టర్ వివిఎన్ త్రివేణి చెప్పారు. ఈసందర్భంగా వెల్ స్కోప్ అధునాతన పరికరం ద్వారా నోటి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరికరం ద్వారా నోటి క్యాన్సర్ ను నిర్ధారించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా పొగాకు గుట్కా ఖైని తంబాకు వంటి వాటికి దూరంగా ఉండాలని నోటి క్యాన్సర్ వల్ల కలిగే దుష్పరిణామాలను ఈసందర్భంగా వివరించారు. టూత్ పేస్టులు మౌత్ వాష్ లు నోటి క్యాన్సర్ మందులను రోగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ వినోద్, డాక్టర్ లావణ్య, డాక్టర్ సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాక పుట్టిస్తున్న ఎగ్జిట్ పోల్స్
### అధికార, ప్రతిపక్ష పార్టీలలో ధీమా -ఎగ్జిట్ పోల్స్ సంస్థలకు డబ్బు ఎర...?

అనకాపల్లి, మే 31, ప్రభాతవార్త

జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఫలితాల కోసం రాజకీయ పార్టీలే కాదు ప్రజలు కూడా ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ కీలకంగా మారాయి. పోలింగ్‌కు కౌంటింగ్‌కు నడుమ 20 రోజుల వ్యవధి ఉండడంతో బరిలో ఉన్న అభ్యర్థులు టెన్షన్ తట్టుకోలేక పోతున్నారు. ఎక్కడ చూసినా ఎవరు గెలుస్తారు? వైసీపీ గెలుస్తుందని ఆ పార్టీ సానుభూతిపరులు, ఈసారి అధికారం తమదేనని కూటమి పార్టీల నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా జూన్ 1వ తేదీ సాయంత్రం 6.30గం.కు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు బయటకు వస్తాయి. ఇవి బయటకు వస్తే మరింత రాజకీయ కాక పెరుగుతుంది. అభ్యర్థులలో హై టెన్షన్ మొదలు అవుతుంది. అలాగే బెట్టింగులు కూడా తారాస్థాయికి చేరుకుంటాయి. ఎగ్జిట్ పోల్స్‌కు సంబంధించి వీటి ఫలితాలు ఎంత వరకూ విశ్వసించవచ్చు. గతంలోకి వెళ్లి తొంగి చూస్తే 2014 లోక్ సభ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తప్పాయి. ఎన్డీయే 335 సీట్లు గెలుచుకోగా యూపీఏ 59 సీట్లు మాత్రమే గెలుచుకున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ఏవీ కూడా ఎన్డీయే భారీ విజయాన్ని ఊహించలేకపోయాయి. ఇండియా టీవీ సి ఓటర్ 289 సీట్లు ఎన్డీయేకు వస్తాయని, యూపీఏ 101 సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఐక ఇండియా టుడే సిసిరో అంచనా ఎన్డీయేకు 272, యూపీఏ కు 115 సీట్లు వస్తాయని అంచనా వేసింది. 2014, 2019 ఎన్నికల్లో ఎన్డీయే అధికారంలోకి వస్తుందని మీడియా సంస్థలు చెప్పగలిగాయి కాని సీట్లు విషయంలో మాత్రం అంచనాలు తప్పాయి. 2019 లోక్ సభ ఎన్నికలకు సంబంధించి కొన్ని ప్రధాన రాష్ట్రాల ఎగ్జిట్ పోల్స్ ఆ విధంగా ఉన్నాయి. ఎన్డీటీవీ యొక్క పోల్ టూ పోల్స్ ఉత్తరప్రదేశ్ లో ఎన్డీయే కు 49 సీట్లు వస్తాయని అంచనా వేసింది. అయితే ఎన్డీయే 64 సీట్లు గెలుచుకుంది. అదే విధంగా టైమ్స్ నౌ వీఎంఆర్ పశ్చిమ బెంగాల్‌లో ఎన్డీయే 11 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేయగా ఎన్డీయే 18 సీట్లు గెలుచుకుంది. అలాగే న్యూస్ 18 ఐపీఎస్ఓఎస్ సంస్థ తమిళనాడులో ఎన్డీయే 14 నుంచి 16 వరకూ గెలుచుకుంటుందని అంచనా వేయగా ఎన్డీయే ఒక్క సీటు మాత్రమే గెలవగలిగింది. ఈ ఎన్నికల్లో ఇండియా టుడే మై యాక్సిస్ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలకు దూరంగా అంచనా వేసాయి. ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియా ఎన్డీయే కు 339 నుంచి 365 సీట్లు, యూపీఏ కు 77 నుంచి 108 సీట్లు, ఇతర పార్టీలు 69 నుంచి 95 మధ్య గెలుచుకుంటాయని అంచనా వేసింది. అలాగే ఇటీవల జరిగిన తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుచుకుంటాయని అధికశాతం సర్వే సంస్థలు స్పష్టం చేశాయి.

**ఆంధ్రప్రదేశ్‌లో ఎగ్జిట్ పోల్స్ కీలకం...**

మన రాష్ట్రం విషయానికి వస్తే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కీలకం కానున్నాయి. ఎందుకంటే వైసీపీ, కూటమి పార్టీలకు ఈ ఎన్నికలు జీవన్మరణ సమస్యగా మారాయి. ఇరు పార్టీలు ధీమా వ్యక్తం చేస్తుండంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ ఎగ్జిట్ పోల్స్ ప్రభావం కౌంటింగ్, అనంతర పరిణామాలపై ఖచ్చితంగా ప్రభావం చూపుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఎగ్జిట్ పోల్స్‌లో ఫలానా పార్టీ గెలుస్తుందని అంచనాలు బయటకు వస్తే పోలింగ్ బూత్ లలో కూర్చోవాలని ఏజెంట్లు కూడా కరవు అవుతారు. ఎందుకంటే ఇప్పటికే ఉద్రిక్త వాతావరణం నెలకొన్న పరిస్థితుల్లో ఎగ్జిట్ పోల్స్ ప్రభావంతో గెలిచే పార్టీ జోరు మీద ఉంటే ఓడే పార్టీ కవ్వింపులకు తెగబడే అవకాశం ఉంది. అందుకే పార్టీ శ్రేణులలో ఆత్మస్థైర్యం నింపడానికి ఒక రాజకీయ పార్టీ కొన్ని ఎగ్జిట్ పోల్ సంస్థలతో బేరసారాలకు దిగినట్టు సమాచారం. కోట్లాది రూపాయలు ఆఫర్ ను ఎవరు కాదనుకుంటారు? గెలిచినా, ఓడినా పార్టీ కేడర్ జారిపోకూడదని ఉండడం ఆ రాజకీయ పార్టీలకు ఉత్కంఠగా మారింది. ఎగ్జిట్ పోల్స్ వ్యవహారం మారుతున్న తరుణంలో సర్వే అంచనాలు విశ్వసనీయంగా ఉండకపోవచ్చు. ఈ ఎగ్జిట్ పోల్స్‌ను నమ్ముకుని భారీగా పందాలు కాసేవారు నష్టపోయే ప్రమాదం ఉంది.

## జిల్లాలో గుర్తింపులేని పాఠశాలల వివరాలు వెల్లడించండి
### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

అనకాపల్లి, మే 31, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో గుర్తింపులేని అన్ని యాజమాన్యాల పాఠశాలల వివరాలు ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపు త్వరితగతిన బహిర్గతం చేయాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులతో పాటు అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారులకు తమ కమిషన్ నుండి ఆదేశాలు జారీచేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు లేని పాఠశాలల వివరాలు తెలుసుకోవడం బాలల హక్కు అన్నారు. ఇటువంటి పాఠశాలల్లో చేర్పించడం వల్ల పిల్లల భవిష్యత్ అగమ్య గోచరమే కాకుండా తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేసిన వారౌతారని అన్నారు. ఆయా పాఠశాలల వివరాలు ప్రసార, ప్రచార, పత్రికలు,ఇతర సోషల్ మీడియా ద్వారా అందరూ తెలుసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పెడ చెవిన పెడుతూ గుర్తింపు పొందేందుకు తాత్సారం చేసే ఆయా పాఠశాలలపై చట్ట ప్రకారం చర్యలతో పాటు క్రిమినల్ కేసులు పెట్టేందుకు వెనుకడుగు వేయొద్దని సూచించారు. ఇటువంటి పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా వారు చేరకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

## ఉత్సాహంగా గర్ల్స్ బెటాలియన్ యాన్యువల్ శిక్షణ క్యాంపు

మాధవధార, మే 31, ప్రభాతవార్త




స్థానిక గాజులరేగలో ఉన్న సీతం ఇంజినీరింగ్ కళాశాలలో 2(ఎ) గర్ల్స్ బెటాలియన్ యాన్యువల్ శిక్షణ క్యాంపు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. యాన్యువల్ శిక్షణ క్యాంపులో భాగంగా కామాండింగ్ ఆఫీసర్ కల్నాల్ గోపీంద్ర ఆటల పోటీలు అనేవి నిర్వహించారు. అందులో భాగంగా సీనియర్ వింగ్ క్యాడేట్స్‌ను, జూనియర్ క్యాడట్స్‌ను 4 హౌసుల్లాగా విభజించడం జరిగింది. వారిలో వారికి ఎన్నో ఆటలు పోటీలు అనేవి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సీనియర్ వింగ్ వాళ్ళకి టగ్ ఆఫ్ వార్, వాలీబాల్, 200 మీటర్స్ రన్నింగ్ మరియు రిలే అనేది నిర్వహించడం జరిగింది. క్యాడేట్స్‌కి మాత్రమే కాకుండా ఏఎన్ఓస్‌కి మరియు పిఏ స్టాఫ్‌కి మధ్య కూడా టగ్ ఆఫ్ వార్ జరిగింది ఇందులో ఏఎన్ఓస్ విజయం సాధించారు. 200 మీటర్లు రన్నింగ్, 400 మీటర్లు రిలే జరగడం జరిగింది. జూనియర్ వింగ్ క్యాడేట్స్‌కు 100 మీటర్స్ రన్నింగ్, టగ్ ఆఫ్ వార్, త్రోబల్ ఆటలు ఆడించడం జరిగింది. పిల్లలందరూ చాలా ఉత్సాహం తో అన్ని ఆటల్లో పాల్గొన్నారు. పిఏ స్టాఫ్ వారు ప్రతి ఒక్క ఆటని ఎలా ఆడాలో పిల్లలందరికీ చక్కగా వివరించారు. డ్రిల్ క్యాడెట్‌లకు ఇచ్చే శిక్షణ రకంగా పరిగణించబడుతుంది. తన సైనికులు తమ తుపాకీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా నసావుకు చెందిన మారిస్ దీనిని మొదట్లో కనుగొన్నారు. ఇది పురాతన కాలం నుండి సైన్యంలో ముఖ్యమైన భాగం. అంతకుముందు ఇది యుద్ధ సమయంలో ఉపయోగకరమైన భాగం, ఎందుకంటే ఇది సైనికులను ఒక నిర్మాణంలో సేకరించేలా చేసింది. కమాండర్ ఆదేశానికి తక్షణమే స్పందించగలదు. ఈ రోజు చేసిన వెపన్ డ్రిల్ సీనియర్ వింగ్ కాడెట్స్కు అనగా 'సి కాడెట్స్' ప్రత్యేకంగా జరిగింది. డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ ఎమ్ సత్యవేణి, అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్స్ లెఫ్టెంట్ మజ్జి వరలక్ష్మి, థర్డ్ ఆఫీసర్ వెంకట రత్నం, లెఫ్టనెంట్ సంతోషి, థర్డ్ ఆఫీసర్ ఎ.వరలక్ష్మి, తులసి, లక్ష్మి ప్రసన్న, గౌరీ, వెంకట రమణమ్మ, ధనశ్రీ, మూడు జిల్లాల నుంచి విచ్చేసిన అనగా (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం) 600మంది ఎన్.సి.సి కాడెట్స్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనానికి పాతర
### జోన్ -2 పరిధిలో యథేచ్ఛగా గ్రీన్‌బెల్టు కబ్జా -ఆరిలోవ హెల్త్ సిటీలో నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్మాణం -విశాలాక్షినగర్‌లో గ్రీన్ బెల్టు కబ్జా -చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు : జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ సారించాలి

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఉన్నగ్రీన్ బెల్ట్ ఆక్రమణల పర్వం ఇంకా కొనసాగుతోంది. జాతీయ రహదారిలో రాకపోకలు సాగించే వాహనాల కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీలుగా గతంలో గ్రీన్ బెల్టును రూపకల్పన చేశారు. ఎప్పటికప్పుడు అందులో చెట్లను నాటుతూ పచ్చదనం పరిరక్షణకు చర్యలు తీసుకోవల్సి ఉంది. గ్రీన్ బెల్టుకు ఆనుకొని నిర్మాణాలు, పలు షోరూములు, వివిధ సంస్థలు రావడంతో ఆక్రమణల పర్వం మొదలైంది. కొందరైతే ఏకంగా గ్రీన్ బెల్టులోకి వచ్చి భారీ నిర్మాణాలనే చేసేస్తున్నారు. పచ్చని చెట్లను తొలగించి వ్యాపార కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. పేదోడు సెంటు భూమిలో ఇళ్ళు కట్టుకొంటే నానా హడావిడి చేసే రెటౌన్ ప్లానింగ్ అధికారులు ఆర్థిక, రాజకీయ బలం ఉన్న పెద్దలు కళ్లెదుటే గ్రీన్ బెల్టును ఆక్రమిస్తున్నా మీనమేషాలు లెక్కిస్తున్నారు. జీవీఎంసీ, జోన్-2 పరిధిలో ఆరిలోవ, హెల్త్ సిటీలో గ్రీన్ బెల్టును ఆసుపత్రి పేరిట కట్టడాలతో హస్తగతం చేసుకుంటున్నా అలాగే విశాలాక్షినగర్‌లో గ్రీన్ బెల్టును తొలగించి మరీ ఆక్రమణలకు తెగబడినా చర్యలకు వెనకడుగు వేస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

**హెల్త్ సిటీలో గ్రీన్ బెల్టు ఆక్రమణ.. అక్రమ నిర్మాణం..!**

విశాఖ నగరంలోని జోన్-2, ఆరిలోవ హెల్త్ సిటీలో భారీ అక్రమ నిర్మాణం జరుపుతున్నారు. అధికారులందరూ ఎన్నికల్లో బిజీ బిజీగా ఉండడంతో గ్రీన్ బెల్టును సైతం కబ్జా చేసి అందులో ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా జీవీఎంసీ కళ్ళున్న కబోదిగా మారింది. ఈ అక్రమ నిర్మాణం వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీఆర్టీఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న గ్రీన్ బెల్టును కబ్జా చేసి మరీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టుతున్నా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. అలాగే సెట్ బ్యాక్స్ వదలకుండా ఈ భారీ నిర్మాణం జరుగుతున్నట్టు తెలుస్తుంది. దీనిపై సంభందిత సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ శ్యామ్ ను ప్రభాత వార్త వివరణ అడుగగా గ్రీన్ బెల్టులో నిర్మాణం జరగడం లేదని చెబుతూనే నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని చెప్పాడా విశేషం. నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయితే ఈ నిర్మాణం వెనుక సంభందిత టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగానే ముడుపులు తీసుకున్నారని అందుకనే చర్యలు చేపట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పచ్చదనానికి పాతర వేసే విధంగా కబ్జాదారులు గ్రీన్ బెల్టులో అక్రమ నిర్మాణాలు చేపట్టడంపై జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు.

**విశాలాక్షినగర్‌లో గ్రీన్ బెల్టు కబ్జా..**

జాతీయ రహదారికి ఆనుకుని విశాలాక్షినగర్లో ఉన్న గ్రీన్ బెల్ట్ ఆక్రమణకు గురైంది. ఇప్పటికే కొండవాలు ప్రాంతాలు, రోడ్ మార్జిన్లు ఆక్రమణలకు గురవ్వగా నాటు కోళ్లు అమ్మే ప్రాంతంలోని ప్రభుత్వ భూమిపై అక్రమార్కులు దృష్టిసారించి కబ్జా చేశారు. జాతీయ రహదారి పక్కనే స్థలాన్ని చదును చేస్తున్నా ప్రభుత్వ సిబ్బంది కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కొందరు ప్రముఖుల అండ ఉండడంతో కబ్జాదారులు బరి తెగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ స్థలాన్ని చదునుచేసిన అక్రమార్కులు, ఈ స్థలం ప్రైవేటుదంటూ తప్పుడు పత్రాలు సృష్టించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుమారు రూ.మూడు కోట్ల విలువైన స్థలం కబ్జాకు గురవుతున్నా జీవీఎంసీ, రెవెన్యూ అధికారులు మౌనంగా మౌనంగా ఉండడం పలు అనుమానాలు తావిస్తోంది. గ్రీన్ బెల్టు కబ్జా వ్యవహారం లో సంభందిత టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపులు అందాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పచ్చదనానికి పాతర వేసే విధంగా కబ్జాదారులు గ్రీన్ బెల్టు ఆక్రమించడంపై జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు.

## పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం
### పొగాకు నియంత్రణ నోడల్ అధికారిగా జాయింట్ సీపీ ఫకీరప్పకు బాధ్యతలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరమనీ, పొగాకు నియంత్రణ నోడల్ అధికారిగా జాయిన్ సీపీ ఫకీరప్ప కు బాధ్యతలు అప్పగించినట్టు పోలీస్ కమిషనర్ రవిశంకర్ అన్నారు. శుక్రవారం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవమును పురస్కరించుకుని ఆయన మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ అభ్యర్థనతో జాయింట్ సీపీకి ఈ బాధ్యతలు అప్పగించారు. విశాఖ మహా నగరంలో పొగాకు నియంత్రణ కోసం, బహిరంగ ప్రదేశాల్లో ధూమపాన నిషేధం, మైనర్లకు పొగాకు ఉత్పత్తుల అమ్మకాల నిషేధం, ఈ - సిగరెట్స్, నోటి పొగాకు అమ్మకాల నిషేధం, విద్యా సంస్థలకు 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తుల అమ్మకాల నిషేధం, లా అండ్ ఆర్డర్ అంశాలను జాయింట్ సీపీ ఫక్కీరప్ప కాగినెల్లిపర్యవేక్షిస్తారని అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యానికి సంబంధించిన ఈ ముఖ్యమైన సమస్యకు తగు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అతి త్వరలో దీనిపై అధికారులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమాజంతో పాటుగా భవిష్యత్తు తరాల ఆరోగ్యం సంరక్షణ బాధ్యతకు ప్రాతినిధ్యం వహించే ప్రయత్నాలను అభినందించారు. పొగాకు దుష్ఫలితాలు, పొగాకు రహిత భారతదేశం కోసం పొగాకు వ్యతిరేక కార్యక్రమాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ బృందం రూపొందించిన రెండు పోస్టర్లను సీపీ రవి శంకర్ ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ పొగాకు విరమణ (డి-అడిక్షన్) క్లీనిక్ వర్చువల్‌గా ప్రారంభించారు. క్యాన్సర్ ఆసుపత్రి క్లినిక్ పొగాకు వ్యసనాన్ని విడిచిపెట్టాలని కోరుకునే వ్యక్తులకు అవసరమైన మద్దతు, వనరులను అందిస్తుంది. భారత ప్రభుత్వం చేపట్టిన పొగాకు రహిత విద్యా సంస్థల అమలుకు సంబంధించిన పత్రాన్ని, విశాఖలోని అన్ని విద్యాసంస్థల్లో ప్రదర్శించాల్సిన పోస్టర్లను, జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళకి డా.మురళీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సర్టిఫైడ్ డి-అడిక్షన్ స్పెషలిస్ట్ డా.కీర్తి ప్రసన్న, సిఐఐ విశాఖపట్నం చైర్మన్ రాజేష్ గ్రంధి, శ్రేయ క్యాన్సర్ ఫౌండేషన్కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆస్మా, సిఐఐ (వైజాగ్) డిప్యూటీ డైరెక్టర్ మౌళి, నగర పోలీసు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మధురవాడ వాంబే కోలనీలో కార్డెన్ సెర్చ్
### రికార్డులు లేని 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజాము 3గం.ల నుండి పోలీసులు మధురవాడ, వాంబే కోలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు డీసీపీ-1 లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో నార్త్ ఏసీపీ సునీల్ ,పిఎంపాలెం సిఐ రామకృష్ణ పర్యవేక్షణలో మూడు పోలీస్ బృందాలు ఇంటింటిని తనిఖీచేసి రికార్డులు లేని 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు పలు సమస్యాత్మక ప్రాంతాలలో తనిఖీలు జరుగుతాయని ఈ సందర్భంగా డీసీపీ-1 లక్ష్మీ నారాయణ అన్నారు. ఎలాంటి వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు చేపడతామన్నారు. నార్త్ ఏసీపీ సునీల్ మీడియాతో మాట్లాడుతూ పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లయ్య పాలెం, ఎండాడ, మారిక వలస, ఆర్‌హెచ్ కాలనీ, వాంబే కాలనీ ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించామని అన్నారు. రౌడీ షీటర్లు, అనుమానత వ్యక్తులపై దృష్టి ఎప్పుడూ ఉంటుందన్నారు. అక్రమ మద్యం, గంజాయి విక్రయాలు, రవాణాను నియంత్రించడమే ధ్యేయమని అన్నారు. జూన్ 3,4,5 తారీకుల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అన్నారు. ఆ మూడు రోజులు ఎక్కడా కూడా మద్యం అమ్మబడదని చెప్పారు. స్థానికంగా ఉన్న ప్రతి పార్టీ నాయకులను పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 37 ఎక్సైజ్ కేసులు నమోదు చేశామని అన్నారు. ఈ కార్డన్ సెర్చ్‌లో ఎస్ఐలు సునీత, సురేష్, సుదర్శన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో సుదీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయం
### పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను సత్కరించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర పోలీసు శాఖ విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన ఎనిమిది మంది పోలీస్ అధికారులకు వారి కుటుంబ సభ్యులు, పోలీసు అధికారుల సమక్షంలో పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఏ.విశ్వేశ్వరరావు సి.ఐ (సి.టి.సి), షేక్ యూసఫ్, ఎస్.ఐ (గాజువాక ట్రాఫిక్ పి.ఎస్), పెద్దాడ రాజు(న్యూ పోర్టు ట్రాఫిక్ పి.ఎస్), ఆర్.మల్లేశ్వర రావు(స్టీల్ ప్లాంట్ లా అండ్ ఆర్డర్ పి.ఎస్), ఎస్.గంగాధర రావు,ఎస్.ఐ(ఫోర్త్ టౌన్ ట్రాఫిక్ పి.ఎస్), ఏ.లక్ష్మణ రావు, ఏ.ఎస్.ఐ(కంచర పాలెం ట్రాఫిక్ పి.ఎస్), కే.సత్య నారాయణ, ఏ.ఎస్.ఐ (వన్ టౌన్ ట్రాఫిక్ పి.ఎస్), వి.సత్యా రావు, ఏ.ఎస్.ఐ(పి.ఎం పాలెం క్రైమ్ పి.ఎస్) పదవీ విరమణ పొందిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సిపి రవిశంకర్ పదవీ విరమణ పొందిన ఎనిమిది మంది కుటుంబ సభ్యులతో మాట్లాడి , పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా సుధీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు.

## కౌంటింగ్ రోజు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి
### రౌడీ షీటర్స్‌పై పూర్తి నిఘా ఉంచాలి -లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు చేపట్టండి -నెలవారీ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



నగరంలో కౌంటింగ్ నాడు అన్నీ సున్నిత ప్రాంతాలలో తగు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీస్ కమిషనర్ రవిశంకర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమీషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు ఉన్నతాధికారులు, లీగల్ అడ్వైజర్‌తో పాటుగా ఏడీసీపీలు నుండి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులతో ఆయన నెల వారీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్, స్పెషల్ బ్రాంచ్ విభాగాల పనితీరును పూర్తిగా సమీక్షించారు. ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్లను, కౌంటింగ్ కేంద్రాల వద్ద నిర్వహిస్తున్న బందోబస్తు తీరును సమీక్షించారు. నగరంలో కౌంటింగ్ రోజు నాడు తీసుకోవలసిన ప్రత్యేక చర్యలను, ఏర్పాటు చేస్తున్న బందోబస్తు వివరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎన్నికల కౌంటింగ్ జరిగే ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణమును ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించి, కౌంటింగ్ రోజు నాడు అభ్యర్థులు, ఇతర సంబంధిత వ్యక్తులు ప్రయాణం చేయు మార్గాలు, ఆంధ్రా యూనివర్శిటీ లోపలకు ప్రవేశించే మార్గాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. చెక్ పోస్టులు పనితీరు సమీక్షించి, కౌంటింగ్ రోజున స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద, ఆయా పరిసర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పూర్తిగా అక్కడి నియమ నిబంధనలు తెలుసుకొని వాటికి లోబడి విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బైండోవర్ చేసిన రౌడీ షీటర్స్‌పై పూర్తి నిఘా ఉంచాలని, ఎప్పటికప్పుడు వారి హాజరును, వారి ప్రవర్తనను తనిఖీ చేయాలని, ఎలక్షన్, కౌంటింగ్ జరిగే రోజులలో వారిపై పూర్తి నిఘా ఉంచి, రోడ్లపై ఉండకుండా చూడాలని, నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగరాదని తెలి పారు. లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో, నేరాల నియంత్రణకు ఉపయోగపడే సీసీటీవీ కెమెరాలు ప్రతీ ఎస్.హెచ్.ఓ తమ స్టేషన్ పరిధిలో అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారులతో ప్రవర్తిస్తున్న తీరుపై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఉమెన్ సేఫ్టీకు ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేధింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు. పొక్సో కేసుల పైన ఆరా తీశారు.నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు. రాత్రి విధులు నిర్వహించే ప్రతీ ఒక్కరూ ట్యాబ్ తీసుకొని, తమ లొకేషన్ తెలిసే విధముగా ఉండాలని తెలిపారు. కౌంటింగ్ దృష్టిలో ఉంచుకొని నగర పోలీసు నిఘా వర్గాలు అక్రమ నగదు, మద్యం ఇతర ప్రలోభాల తో పాటుగా నగరం మొత్తం ఎల్లవేళలా పూర్తి నిఘా ఏర్పాటు చేసి ఎలక్షన్ ప్రశాంతంగా నిర్వహించుటకు పూర్తి నిబద్ధతతో ఉండాలనీ తెలిపారు. నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్డీపీఎస్ కేసు వివరాలను సమీక్షించి, ఎన్నికల విధులు నిర్వర్తిస్తూనే నగరం గుండా ఎటువంటి ఎన్డీపీఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు. పలు కొత్త సాఫ్ట్ వేర్‌లను తీసుకొని వినియోగించాలనీ, సిబ్బందికి, అధికారులకు వాటిపై పూర్తి అవగాహనకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు, వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు, క్రైమ్, ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు. కోర్టు తీర్పు వెలువరించిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ముద్దాయిలపై ఉన్న ఎన్బిడబ్ల్యూ వారెంట్లను నిర్ణీత సమయంలో పూర్తిగా విచారణ చేసి వాటిని పరిష్కరించి, మూసి వేయాలని ఆదేశాలను జారీ చేశారు. కౌంటింగ్‌కు ముందు నిఘా వర్గాలు రాష్ట్రమంతా హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించి, నగరంలో ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేందుకు దోహదపడాలని తెలిపారు.

## పింఛన్ పంపిణీ విషయంలో నిర్లక్ష్యంగా ఉండకండి
### -బ్యాంకుల వద్ద ఏర్పాటు చేయండి : ఎండిఓ శ్రీనివాసరావు

నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త



జూన్ నెల పింఛన్‌కి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా బ్యాంకుల వద్ద పింఛనుదారులు పింఛను తీసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలని, ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించవద్దని ఎండిఓ వి.శ్రీనివాస రావు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సచివాలయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శులతో పింఛన్ల పంపిణీ విషయమై చర్చించారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా త్రాగునీటి ఏర్పాట్లుతో పాటు కూర్చోవడంకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అవసరమైతే టెంట్లు కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరు సమయం పాటించాలని ప్రధానంగా యూనిఫామ్ ధరించాలని ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే క్షమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎన్నికల నియమ నిబంధన లోబడి ప్రతి ఒక్కరు అనుసరించాలని ఆ విషయంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించిన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. ఈ సమావేశంలో ఈవో పిఆర్ డి.సత్యనారాయణ ఏవో దెందుకూరి సీతారామరాజు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, మూర్తి నక్కపల్లి కార్యదర్శి పివిపి రాజశేఖర్, వేంపాడు కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావుతో పాటు నరసింగరావు, నరసింహరాజు తదితరులు ఉన్నారు.

## నేడు అభయాంజనేయ స్వామి
### ఆలయ వార్షికోత్సవం .. ఘనంగా ఏర్పాట్లు..

నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణంలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న ప్రసిద్ధి చెందిన అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భక్తులు వేలాదిగా తరలివస్తారని ఉద్దేశంతో ఆలయం వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించుకునేటట్లు ఏర్పాటు చేశారు.

## సూపర్‌స్టార్ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త




సూపర్‌స్టార్ కృష్ణ 81వ జన్మదినాన్ని పురస్కరించుకుని వైజాగ్ ప్రొఫైల్ గ్రీన్ సిటీ హోమ్స్ సగర్వంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. వైజాగ్ ప్రొఫైల్ గ్రీన్ సిటీ హోమ్స్ సగర్వంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. వైజాగ్ ప్రొఫైల్ గ్రీన్ సిటీ హోమ్స్ డైరెక్టర్ సురేష్ బావినేని నిర్వహించిన ఈకార్యక్రమంలో సమాజానికి తిరిగి ఇవ్వడం ద్వారా లెజెండరీ నటుడి మైలురాయి పుట్టినరోజును స్మరించుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. మే 31వ తేదీన గ్రీన్ సిటీ హోమ్స్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి నివాసితులు సిబ్బంది, శ్రేయోభిలాషులు నుంచి విశేష స్పందన లభించింది. పాల్గొనేవారు ఉత్సాహంగా రక్తదానం చేశారు. ప్రాణాలను కాపాడే ఉదాత్తమైన కారణానికి దోహదపడ్డారు, అవసరమైన వారికి మద్దతు ఇచ్చారు. సురేష్ బావినేని వారి ఉదార సహకారాలు, తిరుగులేని మద్దతు కోసం పాల్గొనే వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కృష్ణ తన విశిష్టమైన కెరీర్‌లో మూర్తీభవించిన విలువలను ప్రతిధ్వనిస్తూ పరోపకారం, సమాజ సంఘీభావం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. సామాజిక బాధ్యత, కమ్యూనిటీ సంక్షేమానికి కట్టుబడిన సంస్థగా వైజాగ్ ప్రొఫైల్ గ్రీన్ సిటీ హోమ్స్ సమాజంపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపే కార్యక్రమాలను నిర్వహించడానికి అంకితం చేయబడింది.

## గుర్తింపులేని యాజమాన్యాల పాఠశాలల వివరాలు వెల్లడించండి

జగదాంబ, మే 31, ప్రభాతవార్త



విశాఖ జిల్లాలో గుర్తింపులేని అన్ని యాజమాన్యాల పాఠశాలల వివరాలు ఈ ఏడాది విద్యాసంవత్సరం రపారంభంకాక మునుపే త్వరితగతిన బహిర్గతం చేయా లని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీచేసినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్‌సిపిసిఆర్) సభ్యులు గొండుసీతారాం అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గుర్తింపులేని పాఠశాలల వివరాలు తెల్సుకోవడం బాలల హక్కు అన్నారు. గుర్తింపు లేనిపాఠశాలల్లో చేర్పించి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులకు గురౌతార అన్నారు. అటువంటి పాఠశాలల వివరాలను ప్రసార, ప్రచా, పత్రికలు, ఇతర సోషల్ మీడియా ద్వారా తెల్సుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశం చారు. ఎపిఎస్‌సిపిసిఆర్ ఆదేశాలు పట్టించుకోకుండా ఉన్న పాఠశాలలపై చట్టప్రకారం చర్యలతోపాటు క్రిమినల్ కేసులు పెట్టేందుకు వెనుకడుగు వేయొద్దని సూచించారు. ఇటువంటి పాఠశాలల్లో విద్యార్థులు చేరకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎపిఎస్‌సిపిసిఆర్ కమిషన్ సభ్యులు గొండుసీతారాం విజ్ఞప్తిచేసారు.

## వేద మంత్రాల నడుమ శ్రీ యోగ సిద్ధాంజనేయునికి పంచామృతాభిషేకం

జగదాంబ, మే 31, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్యానగర్లో వేంచేసియున్న శ్రీయోగసిద్ధాంజనేయస్వామి వారి ఆలయ సన్నిదానంలో రెండోరోజు ఆలయ అర్చకుల సమక్షంలో శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రాల నడుమ శ్రీయోగసిద్ధాంజనేయస్వామి వారికి విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కలశములతో అభిషేకాలు సాంప్రదాయరీతిలో నిర్వహించారు. తదుపరి భక్తులచే సామూహిక సుందర కాండ పారాయణ తమలపా కలతో అర్చన సిధారంతో అర్చన నిర్వహించి శ్రీస్వామివారికి ధూపదీప నైవేద్యం దివ్యమంగళహారతి మత్రపుష్పములు సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు. ఆధ్యాత్మిక భావంతో వేడుకగా నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు యశోద దంపతులు, ఆలయ కమిటి సభ్యులు స్థానికులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం

### స్వచ్ఛంద సంస్థ ఔదార్యం

ఆనందపురం, మే 31, ప్రభాతవార్త



సామాజిక సేవా దృక్పథంతో ఏర్పడిన కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ ఆర్థిక సాయం అందజేస్తున్నాయి. సేవే పరమావధిగా సంస్థల స్థాపించిన యువకులు సేవా దృక్ప థంతో ముందుకు వెళ్తున్నారు. ఓఎస్‌జి ఫౌం డేషన్ మై బెస్ట్ ఫర్ ఎవర్ టీమ్, బ్రాహ్మణ తీర్ద హెల్పింగ్ వారియర్స్ వెంపాడ వెల్ఫేర్ సొసైటీసభ్యులు నిరంతరం సేవలు అందిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు తాము సాయం చేయడంతో పాటు స్నేహితులు బంధువులను సంప్రదించి వారి ద్వారా ఇటీవల రూ. 80వేలు విరాళాలను సేకరించారు. ఈమేరకు ఆరిలోవ ఆసుపత్రిలో క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న గండిబోయిన సాయి గణేష్‌కు రూ. 10వేలు రోడ్డు ప్రమాదంలో కాళ్లు పోగుట్టుకుని చికిత్స పొందుతున్న శ్యామ్ అనే భాదితులకు రూ. 20వేలు రోడ్డు ప్రమాదంలో మొఖం తలకు తీవ్ర గాయాలైన వెంకటలక్ష్మిఅనే విద్యార్థి చికిత్స కోసం రూ. 50వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా ఓఎస్‌జి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దళాయి శివ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నావారిని ఆదుకునే ఉద్దేశంతో వారికి సాయపడాలని సంస్థలను నిస్వార్థంగా నడుపుతు న్నామన్నారు. స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు అందజేస్తే ఆపదలో ఉన్న పేదలకు మరింత సాయం చేయడానికి అవకాశం ఉంటుందని ఈసందర్భంగా ఆయన కోరారు.

## 2న మెలోడి క్రియేటర్స్ 24వ వార్షికోత్సవం

### గోడపత్రిక ఆవిష్కరించిన సెంచూరియన్ విసి ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు

జగదాంబ, మే 31, ప్రభాతవార్త



మెలోడి క్రియేటర్స్‌సాంస్కృతిక సినీ సంగీత సంస్థ 24వ వార్షికోత్సవంను పురస్కరించుకుని జూన్‌నెల 2వ తేదీ సాయంత్రం 6 గంటలకు డాబాగార్డెన్స్ లోగల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'కృషి ఉంటే మనుషులు రుషులౌతారు'శీర్షికన సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్‌వి సత్యనారా యణ, ఎంవి.రాజశేఖర్ తెలిపారు.దీనిలో భాగంగా శుక్రవారం సెంచూరియన్ యూనివర్శిటి విసి ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు ఆయన కార్యాలయంలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమం జయప్రదం కావాలని, మెలోడీ క్రియేటర్స్ చేపడుతున్న సంగీత కార్యక్రమాలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మెలోడి క్రియేటర్స్ అధ్యక్షుడు సిహెచ్‌వి సత్యనారాయణ,కార్యదర్శి ఎంవిరాజశేఖర్, కన్వీనర్ కె.వీరాస్వామి,వివిధ సాంస్కృతిక సంస్థల అధినేతలు పాల్గొన్నారు.

## జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ నుంచి రక్షణ

ఆనందపురం, మే 31, ప్రభాతవార్త



వాతావరణం రోజురోజుకు వేడెక్కితుండడంతో శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బ నుంచి రక్షణ పొందవచ్చని ఆనంపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారియం గంగునాయుడు సూచించారు. మండలంలోని లొడగలవానిపాలెంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు గంగునాయుడు మాట్లాడుతూ ఎండలో ఎక్కువ తిరగడం వలన మంచినీరు తీసుకోకపోవడం వలన శరీరంలో నీటి శాతం తగ్గి పెరిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేని సమయంలో వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈమేరకు ఎక్కువగా ద్రవ పదార్దాలను తీసుకోవాలని సూచించారు. తలనొప్పి వాంతులు, వికారం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 200మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఇంటి వద్ద ఉంటున్న దీర్ఘకాలికు రోగులను పరిశీలించి వారికి ఆరోగ్యపరమైన సూచనలు సలహాలు అందజేశారు. వైద్యాధికారి షహనాజ్ సాదియా, ఆరోగ్య పర్యవేక్షన అధికారి పార్వతమ్మ సామాజిక ఆరోగ్య అధికారి సాంబమూర్తి కార్యదర్శి జీవన లత టీబీ సూపర్ వైజర్లు సురేష్ వీరబ్రహ్మాం తదితరులు పాల్గొన్నారు.

## రక్తపోటు అవగాహన మాసాన్ని ముగించిన గ్లెన్ మార్క్ ఫార్మా

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

పరిశోధన ఆధారిత గ్లోబల్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ మే నెలను రక్తపోటు అవగాహన మాసంగా గుర్తించింది. గ్లెన్ మార్క్ దేశ వ్యాప్తంగా 250కి పైగా నగరాలు పట్టణాల నుంచి వేయి మందికి పైగా వైద్య నిపుణులతో భ్యాగస్వామ్యం కుదుర్చుకుంది. సామూహిక అవగాహన కల్పించడానికి 400మందికి పైగా ప్రా అవగాహన ర్యాలీలు పరీక్ష శిబిరాలను నిర్వహించింది. ర్యాలీలలో హెచ్‌సీపీల నేతృత్వంలో సాధారణ సమాచార సెషన్లు ఉన్నాయి. ఇవి రక్తపోటుకు సంబంధించిన సంకేతాలు లక్షణాలు, నివారణ చర్యలపై సమాచారాన్ని అందించాయి. ఈ చొరవ ఫలితంగా గ్లెన్ మార్క్ విజయవంతంగా 60లక్షల మంది పెద్దలను కలిసి వారికి వ్యాధి గురించి సమర్ధవంతంగా అవగాహన పెంచింది. ఈకార్యక్రమం గ్లెన్ మార్క్ ఫార్మాస్యూటికల్స్ ప్రెసిడెంట్ హెడ్ ఆఫ్ ఇండియా, ఫార్ములేషన్స్ అలోక్ మాలిక్ మాట్లాడుతూ అధిక రక్తపోటుపై పోరాటంలో అవగాహన కల్పిందానికి అర్ధవంతమైన ప్రభావాన్ని చూపడానికి సంస్థలో మేమంతా గట్టిగా కట్టుబడి ఉన్నాము. 18ఏళ్లు పైబడిన యువకులతో సహా భారతీయ జనాభాలో యీ సైలెంట్ కిల్లర్ గురించి అవగాహన పెంచడానికి మేము ప్రాధాన్యం ఇవ్వడం చాలా ముఖ్యం అన్నారు.

## 29వ వార్డు జిల్లా పరిషత్ అమెరికన్ ఓల్డేజ్ హోంలో హీరో కృష్ణ జయంతి కార్యక్రమాలు

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త



గొప్ప మానవతావాది మంచి మహా మనిషి దర్శక నిర్మాత మీ మా అందరి అభిమాన హీరో ఘట్టమనేని కృష్ణ జయంతి వేడుకుల జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి కాబోయే శాసనసభ్యులు అన్న వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి ఓల్డేజ్ హోంలో గల వృద్ధులకు పాలు పండ్లు రొట్టేలు వితరణ చేశారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ లెజెండరీ హీరో సూపర్ స్టార్ కృష్ణ సుమారు 350పైగా చిత్రాలలో కధానాయకుడిగా అంతేకాకుండా రాజకీయాలలో కూడా పార్లమెంట్ సభ్యునిగా తనదైన ముద్రను వేసుకున్నారని తెలుగు చలన చిత్ర రంగ పరిశ్రమను ఆయన కుటుంబ సభ్యులను మన అందరినీ విడిచి అనంత లోకాలకు వెళ్లిపోవడం, మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.తండ్రి వలె గొప్ప మానవతా విలువలు కలిగి వున్న గొప్ప నటుడు మహేష్ బాబు, ఆయన కుమార్తె వయసులో చిన్న అయినప్పటికీ గొప్ప మనసు గల వారిని చిన్న వయసు నుండే ఇతరులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో తనకి వచ్చిన పారితోషాకన్ని పిల్లలకు అందించడం చూస్తే కుటుంబ వారసత్వంగా తమ సేవా భావాన్ని అలవరుచుకున్నారని మహేష్‌బాబు ఎంతో మంది చిన్న పిల్లలు గుండె ఆపరేషన్‌లు చేయించి ప్రాణాలని కాపాడుతున్నారని వివరించారు. హీరో కృష్ణ జయంతి వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరుపుతామని అన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం,మే 31 ప్రభాతవార్త



ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, పోలీస్ జాయింట్ కమి షనర్ ఫక్కీరప్పతో కలిసి తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం స్ట్రాంగ్ రూమ్‌ల వద్దకు వెళ్లిన వారు అక్కడ మూడంచెల భద్ర తాపరమైన చర్యలను పరిశీలించారు. అన్ని చోట్లా భద్రతా పరమైన చర్యలను పరిశీలిం చారు. అన్ని చోట్లా భద్రతా పరమైన పరిస్థి తులు సరిగ్గా ఉన్నాయో లేదా అనే అంశాలను క్షుణంగా పరిశీలించి తగిన జాగ్రత్తలు సూచించారు. స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద అమర్చిన సీసీ టీవీల పనితీరు, మానిటరింగ్ రూమ్ నుంచి జరుగుతున్న పర్య వేక్షణ తీరును పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించిన వారు అక్కడ అధికారులకు సిబ్బందికి పలు సూచనలను చేశారు. మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వారిద్దరూ లాగ్ బుక్‌లలో సంతకాలు చేశారు. వారి వెంట ఆయా నియోజవర్గాల రిటర్నింగ్ అధికారులు ఉన్నారు.

## ఈ సెట్‌లో చైతన్య ఉత్తమ ప్రతిభ

### కెమికల్ విభాగంలో తెలంగాణలో 5వ ర్యాంకు, ఆంధ్రాలో 7వ ర్యాంకు

ఆనందపురం, మే 31, ప్రభాతవార్త



ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన ఈసెట్‌లో మండలంలోని శొంఠ్యాం పంచాయితీ గుమ్మివాని పాలెం గ్రామానికి చెందిన గొలజాన చైతన్య కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్‌లో 7వ ర్యాంకు, తెలంగాణలో 5వ ర్యాంకు సాధించాడు. చిన్నప్పటి నుంచి చదువులలో చైతన్యకుమార్ చురుగ్గా ఉండడంతో తల్లిదండ్రులు గొలజాన రవి, లక్ష్మీలు ప్రోత్సహించారు చైతన్య కుమార్ కంచరపాలెంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కెమికల్ ఇంజనీరింగ్‌లో డిప్లమో పూర్తి చేశారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ కె వి రమణ గ్రామస్తులు శుక్రవారం చైతన్య కుమార్‌ను అభినందించారు. ఈసందర్భంగా చైతన్యకుమార్ మాట్లాడుతూ బీటెక్ పూర్తి చేసి గేట్ ప్రవేశపరీక్ష రాసి ఉన్నత విద్యను అభ్యసించాలని ఆలోచనతో ఉన్నట్లు తెలిపారు.

## పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

ఆనందపురం, మే 31, ప్రభాతవార్త



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదవి విరమణ చేసిన ఈశ్వరరావు దంపతులను శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా వైద్య శాఖ కార్యాలయం పరిపాలనాధికారి సుమతి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఈశ్వరరావు ఎప్పుడు కచ్చితంగా ఉన్నారని ఆయన అందరికీ ఆదర్శం కావాలన్నారు. ఈసందర్భంగా ఈశ్వరరావు దంపతులకు పూలమాలలు వేసి శాలువాలు కపిప సత్కరించారు ఈకార్యక్రమంలో వైద్యాధికారులు గంగు నాయుడు, సహనాజ్ సాదియా సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ టెక్నీషియన్ ఈశ్వరరావు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల కోసం లబ్ధిదారులు ఎక్కడకూ వెళ్లనవసరంలేదు

విశాఖపట్నం,మే 31 ప్రభాతవార్త

ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులందరికీ సకాలంలో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడమైనదని, పెన్షన్ పొందుట కొరకు లబ్ధి దారులు ఎవ్వరూ సచివాలయాలకు రానవసరం లేదని జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి ఏ.మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం జూన్ 1వ తేదీ నుండి ప్రారంభమై జూన్ 5వ తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు మందానికే పరిమితమైనవారు, చక్రాల కుర్చీకి పరిమితమైన వారు, యుద్దవీరుల వృద్ధ వితంతువలక మే నెలలో వివిధ కారణాలతో డీబీటీ ద్వారా చెల్లింపు కాని వారికి ఈ నెల 1 నాటికి 80 ఏళ్ళు వయస్సు పూర్తి అయిన వారికి వారి ఇంటివద్దనే నగదు రూపంలో పెన్షన్ పంపిణీ చేయబడుతుందని మిగిలిన వారందరికీ డీబీటీ పద్ధతిలో వారి వారిబ్యాంకు ఖాతాలలో పెన్షన్ మొత్తం జమచేయబడునని పెన్షన్ కొరకు ఎవరు గ్రామ వార్డు సచివాలయాలకు వెళ్ళినవసరం లేదని తెలియజేసేవారు. పెన్షన్ కొరకు ఎవరు గ్రామ వారు సచివాలయాలకు వెళ్ళనవసరం లేదని తెలియజేసినారు. పెన్షన్ మొత్తం జమ చేయబడిన విషయము వారి ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ నెంబరుకు మేసేజ్ రూపంలో తెలియజేయబడుతుందిని తెలిపారు. జిల్లాలో ఉన్న మొత్తం పెన్షన్ దారులు 1,64,452 మందికి గాను 49,6238,500లు పంపిణీ చేయవలసి ఉండగా వారిలో డీబీటీ పద్ధతి ద్వారా 1,17,487 మంది పెన్షన్ దారులకు రూ.35,24,67000లు వారి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జూన్ 1వ తేదీన జమ చేయడం జరుగుతుందని మిగిలిన 46,965 మంది పెన్షన్ దారులకు రూ.1437,71,500 లు వారి వారి ఇంటివద్దనే ప్రభుత్వ యంత్రాంగం ద్వారా పెన్షన్ పంపిణీ జరుగును. పెన్షన్ లబ్ధిదారులు ఎవ్వరూ పెన్షన్ పొందుట కొరకు ఎక్కడికి వెళ్ళనవసరం లేదని వేసవి ,అధిక ఉష్ణోగ్రతలు దృష్ట్యా నేరుగా పెన్షన్ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు వారి ఇంటివద్దకు వచ్చి గాని అన్ని పెన్షన్‌లు అందజేయబడుతనని జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు పక్కా ఏర్పాట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం,మే 31 ప్రభాతవార్త



పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు పక్కా ఏర్పాట్లు చేయాలని ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత విభాగాల అధికారులను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆదేశించారు. జున్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఓట్లలెక్కింపు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో ఈఈఈ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రంలో జరుగుతున్న ఏర్పాట్లును శుక్రవారం పరిశీలించి అక్కడ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలైన ఓట్లకు అనుగుణంగా టేబుళ్లను ఏర్పాటు చేయాలని సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి టేబుల్ వద్దా కేటాయించిన సిబ్బంది వారగీ కుర్చీలు వేయాలని చెప్పారు. బ్యాలెట్లను ఒక చోట వేసి వేరుచేసే విధంగా అవసరమైన సామగ్రిని సమకూర్చి పటిష్ట ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. నిబంధనల అనుసరించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రల చుట్టూ పటిష్టమైన మెస్ ఏర్పాటు చేయాలని ఏజెంట్లు కూర్చునేందుకు అనుగుణంగా కుర్చీలు వేయాలని చెప్పారు. ఆయనతో పాటు పోలీసు జాయింగ్ కమిషనర్ ఫక్కీరప్ప జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఆయా నిమోజకవర్గాల ఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

## స్వామివారి సన్నిధిలో అన్నప్రసాద వితరణ

జగదాంబ, మే 31, ప్రభాతవార్త



ఎన్‌హెచ్5 పక్కన గల శ్రీలక్ష్మీ వినాయక ఆలయంలో స్వామివారి ఆశీస్సులతో 51రోజులు పాటు నిర్విరామంగా వేసవి నుండి ఉపశమనాన్ని కలిగించేందుకు బాటసారులకోసం చలివేంద్రం నిర్వహించారు. ముగింపు సందర్భంగా దాతలు పి.అచ్యుత వంశీధర్ సహకారంతో 300 మందికి అన్నప్రసాద వితరణ చేసారు. ఈకార్యక్రమాన్ని శ్రీబాలానంద శివాచార్య స్వామివారు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ప్రారంభించారు.శ్రీగురుపాద సేవా సమితి సభ్యులు, మహిళా సేవకులు పాల్గొన్నారు.

## కెఎస్ఎన్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త



ఎండలు విపరీతంగా మండిపోతున్నా వేళ, ప్రజలు విపరీతంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కెఎస్ఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజుకి 28రోజులుగా 14, 24,25 వార్డుల ఇంచార్జి కర్రి మురళీకృష్ణ రెడ్డి తల్లిదండ్రులయినటువంటి కర్రి సీతయ్యమ్మ సత్యనారాయణ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కెఎస్ఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత విశాఖ ఉత్తర నియోజకవర్గం 14, 24, 25 వార్డుల మండల ఇంచార్జి కర్రి మురళీకృష్ణరెడ్డి మాట్లాడు తూ ఉద్యోగాలు వ్యాపారాలు కార్మికులకు ఎందరో పయనిస్తూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం గమనించి గత 28రోజు లనుంచి రేసపువానిపాలెం బుల్లయ్య కాలేజ్ ప్రక్కన ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈకార్యక్రమంఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన మరి కొద్ది రోజుల్లో మధ్యాహ్నాం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అని కర్రి మురళీకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

## కేజిహెచ్ విభాగాధిపతులతో కలెక్టర్ సమావేశం

విశాఖపట్నం,మే 31 ప్రభాతవార్త



స్థానిక కేజిహెచ్‌లోని వివిధ విభాగాల అధిపతులతో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున సమావేశమ య్యారు. పరిపాలనా విభాగంలో ఇటీవల జరిగిన పరిణామాలు, చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో ఈ మేరకు శుక్రవారం ఉదయం కాన్ఫరెన్స్ హాలులో వారితో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు. నియమ, నిబంధనలకు లోబడి అందరూ పనిచే యాలని, విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. మంచి పనితీరు కనబరిచి రోగులకు ఉత్తమ సేవలందించాలన్నారు. సమావేశంలో ఏఎంసీ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, డా.కె.శివానంద్ ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## మన్యసూక్త హనుమ హోమం

విశాఖపట్నం,మే 31 ప్రభాతవార్త



సీతమ్మధారలో గల శ్రీ షిర్డిసాయిబాబా ఆలయంలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా మన్యసూక్త హోమం ఆలయ ప్రధాన అర్చకులు రాజాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం రెండువ రోజున జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం ,సాయంత్రం కూడా మన్యసూక్త హోమం నిర్వహించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు పాల్గొని స్వామివారి ఆశీసులు పొందాలని ఆలయ వర్గాలు కోరుతున్నాయి.

## కనకమహాలక్ష్మి అమ్మవారికి క్షీరాభిషేకం

విశాఖపట్నం,మే 31 ప్రభాతవార్త



శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం శ్రీ అమ్మవారి నిర్వహింబడు క్షీరాభిషేకం సేవలో భాగంగా శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో 16 మంది ఉభయదా తలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతీ శుక్రవారం నర్విహించబడుతుందని రు.500లు చెల్లించిన ఈ పూజకు దంపతులను లేక ఇద్దరిని అనుమతిం చబడుతుందిని తెలిపారు. ఈ పూజ పరోక్ష పద్దతిలో చేసుకోనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సంప్రదించవచ్చునని తెలిపారు. ఆలయ కార్యనిర్వహణాధికారి పి.శ్రీనివాసులురెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణధికారి వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద వచ్చిందా ఆందోళన వద్దు..మేమున్నాం

### రోడ్డు ప్రమాద బాదితులకు అనిశెట్టి చిరంజీవి టీం చేయూత

కొయ్యూరు, మే 31, ప్రభాతవార్త



మండలంలో చింతవానిపాలెంలో శుక్ర వారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్ర మాదంలో గాయపడి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి చేరుకున్న క్షతగాత్రులు వెలమ కాసులమ్మ, కుమార్తె వెలమ మీనాక్షిలకు మెరుగైన వైద్యం సకాలంలో అందించడా నికి మేమున్నామటీమ్ ప్రతినిధి అనిశెట్టి చిరంజీవి, సభ్యులు విశేష కృషి చేసారు. బాదితుల తరుపున వచ్చిన వారికి బోజనాలను ఏర్పాటు చేయడంతో బాటు అవసరమైన పరీక్షలను వెనువెంటనే జరిపించుటకు అలాగే క్షతగాత్రు లను వారికి స్వగ్రామానికి చేర్చడానికి అవసరమైన వాహనాన్ని సమకూర్చడానికి ఆర్థికంగా సహాయప డ్డారు. ఎక్కడ ఆపద ఉన్నా మేమున్నామంటూ ఇట్టే వాలిపోయే అనిశెట్టి చిరంజీవి, టీం సభ్యులను పలువురు అభినందిస్తూ వారి సేవలను మనస్ఫూర్తిగా కొనియాడుతున్నారు.

## అత్యధిక మెజార్టీతో గెలుస్తున్నాం...

భీమునిపట్నం, మే 31, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ స్థాయి లెక్కింపు ఏజెంట్ నాయకుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా, భీమిలి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుస్తున్నాం ముందుగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జూన్ 4న జరిగే ఎన్నికల లెక్కింపు సమయంలో ప్రత్యర్థులు తప్పుడు ప్రయత్నాలకు పాల్పడతారు. కావున ప్రతి ఎజెంట్ ఎన్నికల లెక్కింపు సమయంలో ఎన్నికల అధికారులకు సహకరిస్తూ సమయస్ఫూర్తిగా ఉండాలని ప్రత్యర్థులు తప్పుడు సర్వేతో మేము గెలవబోతున్నామని ప్రచారం చేస్తున్నారని భీమిలి అవంతి శ్రీనివాస్ గెలుపు అనివార్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


వార్త

## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

### అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

### న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

ఎన్‌ఎడి, పెందుర్తి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, కోటవురట్ల, నాతవరం, రోలుగుంట, రావికమతం, అచ్చుతాపురం, చోడవరం, మాడుగుల, స్టీల్‌ప్లాంట్, విశాఖపట్నం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 03-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016

## నేడు ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం



అరకులోయ, మే 31, ప్రభాతవార్త

అరకులోయ పెట్రోల్ బంకు సమీపంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో నేడు స్వామివారి జయంతి వేడుక అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కాపుగంటి కృష్ణారావు, గున్నేశ్వరరావు, సంతోష్, జగన్నాథం తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. స్వామి వారి జయంతి సందర్భంగా దేవాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు జరుగుతాయిని అన్నారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 10గంటల నుండి శ్రీ హనుమాన్ శోభాయాత్ర ఉంటుందని, అలాగే సాయంత్రం ఆలయం వద్ద లక్ష సింధూర పూజ వైభవంగా జరపబడుతుందని వారు తెలిపారు. అలాగే శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవం సందర్భంగా ఆలయం ప్రాంగణం వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు ముప్పిడి కామరాజు, నరసింగరావు (బుజ్జి గోల్డ్ షాప్), సంగీత్, శ్రీను, బాలు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఓట్లు లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి

### రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

అరకులోయ, మే 31, ప్రభాతవార్త



పకడ్బందీగా ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు చేశామని అరకు అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో అరకు అసెంబ్లీ నియోజవకర్గంలో శాసనసభ అభ్యర్థులుగా పోటీ చేసిన అభ్యర్థులతో సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు ప్రత్యేకంగా టేబుళ్ళు, ఇవిఎంలు లెక్కింపుకు 14 టేబుళ్లు ఏర్పాటు చేసామని చెప్పారు. ఇటిపిబిఎస్ ఓట్లు 53 పోస్టులో వస్తున్నాయని చెప్పారు. వాటిని పక్కాగా స్కాన్ చేసి లెక్కిస్తామన్నారు. ఆ డేటాలను కంప్యూటరీక రిస్తామన్నారు. ప్రతీ రౌండులో వచ్చిన ఓట్లను లెక్కించి ఎప్పటి కప్పుడు మీడియా సెంటర్‌కు సమాచారం అందిస్తామన్నారు. ఐదు వివి పాట్‌లను ఎంపిక చేసి క్రాస్ లెక్కింపు చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కంట్రోల్ యూనిట్‌లో నమోదైన ఓట్లు లెక్కింపు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తహశీల్దారులు సుధాకర్, సోమేశ్వరరావు, వివిద పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బైకు అదుపుతప్పి లోయలోకి...

### చింతవానిపాలెంలో ఘోర ప్రమాదం, లోయలోకి దూసుకెళ్లిన బైక్ -తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి, తీవ్ర గాయాల పాలైన తల్లి కూతుళ్లు

కొయ్యూరు, మే 31, ప్రభాతవార్త




బంధువుల ఇంటికి చుట్టపు చూపుకని వెళ్లి వారితో రెండు రోజుల పాటు ఆనందంగా గడిపి స్వగ్రామం వెళ్లేందుకు తిరుగు ప్రయాణంలో ఆ కుటుంబానికి తీవ్ర విషాదం ఎదురయింది. రోడ్డు ప్రమాదంలో రూపంలో మృత్యు ఆ ఇంట్లోనే ఇద్దరిని కబళించగా మరో ఇద్దరు మృత్యువు పోరాడుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లాలోని అడ్డతీగల మండలం వీరవరం పంచాయితీ సీతవరం గ్రామానికి చెందిన వెలమ రాంబాబు వెలమ కాసులమ్మ దంపతులు బంధువుల ఇంటి వద్ద ఉన్న తమ కుమార్తె మీనాక్షిని తీసుకొచ్చేందుకు మండలంలోని బాల్ రేవుల గ్రామానికి రెండు రోజుల క్రితం వచ్చారు.అటుపై శుక్రవారం తిరుగు ప్రయాణంలో బైకుపై రాంబాబు కాసులమ్మ దంపతులతో పాటు కుమారుడు ప్రశాంతు కుమార్తె మీనాక్షి కలిసి వస్తుండగా చింతవానిపాలెం దాటాక ఘాట్‌రోడ్‌లో బైకు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లి పోయింది. దీంతో బైక్ నడుపుతున్న వెలమ రాంబాబు ఎదుట కూర్చున్న వెలమ ప్రశాంత్ సంఘటనా స్థలం వద్దే తీవ్ర గాయాల పాలై మృతి చెందగా కాసులమ్మ కుమార్తె మీనాక్షి తీవ్ర గాయాలు పాలవడంతో రాజేంద్రపాలెం ఆసుపత్రికి తరలించారు. రాజేంద్రపాలెంలో చికిత్స చేసిన అనంతరం ఏరియా హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. కాసులమ్మకు కుడిచే విరిగిపోగా మీనాక్షికి తలపై గాయం అయింది. ప్రస్తుతం ఈ తల్లి కూతుర్ల పరిస్థితి మెరుగైనప్పటికీ మృతిచెందిన ఇంటి పెద్ద రాంబాబు అల్లారు ముద్దుగా పెంచుకున్న కుమారుడు ప్రశాంతు మృతి చెందిన విషయాన్ని వీరు జీర్ణించుకోలేకపోతున్నారు. కాగా సంఘటన స్థలానికి కొయ్యూరు ఎస్సై రామకృష్ణ తమ సిబ్బందితో పాటు వెళ్లి వివరాలు సేకరించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.

## పిడుగు పడి గిరిజనుడు మృతి

కొయ్యూరు, మే 31, ప్రభాతవార్త



మండలంలోని బూదరాళ్ల పంచాయితీ గొర్రెల మెట్ట గ్రామంలో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి గ్రామానికి చెందిన సిందేరి దేవరాజు(30) మృతి చెందాడు. భార్య ఇద్దరు కుమారులు గల సిందేరి దేవరాజు శుక్రవారం ఉదయం పశువులు కాపులకు పోయి సాయంత్రం నాలుగు గంటల సమయంలో కురుస్తున్న వర్షానికి తల దాచుకునేందుకు పనస చెట్టు కిందకు వెళ్లగా ఆ సమయంలో పడిన పిడుగుపాటుకు గురై అక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ వార్డు మెంబర్ సాగిన సంజీవ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గాజువాకలో ట్రాఫిక్ స్విచ్ మేనేజ్‌మెంట్ ఔట్ పోస్టు ప్రారంభం

### ట్రాఫిక్ నియంత్రణకు వాలంటీర్లు : నగర పోలీస్ కమిషనర్ డా.ఎ.రవిశంకర్




గాజువాక, మే 31, ప్రభాతవార్త

విశాఖలో వరుస రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని నగర పోలీసు కమిషనర్ డా.ఎ.రవిశంకర్ తెలిపారు. శుక్రవారం గాజువాక ప్రధాన కూడలిలో ట్రాఫిక్ స్విచ్ మేనేజ్‌మెంట్ అవుట్ పోస్టును ఆయన ప్రారంభించారు. అనంతరం వాలంటీర్లకు ఇచ్చిన ద్విచక్ర వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వలన ఎంతోమంది వాహన దారులు తమ నిండుజీవితాలను కోల్పోతున్నారని, ఇవి ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం వలనే జరుగుతున్నాయని అన్నారు. దీంతో ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా చెక్ పెట్టాలని భావించామని అన్నారు. అందులో భాగంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో 15 మంది స్థానిక యువతను వాలంటీర్లగా నియమించి 45 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారికి ద్విచక్ర వాహనాలను అందజేశామని అన్నారు. వీరు షీలానగర్ నుంచి శ్రీనగర్ వరకు జాతీయ రహదారిలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటారని అన్నారు. నో పార్కింగ్,సిగ్నల్స్ దాటివేయడం, వాహనాలు వేగం, రాంగ్ రూట్, రోడ్డు ప్రమాదాలపై పర్యవేక్షణ చేస్తారని ట్రాఫిక్ నియమాలు పాటించని వాహన దారులపై చర్యలు తీసుకుంటారని నగర పోలీసు కమిషనర్ రవిశంకర్ తెలిపారు. ప్రమాదాల నివారణకు వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త పోలీస్ కమిషనర్ ఫకీరప్ప, డిసిపి మేకా సత్తిబాబు, ఏసిపిలు త్రినాథ్, వాసుదేవ్, అన్నేపు నరసింహమూర్తి, రాజేష్ కుమార్, సిఐలు శ్రీనివాస్, ఎర్రం నాయుడు, కోటేశ్వరరావు, షణ్ముఖరావు, నాగరాజు, ట్రాఫిక్ ఎస్సై, ఎఎస్సైలు, పోలీస్ సిబ్బంది, హోమ్‌గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన గద్దే నాయుడుకు యూటీఎఫ్ సన్మానం

నర్సీపట్నం, మే 31, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రస్తుతం పని చేస్తున్న గండి గద్దేనాయుడు 42 సంవత్సరాల ఉపాధ్యాయ సర్వీసును పూర్తి చేసుకుని పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా గద్దేనాయుడు మాష్టారు దంపతులకు నర్సీపట్నంలో ఆయన స్వగృహంలో యూటిఎఫ్ అనకాపల్లి జిల్లా పక్షాన శాలువా కప్పి పూల దండలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కలింగ సతీష్ మాట్లాడుతూ గద్దే నాయుడు మాస్టారు ఉపాధ్యాయ వృత్తి జీవితంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా 42సం.ల సర్వీసుని పూర్తి చేసి యూటిఎఫ్ సంఘంలో అనేక పర్యాయాలు జిల్లా కార్యదర్శి గాను ప్రస్తుతం మాకవరపాలెం మండలం అధ్యక్షులుగా పనిచేస్తూ సంఘానికి ఎంతో విలువైన సేవలు అందించారు. ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఉద్యమాలు చేయడంలో అనేక సార్లు ప్రభుత్వ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అదేవిధంగా పింఛన్ల సమస్యలపై కూడా పోరాటంలో పిలుపునిచ్చారు. జిల్లా యూటీఎఫ్ ఉపాధ్యక్షులు గాయత్రి, సీనియర్ నాయకులు చిట్టియ్య, జిల్లారి ప్రసాద్, శోభన్, రాజుబాబు, తాతబ్బాయి పాల్గొన్నారు.

## డిఎస్‌ఓ సేవలు ఆదర్శవంతం : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత



పాడేరు, మే31, ప్రభాతవార్త

జిల్లా పౌర సరఫరాల అధికారి శ్యామ్‌కుమార్ సేవలు ఆదర్శవంతమని జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన డిఎస్‌ఓ శ్యామ్ కుమార్ పదవీ విరమణ ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆఫ్లైన్ సమస్యలను అధిగమించి సకాలంలో లబ్దిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారని ప్రశంసించారు. మిగిలిన జిల్లాలతో సమానంగా పౌర సరఫరాల సేవలలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. జిల్లాలలో తక్కువ కాలం పనిచేసినా అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. టైపిస్టుగా ఉద్యోగంలో చేరి జిల్లా పౌర సరఫరాల అధికారిగా ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలిచిన సౌమ్యుడని పేర్కొన్నారు. జిల్లాలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగంలో షిఫ్టు డ్యూటీలు, ఎనిమిది గంటల డ్యూటీలు ఉండవని అన్నారు. శ్యామ్ కుమార్ సేవలను యువత ఆదర్శంగా తీసుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సన్మాన గ్రహీత పి.వి.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది జూలై 5న జిల్లా పౌర సరఫరాల అధికారిగా బాధ్యతలు స్వీకరించానని అందరి సహకారంతో విజయవంతంగా విధులు నిర్వహించానని చెప్పారు. ముఖ్యంగా డి.ఎం.గణేష్ సహకారంతో తక్కువ సిబ్బందితో అన్ని సమస్యలను అధిగ మించి నిత్యావసర సరకులు పంపిణీ చేయగలిగానని అన్నారు. విధుల్లో సంపూర్ణ సహకారం అందించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ జేసారు. అనంతరం జిల్లా కలెక్టర్, డి.ఆర్.ఓ శాలువా కప్పి సన్మానించారు. పలువురు అధికారులు, సిబ్బంది శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బి.పద్మావతి, ఎస్‌డిసి పి.అంబేద్కర్, సివిల్ సప్లైన్ డి.ఎం.బి.గణేష్ కుమార్, పౌర సరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ప్రశాంత్, డి.పి. ఆర్.ఓ.పి. గోవిందరాజులు, ఎల్.డి.ఎం.రవితేజ, తహశీల్దార్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ సదస్సు

### సాధారణ సార్వత్రిక ఎన్నికలు 2024

భీమునిపట్నం, మే 31, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం తగరపువలస అవంతి కాలేజ్ ఎదురుగా ఉన్న ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ వారుచే సమావేశం నిర్వహించడం జరిగినది. వివరాల్లోకి వెళితే సాధారణ సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భంగా ఎసిపి సునీల్, భీమిలి సిఐ డి.రమేష్, శాంతి భద్రత పరిరక్షణ సదస్సు గురించి తెలియపరచడం కొరకు భీమిలిలో ఉన్న పలువురు పార్టీల నాయకులను పిలిపించి ఏసిపి సునీల్ మాట్లాడుతూ రేపు 4వ తారీఖున రాబోయే ఎన్నికల ఫలితాలు గురించి వివరిస్తూ ఏ పార్టీ గెలిచినా ఎవరికి వారు ఇంట్లోనే ఉండాలని గ్రూపు గ్రూపులుగా ఫామ్ అయ్యి ఎటువంటి గొడవలకు పాల్పడకూడదని గెలిచినవారు ఓడిన వారిని రెచ్చగొట్టకూడదని అలా జూన్ 3,4,5 తేదీల్లో మద్యం అమ్మకూడదని అలా చేస్తే వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఏ కారణం చేత అయినా గొడవలు వస్తే వారికి గ్రామ నాయకులు అంతా ఎవరికివారు వాళ్ళ స్థానికులకు చెప్పి ప్రశాంతంగా భీమిలి మండల ప్రజలని ఉంచాలని ఆ బాధ్యత మీరు తీసుకోవాలని ఏసిపి సునీల్ చెప్పారు. అలాగే భీమిలికి స్పెషల్ ఏసీపీని వేశారని ఎటువంటి గొడవలు జరిగిన వెంటనే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని తిరిగి వచ్చిన వెంటనే వారిపై రౌడీ షీటర్‌ను ఓపెన్ చేస్తానని హెచ్చరిస్తూ నేను ఉండే ఏరియాలో ఏ ఒక్కరికి కూడా ఎటువంటి ప్రాణభయం లేకుండా ప్రశాంతంగా ఉండాలని ఎసిపి సునీల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ డి.రమేష్ మాట్లాడుతూ 2024 ఎన్నికలు భీమిలిలో చాలా ప్రశాంతంగా జరిగాయని చిన్న గొడవ కూడా జరగకుండా నాయకులు అంతా ఏ పార్టీకి ఆ పార్టీ వారు పనిచేసి ప్రశాంతంగా జరిపించారని ఇంకా రానున్న రోజుల్లో భీమిలి అంటే ఒక ప్రత్యేకమైన పేరుని సంపాదించాలని సిఐ రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో భీమిలి పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ హరీష్, ఎస్‌ఐ పైడిరాజు మరియు మండలంలో నాయకులు అందరూ పాల్గొన్నారు.

## బాధ్యత లేని ఉద్యోగస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి!!

### సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ డిమాండ్

గొలుగొండ, మే 31, ప్రభాతవార్త



గొలుగొండ మండలం తాళ్లచీడి కాడ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేనందున టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా పని కల్పించడం జరుగుతుంది. తాళ్ల చీడికాడలో సుమారు వందమంది ఉపాధి హామీ పథకం పని టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా పనిచేయడం జరుగుతుంది మీరు పని చేయండి నేను చూసుకుంటాను అని చెప్పడం పని వద్దకు రాకపోవడం ఫోన్‌కి రెస్పాండ్ కాకపోవడం మేమంతా పని దగ్గరికి వెళ్లి పని చేయడం ఎదురు చూడడం జరుగుతుంది. మస్టర్ సీట్లో నమోదు అవుతుందో లేదో తెలియడం లేదని టెక్నికల్ అసిస్టెంట్ ఇబ్బంది పెడితూన్నారు అని మా సమస్యల పరిష్కరించాలని తాళ్లచీడికాడ గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలు ఆందోళన చెందుతూ మీడియాకు, సిపిఐ పార్టీ నాయకులకు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.రాధాకృష్ణ పత్రిక ద్వారా మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయం ఇతరత్రా పనులు కల్పించడం వల్ల గ్రామాల్లో కుటుంబాలు వలసలు వెళ్లే అవకాశం తగ్గుతుంది అని ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో నిత్యవసర ధరలు పెరుగుతున్నప్పటికీ ఇటువంటి తరుణంలో తాళ్ల చీడికాడ గ్రామంలో సుమారు వందమంది ఉపాధి హామీ పథకం పనులు చేసుకోవడం జరుగుతుంది. తక్షణమే మండలంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని కొత్త కార్డులు అవకాశం కల్పించి వ్యవసాయం ఇతరత్రా పనులు గుర్తించి ఎన్నడు లేని విధంగా ఎండలు కాస్తున్న తరుణంలో పని ప్రదేశాలలో టెంటు, నీరు, మజ్జిగ ఇతరత్రా సౌకర్యాలు కల్పించి వ్యవసాయం రైతుకు ఉపయోగపడేలా పనులు కల్పించాలని పనిచేసే వారికి ఇబ్బంది కలగకుండా పనులు గుర్తించి పనులు చేపట్టాలని బాధ్యత లేని టెక్నికల్ అసిస్టెంట్లను సస్పెండ్ చేయాలిని ఈసీ, ఎంపీడీవో జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ చేసి సమస్యలు పరిష్కరించి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు గుర్తించి పని కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా సంఘాలను కలుపుకొని ధర్నాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీడికాడ సిపిఐ శాఖకార్యదర్శి కె.రాంబాబు, కె.దేముడు, ఎన్.పోతురాజు, ఎ.కృష్ణ, చిన్నాబ్బాయి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ ఎండలు.... అల్లాడుతున్న జనం

### ఆందోళన వ్యక్తం చేస్తున్న అధికార యంత్రాంగం

వి.ఆర్.పురం, మే 31,ప్రభాతవార్త

అమ్మో ఎండలు. ఎవరి నోట విన్నా, అదే ఆందోళన. ఉదయం 7.గంటల నుండి సాయంత్రం 5.గంటల వరకు సూర్యుడు అగ్ని గుండాన్ని తలపించేలా భగ భాగమని మండిపోతున్నాడు. నిప్పుల కొలిమిని తలపించే ఎండలకు ప్రజలు తమకు ఎన్ని పనులున్నప్పటికి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. పగటి వేళల్లో జన సమాచారం లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండలు 43.డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. జూన్ 5.వరకు ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ నుండి 55 డిగ్రీల సెల్సిఎస్ వరకు నమోదయ్యే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### ఎండలకు వ్యక్తి జాగ్రత్త లేకుంటే, వడదెబ్బ బారిన పడినట్లే...

ప్రస్తుతం నమోదవుతున్న ఎండలు, వడగాల్పులు వ్యక్తిగతంగా ఎవరంతకు వారు జాగ్రత్తలు తీసుకోకుంటే, వడదెబ్బ బారినపడక తప్పదు. పగటి వేళల్లో బయట ఎన్ని పనులున్నప్పటికి, బయటకు వెళ్ళకుండా ఇళ్లలో, చెట్ల నీడన సేద తీరడం మంచిది. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే, గొడుగు లేదా,తల,ముఖం మొత్తం రుమాలు ధరించి, పనులు వెను వెంటనే పూర్తి చేసుకొని ఇళ్లకు చేరుకోవటం శ్రేయస్కరం.

### ఈ జాగ్రత్తలు ప్రతీ ఒక్కరు పాటించటం మంచిది..

ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు ఆహారపు అలవాట్లను కొంత వరకు మార్చుకోవటం మంచిది. మాంసహారం, మద్యపానం, ధూమపానానికి ఎంత దూరంగా ఉంటే, అంత మంచిది. ఘన పదార్థాలకన్నా, ద్రవపదార్థాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. శీతల పానియాలు సర్వదండగని గ్రహించండి. సహజంగ ప్రకృతి సిద్ధంగా లభించే చల్లటి నీరు, మజ్జిగ, నిమ్మరసం, పండ్ల రసాలు వీలైనంతగా తీసుకోవటం మంచిది. అనుకోని పరిస్థితుల్లో వడదెబ్బ బారినపడి జ్వరం, లేక వాంతులు, విరోచనాలు లాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తితే, వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవటం మంచిది.

## తోట కూరపాడులో పిడుగుపాటుకు 4 దుక్కిటెద్దులు, 17మేకలు మృతి

హుకుంపేట, మే 31, ప్రభాతవార్త



హుకుంపేట మండలంలోని దుర్గం పంచాయితీ, తోటకూరపాడు గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం పడిన అకాల వర్షంతో పిడుగుపాటుకు ఆ గ్రామానికి చెందిన పాంగి కళ్యాణ్ సంబంధించిన దుక్కి ఎద్దులు (రెండు), మేకలు 8, పాంగి అప్పారావు, దుక్కి ఎద్దులు (రెండు) మేకలు, రెండు, పాంగి చిన్నారావు- మేకలు 5, పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. తమ సమీప కొండపై పశువులను మేతకు తీసుకు వెళ్ళగా భారీ వర్షం కురిసి పశువులు ఉన్న ప్రదేశంలోపడడంతో కొండపైన ఉన్న పశువులు జిల్లా చెదురుగా విగతా జీవులుగా పడిపోయాయి. వ్యవసాయ పనులు ప్రారంభ సమయంలో దుక్కిటెద్దులు చనిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. తక్షణమే ప్రభుత్వం మృతి చెందిన దుక్కి టెద్దులు, మేకలు నష్ట పరిహారం చెల్లించాలని హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు, రైతులు డిమాండ్ చేశారు.

## ఎం.డి.ఎం. నిర్వాహకులతో సమావేశం : ఎం.ఈ.వో. కె.నరేష్

నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త



మరి కొద్దిరోజులలో నూతన విద్యాసంవత్స రం ప్రారంభమవుతున్న దృష్ట్యా మండలంలో 86 ప్రాథమిక, ఉన్నత పాఠశాలల మధ్యా హ్న భోజన పథకం నిర్వాహకులతో స్థానిక మండల విద్యాశాఖాధికారి నరేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా మధ్యాహ్న భోజన పథకం కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు హాజరయ్యా రు. విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందించడంతోపోటు పాఠశాలలో విద్యార్థులు అందరూ ఈ పథకం సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. విద్యార్థులకు వడ్డించేముందు ప్రభుత్వ ఆదేశాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ మెనూ ప్రకారమే వండాలని మెనూ విషయంలో రాజీపడకూడదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. చిన్నారులకు ఇంటివద్ద కంటే పాఠశాలలోనే మంచి పౌష్టికాహారం అందుతుందనే అనుభూతి వారికి కలగాలన్నారు. ఈ సందర్భంగా కొందరు అక్కడ అప్పటికప్పుడే వండిన పదార్థాలను సమావేశానికి హాజరయినవారు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యమని, వారి ఆరోగ్య రక్షణ భాధ్యత మనందరిపైనే ఉందని ఈ విషయాన్ని అందరూ గుర్తించాలని అప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని ఆయన అన్నారు. రిసోర్స్ పర్సన్ బీబీ మాట్లాడుతూ భోజన నిర్వాహకులు ఆ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ప్రధానోపాధ్యాయుడు వేమగిరి నూకరాజు, వేంపాడు హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఎం.మూర్తిరాజు పలు పాఠశాలల మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస వేతనం రోజుకు రూ.600 ఇవ్వాలి

### ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్రాపు సూర్యనారాయణ డిమాండ్

మునగపాక, మే 31, ప్రభాతవార్త



గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రోజుకి రూ.600 ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని పాటిదిబ్బ, పూరేటిగడ్డ ప్రాంతాలలో జరుగుతున్న కాలువ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006లో ప్రారంభమైన ఉపాధి హామీ పథకం 18 సం.లు పూర్తి కావస్తున్న సౌకర్యాల లేమితో అరకొరగానే నడుస్తుందన్నారు. ఎండలో పని చేస్తున్న కార్మికులకు మంచినీరు, టెంట్లు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఉపాధి కూలీలకు ప్రభుత్వం ఇస్తున్న అరకొర ఆదాయంతో తమ కనీస అవసరాలు తీర్చుకోలేని దీనస్థితిలో ఉపాధి కూలీలు జీవనం వెలిబుచ్చుతున్నారన్నారు. ప్రారంభంలో ఉపాధి హామీ పనులకు 90వేల కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం తర్వాత కాలంలో దానిని 6 వేల కోట్లకు ఇప్పుడు కేవలం 48 వేల కోట్లకు కుదిరించడం అన్యాయం అన్నారు. ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించడం మూలంగా కేంద్ర ప్రభుత్వానికి రెండు లక్షల కోట్లు ఖర్చు అవుతుందన్నారు. దేశంలోని శతకోటీశ్వరులైన 12 మందికి 16 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన మోడీ ప్రభుత్వానికి ఈ ఖర్చు ఏమాత్రం కాదని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వాలు గౌరవించి కనీస వేతనం రోజుకు 600 ఇవ్వాలని, ప్రమాద భీమా ఐదు లక్షలు చెల్లించాలని, పనిముట్లకు అద్దె చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రమాదాల బారిన పడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రీ అప్పారావు, ఎం అప్పలరాజు, సిఐటియు మండల కన్వీనర్ ఎస్.బ్రహ్మాజీ, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు టెక్కలి జగ్గారావు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ జయంతి

యలమంచిలి, మే 31, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోగల హనుమాన్ దేవాలయాలు పువ్వులతో అలంకరంగా తీర్చిదిద్దారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల హనుమాన్ దేవాల యం తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో గల హనుమాన్ దేవాలయం పంటపొలం దగ్గర గల హనుమాన్ దేవాలయాలను విద్యుత్ దీపాలంకరణలు పువ్వులతో సుందరంగా తీర్చిదిద్దారు. శనివారం ఉదయం నుండే హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## చంద్రబాబును కలిసిన పల్లా

గాజువాక,మే 31,ప్రభాతవార్త

విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చిన తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం గాజువాక నియోజకవర్గ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికల తదనంతర పరిణామాలపై పల్లాతో చర్చించారు. ఎన్నికల్లో నేతలు,కార్యకర్తలు బాగా కష్టపడ్డారని చంద్రబాబు అభినందించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. గాజువాకలో తెదేపా,జనసేన,భాజపా నేతలు, కార్యకర్తలు కష్టించి పనిచేశారని చంద్రబాబుకు వివరించారు. ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు వస్తాయని తెలిపారు.

## వివాదాస్పదంగా భవన నిర్మాణం..

యలమంచిలి, మే 31, ప్రభాతవార్త

యలమంచిలి రామ్‌నగర్ సమీపంలోని గృహాల సముదాయం వద్ద భవన నిర్మాణం వివాస్పదంగా మారింది. మొదట భవన నిర్మాణాన్ని చేపట్టేటప్పుడు యజమాని గృహ సముదాయంగా ప్లాన్ మున్సిపాలిటీ నుండి అనుమతులు పొందారు తర్వాత దానిని ఒక చర్చిగా నిర్మించేందుకు సన్నాహాలు ప్రారంభించి దానికి తగినట్లుగా నిర్మాణం చేపట్టారు. దీనిని స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు అభ్యంతరం తెలుపుతూ కనీసం మున్సిపాలిటీకి సమాచారం లేకుండా చర్చి నిర్మాణం ఏమిటి అంటూ సెట్ బ్యాక్ లేకుండా కూడా నిర్మాణాన్ని చేపడుతున్నారని ఆర్డీకి ఫిర్యాదు చేయడంతో మొత్తం ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీనిపై స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారి భవన నిర్మాణం అనుమతులు ప్రకారం నిర్మించడం లేదంటూ అనుమతులు లేకుండా నిర్మించిన ప్రదేశాన్ని కూల్చివేస్తామంటూ నోటీసులు జారీ చేశారు. దీనికి కూడా భవన యజమాని స్పందించకపోవడంతో కొద్దిరోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారి తన సిబ్బందితో నిర్మాణాన్ని కూల్చడానికి ప్రయత్నించగా టౌన్ ప్లానింగ్ అధికారిపై భవనం యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు నిర్మాణాన్ని కూల్చడం జరిగిందంటూ చిన్నపాటిగా నిర్మాణాన్ని కూల్చి చేతులు టౌన్ ప్లానింగ్ అధికారులు దులుపుకున్నారు. స్థానిక కౌన్సిలర్ దీనిపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షల్లో లంచాలు దోచుకోవడం తోటే విచ్చలవిడిగా ఎవరికి నచ్చినట్టు వారు భవన నిర్మాణాలు చేపడుతున్నారని వీరిని ఆపడానికి ఎవరు ముందుకు రావడంలేదని తీవ్ర విమర్శలు చేశారు.

## జాతీయ పొగాకు నిర్మూలన దినోత్సవం

పీఎం పాలెం, మే 31, ప్రభాతవార్త



జాతీయ పొగాకు నిర్మూలన దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పూర్ణేంద్ర బాబు జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నుండి సత్యం కూడలి మీదుగా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం వరకు జరిగింది. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పూర్ణేంద్ర బాబు మాట్లాడుతూ పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. అందుకే భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాలలో వినియోగించడం నిషేధించింది. అందుకే ప్రతీ సంవత్సరం పొగాకు, ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు మే 31 వ తేదిన పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. పొగాకు వినియోగాన్ని తగ్గించుకుంటూ పోవడమే ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యమని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. పొగాకు వినియోగించటం వలన ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో ప్రజల్లో ప్రకటనల రూపంలో అవగాహన కల్గిస్తారు. అంతేకాకుండా పొగాకు వాడటం వల్ల భవిష్యత్ తరాలకు ఎలాంటి నష్టాలు జరుగుతాయో ప్రభుత్వాలు ప్రజలకు తెలియచేస్తాయి. అంతే కాకుండా యువత పొగాకును వినియోగించటం వలన పలు ఆరోగ్య సమస్యలు వస్తాయి. పొగాకు మీ జీవితాన్నే కాకుండా మీ కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తాయి. సిగరెట్, తంబాకు వినియోగించటం ప్యాషన్ కాదు, అది మీ మరణానికి దారి. పొగాకు వినియోగించడం వలన వచ్చేది వ్యాధి కాని దానిని మానుకోవడం వలన వచ్చేది కుటుంబంలో సుఖ సంతోషాలు ధూమపానం మానుకుంటే మీరు జీవితమంతా సుఖంగా గడపగలుగుతారు. అందుకే సిగరెట్, గుట్కా వద్దు - జీవితమే ముద్దు, యువత రక్షణ పై దృష్టి పెట్టండి, ధూమపానం వలన హృదయనాళ వ్యవస్థ, జీర్ణ వ్యవస్థ, చర్మ ఆరోగ్యం, పునరుత్పత్తి వ్యవస్థ, ఓరల్ హెల్త్, కంటి శుక్లం, అందత్వానికి దారి తీయవచ్చు. రోగ నిరోధక వ్యవస్థ మానసిక ఆరోగ్యం, జ్ఞాపక శక్తి క్షీణతతో ఆందోళన, నిరాశ, మానసిక రుగ్మతల, అధిక ప్రమాదం, కనుక ప్రజలు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం రోజునే కాకుండా ప్రతీ రోజు ధూమపానం సేవించుట నిరోధించుట చేయాలి. జిల్లా ప్రోగ్రాం అధికారి డా.సమత గారు మాట్లాడుతూ పొగాకు నియంత్రణ కోసం అన్ని డిపార్ట్‌మెంట్స్ కలిసి పని చేయాలని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతీ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ పంచాయితీ సభ్యులు, ఎన్.జి.ఒ. సంస్థలు, రైతులు, యువత, విద్యార్థులు అందరు పాల్గొని పొగాకు రహిత భారత దేశ నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.జీవన రాణి, బి.నాగేశ్వర రావు, డెమో, ప్రోగ్రాం అధికారులు, డా.నళిని డా.జగదీష్ ప్రసాద్, డా.బాలాజీ, ధర్మేంద్ర, మోహన్, మేనేజర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది, సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు



వీరఘట్టం, మే 31, ప్రభాతవార్త

సీతంపేట మండలం పులిపుట్టి గ్రామ సమీపంలోని ఎర్ర చెరువు వద్ద కొద్ది రోజుల క్రితం జరిగిన గుర్తు తెలియని మహిళ మర్డర్ కేసును పోలీసులు చేధించారు. మహిళను దారుణంగా హత్య చేసినట్లు శుక్రవారం విలేకర్లకు పోలీసులు తెలిపారు. ఈ హత్యకు సంబంధించి పోలీసులు విచారణ చేపట్టారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన జోసెఫ్ బుయాన్, మైకేల్ ఇరువురు స్నేహితులు. జోసెఫ్ బుయాన్, మైకేల్‌కు ఎర వేసి తన వద్ద కాయిన్ ఉందని అమ్ముతానని చెప్పి లక్ష రూపాయలు తీసుకుని తాను కడుతున్న గృహమునకు పెట్టుబడిగా పెట్టాడు. మైకేల్ కాయిన్ అడగగా, కాయిన్ ఇవ్వకపోగా తనను హత్య చేశాడు. హత్య అనంతరం మైకేల్ భార్య రూట్ బుయాన్ వలన తన పోలీసులకు దొరికిపోతానని తనను కూడా హత్య చేసేందుకు యత్నించి సీతంపేట మండలం పులుపుట్టి గ్రామ సమీపంలోని ఎర్ర చెరువు వద్దకు మహిళను తీసుకువచ్చి కత్తితో దారుణంగా హత్య చేశాడని వారు వివరించారు. రూట్ భుయాన్ మహిళను హత్య చేసి అనంతరం పరారయ్యాడు. అప్పటి నుంచి గాలిస్తున్న పోలీసులు ఈ కేసును చేధించారు. కేసును చేధించడంలో కీలక పాత్ర వహించి ఒక మర్డర్ కేసుకు వెళితే రెండో మర్డర్ కేసు కూడా చేధించడం జరిగిందని రెండు హత్యలను తానే చేసినట్లు ముద్దాయి జోసెఫ్ బుయాన్ ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ రెండు హత్యలకు జెసెఫ్ బుయాన్ వాడిన కత్తి, చీటింగ్‌కి ఉపయోగించిన కాయిన్, మైకేల్ వద్ద తీసుకున్న లక్ష రూపాయలను పోలీసులు మీడియా సమక్షంలో నేరస్తుడితో పాటు ప్రవేశపెట్టారు. మర్డర్ కేసుకు సంబంధించి మీడియా సమావేశంలో పాల్గొన్న పాలకొండ డిఎస్పీ జివి కృష్ణారావు మాట్లాడుతూ కాయిన్‌కి సంబంధించి చీటింగ్ వ్యాపారం జరిగిందని ఈ చీటింగ్‌కి సంబంధించి ఇరువురుని జోసెఫ్ బుయాన్ హత్య చేశాడని, ముద్దాయిని అదుపులోకి తీసుకున్నామని, ముద్దాయిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు పంపుతున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి కీలకపాత్ర వహించిన పోలీసులు మరియు క్రైమ్ పోలీసులకు డిఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ రెండు మర్డర్ కేసులను చేధించడంలో ఒడిశా రాష్ట్రంకు వెళ్లి కేసును చేధించి చాకచక్యంగా ముద్దాయిని తీసుకు రావడంలో కీలక పాత్ర వహించిన పాలకొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.చంద్రమౌళికు విశాఖ రేంజ్ డిఐజీ విశాల్ గున్ని, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## నవదుర్గ ఆలయంలో ప్రైవేటు వ్యక్తుల హవా!

రాజాం, మే 31, ప్రభాతవార్త

రాజాం బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీ నవదుర్గ ఆలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పూజ కార్యక్రమంలో ప్రైవేటు వ్యక్తుల హవా కొనసాగుతుంది. ప్రతి శుక్రవారం అమ్మవారు దర్శనార్థం తెల్లవారుజాము నుండే భక్తులు బారులు తీరుతారు. గర్భగుడిలో పూజారితో పాటు ప్రైవేటు వ్యక్తులు ఉండడంతో, ఆ వ్యక్తులకు తెలిసిన వాళ్లను మాత్రమే అమ్మవారి దగ్గరికి తీసుకు వెళ్లి దర్శనం చేయిస్తుంటారు. దీనివలన మిగతా భక్తులకు ఇబ్బంది కలుగుతుందని వాపోతున్నారు. కొబ్బరికాయ కొట్టే ప్రతి ఒక్క భక్తుడు కూడా పది రూపాయల టికెట్ కొనాల్సిందే. లేకపోతే అమ్మవారి దర్శనభాగ్యం కలగనివ్వట్లేదని భక్తులు చెబుతున్నారు. తీరా టికెట్ తీసుకుని ఆలయంలోకి ప్రవేశిస్తే ప్రైవేటు వ్యక్తులు లోపల ఉండి వాళ్లకు తెలిసిన వారికి మాత్రమే అమ్మవారి దగ్గరికి తీసుకుని వెళ్లడంతో మిగతా భక్తులకు బయటి నుంచి అమ్మవారి దర్శనం అవుతుండడంతో నిరాశకు గురవుతున్నామని ఆలయ సిబ్బందిపై మండి పడుతున్నారు. తక్షణమే ఆలయ అధికారులు స్పందించి ఆలయంలో ప్రైవేటు వ్యక్తులు హవా లేకుండా అమ్మవారి దర్శనం అందరికీ ఒకే విధంగా జరిగేటట్లు చూడాలని భక్తులు కోరుతున్నారు.

## అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘాకు కార్డన్ సెర్చ్

రేగిడి, మే 31, ప్రభాతవార్త



మండలంలోని కొండవలస గ్రామంలో స్థానిక ఎస్సై ఈ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు ఆకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీలు రాజాం రూరల్ సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో, వంగర మండల ఎస్సై వీర జనార్ధన్, రేగిడి ఆముదాలవలస మండల ఎస్సై శ్రీనివాసరావు మరియు సర్కిల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, రికార్డులు సక్రమంగా లేని వాహనాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, కాలనీలో ప్రతి ఇంటి పరిసరాల్లోని వీధుల్లో, విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల్ని ప్రశ్నించి వారు ఎవరింటికి ఏ పని మీద వచ్చింది అన్న విషయాలపై ఆరా తీశారు. ఎస్సై శ్రీనివాసరావులు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని ఈ తనిఖీల్లో వాహన రికార్డులు సక్రమంగా లేని 45 మోటారు సైకిళ్లను, అలాగే 8 లగేజ్ ఆటోలను పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. వాహన పత్రాలు చూపిన వాహనాల రికార్డులు పరిశీలించి పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్డన్ సెర్చ్‌లో రాజాం రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాస్‌తో పాటు వంగర, రేగిడి ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక భద్రత పింఛన్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ

కంచిలి, మే 31, ప్రభాతవార్త

మే 2024 సామాజిక భద్రత పింఛన్లుకు సంబంధించి జూన్ నెలలో పంపిణీ చేయాల్సి ఉన్నందున గత నెలలో పింఛన్లు ఎలాగైతే పంపిణీ చేశారో అదే విధంగా 75 శాతం పింఛనుదారులకు నేరుగా వారి యొక్క బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది. మిగిలిన వృద్ధులకు, వికలాంగులకు, బ్యాంక్ ఖాతా లేని వారికి ఇంటింటికి సచివాలయం ఉద్యోగులు ద్వారా శనివారం నుంచి పంపిణీ కొరకు పూర్తి చర్యలు తీసుకున్నామని, పింఛనుదారులు ఒక వేళ ఎవరివైనా వారి యొక్క ఖాతాలో జమ కాని యెడల మీ యొక్క సచివాలయం పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్‌కు సమాచారం ఇచ్చిన యెడల పరిష్కారం చేయబడుతుందని కంచిలి ఎంపీడీఓ తెలిపారు.

## నేడు గుండె, షుగర్ వ్యాధుల ఉచిత వైద్య శిబిరం

ఆముదాలవలస, మే 31, ప్రభాతవార్త

మున్సిపాలిటీలో గేటుచిట్టెమ్మ క్వార్టర్స్‌లో మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ 8వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలకు జెమ్స్ హాస్పిటల్ వారిచే గుండె మరియు షుగర్ వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించబడునని ఆ సంస్థ కన్వీనర్ మెండ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే కేవీపీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహిస్తారని, అలాగే ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి వైద్యులు డాక్టర్ బమ్మిడి సందీప్, డాక్టర్ కూన రాఘవనాయుడు, డాక్టర్ చాపర అనూష ఆధ్వర్యంలో ఉచిత వైద్యం చేయబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు తెలిపారు.

## జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలల వివరాలు వెల్లడించండి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

ఆముదాలవలస, మే 31, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాలో గుర్తింపు లేని అన్ని యాజమాన్యాల పాఠశాలల వివరాలు ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపు త్వరితగతిన బహిర్గతం చేయాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులతో పాటు శ్రీకాకుళం జిల్లా విద్యాశాఖాధికారులకు తమ కమిషన్ నుంచి ఆదేశాలు జారీ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు లేని పాఠశాలల వివరాలు తెలుసుకోవడం బాలల హక్కు అన్నారు. ఇటువంటి పాఠశాలల్లో చేర్పించడం వల్ల పిల్లల భవిష్యత్తు అగమ్య గోచరమే కాకుండా తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేసినవారమవుతారని అన్నారు. ఆయా పాఠశాలల వివరాలు ప్రసార, ప్రచార, పత్రికలు, ఇతర సోషల్ మీడియా ద్వారా అందరూ తెలుసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పెడ చెవిన పెడుతూ గుర్తింపు పొందేందుకు తాత్సారం చేసే ఆయా పాఠశాలలపై చట్ట ప్రకారం చర్యలతో పాటు క్రిమినల్ కేసులు పెట్టేందుకు వెనుకడుగు వేయవద్దని సూచించారు. ఇటువంటి పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా వారు చేరకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

## నేడు కొన్ని ప్రాంతాలకు నీటి సరఫరాకు అంతరాయం



రాజాం, మే 31, ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘం పరిధిలో బొబ్బిలి రోడ్డు దగ్గరలో గల విద్యా కార్యాలయం ఎదురుగా ఉన్న 350 మిల్లీ మీటర్ల వ్యాసార్థం కలిగిన ప్రధాన సురక్షిత మంచినీటి పైపు మరమ్మతులకు గురి కావడంతో స్థానిక కమిషనర్ ఆదేశాల మేరకు ఏఈ వెంకట్ ఆధ్వర్యంలో మరమ్మతులకు గురైన పైపును బాగు చేసే క్రమంలో నిమగ్నమయ్యారు. కావున నేడు (శనివారం) అమ్మవారు కాలనీ, మెంతిపేట, ఎస్సీ కాలనీ, ఆదర్శనగర్ కాలనీ, కొండంపేట, మాదిగ వీధి, బొబ్బిలిరోడ్డు, చాకలివీధి, వస్త్రపురికాలనీ, తిమ్మయ్యపేట, గోపాలపురం, కొత్తవలస, మల్లికార్జున కాలనీలలో నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## నౌపడ పిహెచ్‌సి పనితీరుపై డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ విచారణ

### సేవలు అందడం లేదని విచారణ అధికారికి స్థానికులు ఫిర్యాదు



సంతబొమ్మాళి, మే 31, ప్రభాతవార్త

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయానికి సిబ్బంది వైద్య సేవలు అందించడం లేదనే ఫిర్యాదుపై టెక్కలి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఎం.ప్రసాదరావు విచారణ చేపట్టారు. ఈ పిహెచ్‌సిలో వైద్యులు సక్రమంగా పని చేయడం లేదని స్థానికులు ఫిర్యాదు మేరకు పలు పత్రికల్లో వార్త కథనాలు వెలువడ్డాయి. ఈ మేరకు విచారణ అధికారి వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళ నందినితో పాటు సిబ్బందితో విచారణ జరిపి లిఖితపూర్వకంగా స్టేట్‌మెంట్లు తీసుకున్నారు. అయితే అదే సమయానికి స్థానికులు ఆసుపత్రికి చేరుకుని విచారణకు వచ్చిన అధికారులను నిలదీశారు. పేరుకే 24 గంటలు ఆసుపత్రి అని సమయానికి వైద్య సిబ్బంది ఎవరు అందుబాటులో ఉండడం లేదని మండిపడ్డారు. అర్హత లేని సిబ్బందితో ఓపి విభాగం నడిపిస్తున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇద్దరు డాక్టర్లు ఉన్నప్పటికీ ఓపీలు చూడడం లేదని ఏసీ రూంలో కూర్చోవడం తప్ప వైద్య సేవలు అందించడం లేదని వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా వైద్య సిబ్బంది ఉండడం లేదని, అత్యవసర పరిస్థితుల్లో కూడా రాకుండా రిఫర్ పేరుతో విధులకు దుమ్మా కొడుతున్నారని మండిపడ్డారు. ఇక్కడ సేవలు అందకపోవడంతో చాలా మంది రోగులు ఆర్ఎంపీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. గతంలో ఒకే వైద్యాధికారి ఉన్నప్పటికీ ఈ ఆసుపత్రిలో ప్రసవాలు, కుటుంబ నియంత్రణలు, సక్రమంగా జరిగేదని ఇప్పుడు ఇంత మంది సిబ్బంది ఉన్నప్పటికీ రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆసుపత్రి పనితీరుపై పలుమార్లు ఫిర్యాదులు చేసిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక ఇలాంటి సంఘటనలు జరుగుతన్నాయని స్థానికులు విచారణ అధికారి దృష్టిలో పెట్టారు. స్టాఫ్ నర్సు కొరత ఉందని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై డిప్యూటీ డిఎంహెచ్‌ఓ స్థానికుల నుంచి లిఖితపూర్వకంగా ఫిర్యాదును తీసుకున్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని అధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

## మండల సాధారణ సర్వసభ్య సమావేశం

మెళియాపుట్టు, మే 31, ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలంలో సాధారణ సర్వసభ్య సమావేశం వెలుగు కార్యాలయం ట్రైనింగ్ హాలులో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ఎంపీపీ రానా ఈశ్వరమ్మ స్థానిక ఎంపీడీఓ అధికారి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. మండలం అభివృద్ధి చెందడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ సహకారం ఉండాలని ఎంపీపీ ఈశ్వరమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి యొక్క శాఖలకు సంబంధించి పనులు గూర్చి వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ గోద ఎండయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి, మే 31, ప్రభాతవార్త



పర్యావరణానికి మొక్కలు చెట్లుగా మారి వాటి ద్వారా వచ్చే ఆక్సిజన్ ప్రాణ రక్షణకు ఉపయోగపడుతుందని, అదే విధంగా పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుందని ప్రతి ఒక్కరు కూడా ఎక్కువ సంఖ్యలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బి.ఆర్.ప్రసన్నలత అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి ప్రసన్నలత ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ సందర్భంగా మొక్కలు నాటారు. అలాగే బార్ అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, బార్ సెక్రటరీ తిరుమలరావు, ఏపీపీ హరిప్రియ, ఏజిపి ఎస్.తిరుపతి, కోర్టు సూపరింటెండెంట్ ముద్దాడ వెంకటరావు, కోర్టు సిబ్బంది, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు లైసెన్స్ కానిస్టేబుల్స్ బాలకృష్ణ, అశోక్, వెంకటరావు, ఎస్ఈబీ కానిస్టేబుల్, కోర్టు సిబ్బంది, న్యాయసేవల సిబ్బంది తదితరులు పాల్గొని వివిధ రకాలైన మొక్కలు నాటారు.

## గర్భిణికి అందని వైద్య సేవలపై ఎంపిడిఓ ఆరా!



సంతబొమ్మాళి, మే 31, ప్రభాతవార్త

నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఈ నెల 29న దుక్క చిన్నారి అనే నిండు గర్భిణీ పురిటినొప్పులు, రక్తస్రావంతో వచ్చేటప్పుడు సమయానికి సరైన వైద్య సేవలు అందక పలు పత్రికలలో వరుసగా కథనాలు రావడంతో సంతబొమ్మాళి ఎంపీడీఓ ఉమా సుందరి స్పందించారు. ఈ మేరకు స్థానికులు కొంత మంది ఎంపీడీఓ ఉమాసుందరికి ఆసుపత్రి పనితీరుపై ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి పనితీరు చాలా అధ్వాన్నంగా ఉందని, సిబ్బంది అందుబాటులో ఉండడం లేద,ఇ అటెండర్లు, స్వీపర్లు, ఓఎస్‌లతో వైద్యం చేయిస్తున్నారని, డాక్టర్లు ఓపి చూడడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె వైద్య సేవలపై ఆరా తీస్తూ వైద్యాధికారిణులు డాక్టర్ పరిమళకు వివరణ కోరారు. ఇకపై ఇలాంటి సంఘటనలు జరిగితే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని డాక్టర్లుకు చెప్పినట్లు ఆమె తెలిపారు. దీనిపై వైద్యాధికారిణిలు డాక్టర్ పరిమళ నందిని ఎంపీడీఓకు వివరణ రాసిచ్చారు.

## వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

### జిల్లా వ్యవసాయశాఖ అధికారి రాబర్ట్ పాల్

వీరఘట్టం, మే 31, ప్రభాతవార్త



రానున్న ఖరీఫ్ సీజన్‌కు వరి విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్ అన్నారు. శుక్రవారం మార్కెట్‌యార్డులో రైతులకు వరి విత్తనాలను సరఫరా చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్క రైతుకు విత్తనాలు అందుతాయని ఆయా రైతులు సమీప రైతు భరోసా కేంద్రానికి ఆధార్‌కార్డును తీసుకు వెళ్లి సబ్సిడీతో విత్తనాలను పొందవచ్చునని అన్నారు. వరి విత్తనాల కోసం ఎవరు ఆందోళన చెందవల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. వీరఘట్టం మండలానికి సంబంధించి 1292 క్వింటాలు ఇండెంట్ పెట్టగా ప్రస్తుతం 955.80 క్వింటాల వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. బిపిటి 5204 రకానికి చెందిన 25 కిలోల బస్తా 1045 రూపాయలు కాగా 250 రూపాయలు సబ్సిడీ పోను 795 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. అలాగే ఆర్‌జిఎల్ 2537 రకానికి చెందిన 30 కేజీల బస్తా 1254 కాగా 300 రూపాయలు సబ్సిడీ పోను 954 రూపాయలకు లభిస్తుందన్నారు. అలాగే ఎంటియు 1061, 1064, 1318 రకాలకు చెందిన 30కిలో బస్తా 1194 రూపాయలు కాగా 300 రూపాయలు సిబ్సిడీ పోను 894 రూపాయలకు లభిస్తుందని ఆయన తెలిపారు. సబ్సిడీని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌బౌన్స్ కేసులో ముద్దాయికి ఆరునెలలు జైలు శిక్ష

శృంగవరపుకోట, మే 31, ప్రభాతవార్త

చెక్‌బౌన్స్ కేసులో జాగరపు వెంకట అప్పారావు అనే టచర్‌కి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ ఎస్.కోట కోర్టు న్యాయమూర్తి సబ్బవరపు వాణి తీర్పు నిచ్చారు. ఈ కేసుకు సంబందించిన వివరాలిలా ఉన్నాయి. దర్మవరం గ్రామానికి చెందిన అల్లు శ్రీనివాసరావు అనే వ్యక్తి నుంచి జామి మండలం, కుమరాం గ్రామ నివాసి టీచర్ జాగరపు వెంకట అప్పారావు రూ రెండు లక్షలు అప్పు తీసుకుని రూ. లక్షా యాభై వేలకు చెక్ ఇచ్చారు. అతను చెప్పిన సమయంలో ఈ చెక్కును శ్రీనివాసరావు బా ్యంకులో ప్రెజెంట్ చేయగా టీచర్ అప్పారావు ఖాతాలో నిధులు లేనట్లు రశీదు ఇచ్చారు. దీంతో శ్రీనివాసరావు ఎస్.కోట కోర్టులో చెక్ బౌన్స్‌కేసు వేశారు. న్యాయమూర్తి సబ్బవరపు వాణి కేసును విచారించిన అనంతరం చెల్లని చెక్కు ఇచ్చి మోసగించినందుకు గాను ఆరు నెలలు జైలు శిక్ష విధించారు. లక్షా యాభై వేలు చెల్లించనచో తొమ్మిది శాతం వడ్డీతో అసలు మొత ం ఒక నెల రోజుల్లో చెల్లించాలని, లేకపోతే మరో ఆరు నెలలు అధికంగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని వచ్చిన తీర్పులో పేర్కొన్నారు. అల్లు శ్రీనివాసరావు తరపున న్యాయవాది బి.త్రిమూర్తులు కేసును వాదించారు.

## అలబాన వీధి రస్తా ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలి

నెల్లిమర్ల, మే 31, ప్రభాతవార్త

నగర పంచాయతీలో ప్రభుత్వ భూములను వైసిపి నేతలే ఆక్రమించుకుంటున్నారని టిడిపి నాయకుడు పంచాది కిరణ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నగరపంచాయితీలో ఏ మూల చూసినా ప్రభుత్వ భూములను వైసిపి నాయకులు ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. ముఖ్యంగా అలబాన వీధిలో రస్తాను వైసిపి నాయకులు ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు చేశారని కిరణ్ ఆరోపించారు. రస్తా ఆక్రమణల వల్ల స్థానికులు దారి లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గతంలో తహసీల్దార్‌కు కూడా ఫిర్యాదు చేసినట్లు కిరణ్ వివరించారు. భూములను కబ్జా చేస్తున్న వైసిపి నాయకులే తమపై అభాండాలు వేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. అలబాన వీధి రస్తా ఆక్రమించుకున్న వైసిపి నాయకులపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని కిరణ్ డిమాండ్ చేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

విజయనగరం, మే 31, ప్రభాతవార్త ప్రతినిధి



ఓట్ల లెక్కింపునకు జిల్లాలో దాదాపు ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జెఎన్‌టియులో బొబ్బిలి, విజయనగరం లెండి ఇంజనీరింగ్ కళాశాలలో చీపురుపల్లి, రాజాం, గజపతినగరం, ఎస్.కోట నెల్లిమర్ల నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. జూన్ 6వ తేదీ వరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, ఇప్పటి వరకు ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదని ఆమె స్పష్టం చేశారు. జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు మద్యం షాపులను మూడు నుంచి ఐదవ తేదీ వరకు మద్యం షాపులను మూసివేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రంలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని లేదంటే ఆర్‌ఒల ద్వారా వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా, శాంతియుతంగా పూర్తి చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. శాంతియుతంగా పూర్తి చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు చేసిన ఏర్పాట్లను, జూన్ 5వ తేదీన ఉదయం 8 గంటలకు ఏజెంట్లు ఉదయం ఏడు గంటల కల్లా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుం దన్నారు. మొదటిప పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. అరగంట తరువాత ఈవీఎంల లెక్కిం పు ప్రారంభం అవుతుందన్నారు. అన్ని చోట్ల అసెంబ్లీ పార్లమెంటు ఓట్ల కౌంటింగ్‌కు వేర్వేరుగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజయనగరం పార్లమెంటు స్థానం పరిధిలో ఏడు నియో జకవర్గాలో (ఎచ్చర్లతో సహా) పార్లమెంటుకు పోలైన పోస్టల్ బ్యాలెట్లన్నీ లెండి ఇంజనీరింగ్ కళాశాలలోనే లెక్కించడం జరుగుతుందన్నారు. విశాఖ పార్లమెంటు స్థానం పరిధిలో ఉన్న ఎస్.కోట నియోజకవర్గంలో, ఎంపిక పోలైన పోస్టల్ బ్యాలెట్ మాత్రం విశాఖపట్నంలో లెక్కిస్తారన్నారు.. అసెంబ్లీకి పోలైన పోస్టల్ బ్యాలెట్, ఈవిఎం ఓట్లను మాత్రం జిల్లాలోని ఆయా నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల్లో లెక్కిస్తారన్నారు.

## ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయుడు అరసాడకు సత్కారం

గవిరిడి, మే 31, ప్రభాతవార్త



మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన అరసాడ ధనుంజయ్‌రావుకు శుక్రవారం ఘన సత్కారం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను వక్తలు కొనియాడారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పి.మధుసూధన్, ఎ.సత్య్రశ్రీనివాస్, ఎల్.వి. జగన్నాథరావు, కె.గోపీనాద్, శ్రీలత, జ్యోతిశ్రీ, శ్రీకాంత్, శంకరరావులు తదితర ఉపాధ్యాయులు దుశ్శాలువతో సత్కరించి సేవలను కీర్తించారు. వృత్తిలో నిబద్ధత, అంకిత భావం సొంతం చేసుకుని విలువలుకి ప్రతి రూపంగా నిలిచిన అరసాడ సేవలు నిరుమానమని వక్తలన్నారు.

## ఉపాధి హామీ పనుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి



సాలూరు, మే 31, ప్రభాతవార్త

సాలూరు మండలం నార్లవలస పంచాయతీ పెద్వలస మూలవలస గ్రామాల ఉపాధి హామీ కూలీల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం ఆ గ్రామాలకు చెందిన కూలీలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు సక్రమంగా అమలు చేయాలని, రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి సంత్సరానికి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని పని చేసే చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అంతేకాకుండా వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగి పనులు తగ్గిపోవడంతో కూలీలు వలసలు పోతున్నారని, కాబట్టి సంవత్సరానికి 200 రోజులు పని ఇవ్వాలన్నారు. కమిటీ సభ్యులు కూనేటి చినబాబు, నాయకులు గెమ్మెల రామకృష్ణ, సోములు అప్పలస్వామి కంచూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కంచె చేను మేస్తే ఎలా!

చీపురుపల్లి, మే 31, ప్రభాతవార్త

కంచె చేను మేస్తే ఎలా అంటూ పలువురు ఎన్నికల సిబ్బంది చీపురుపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నాడు ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వివిధ శాఖలో తమను ఉపయోగించుకుని ఇప్పటివరకు తమకు రావాల్సిన బకాయిలను కనీసం చెలి ంచలేదంటూ పలువురు అధికారులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన సిద్ధమయ్యారు. ఎన్నికల విధులకు తమ సొంత ఖర్చులతో హాజరు కాగా కష్టపడి పని చేసిన సమయాన్ని కూడా గురి_ంచకుడా అదనంగా తమ కార్యాలయం చుట్టూ స్థానిక తహశీల్దార్ తిప్పించుకుంటున్నారుంటూ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యాలయంలో అందుబాటులో లేని తహశీల్దార్‌నకు తమ గోడు విన్నవించుకుందామంటే కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయట్లేదంటూ ఎన్నికల నిధులు నిర్వహించిన పలు అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తమతో గొడ్డు చాకరి చేయించుకున్న తమ చేతి డబ్బులు ఖర్చు పెట్టుకుని పని చేసినప్పటికీ తమకు రావాల ఇసన బకాయిలను ఇంకా చెల్లించకుండా స్థానిక తహశీల్దార్ నిర్లక్ష్యం చేస్తున్నారంటూ పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నేడు హనుమాన్ జయంతి

శృంగవరపుకోట, మే 31, ప్రభాతవార్త

హనుమాన్ జయంతి మహోత్సవ వేడుకలను శనివారం ఎస్.కోటలోని గౌరీనగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించనున్నామని దేవాలయం కమిటీ సభ్యుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఐదు గంటల నుంచి 11 గంటల వరకు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. పూజా కార్యక్రమాన్ని అర్చకులు విన్నకోట బాస్కరశర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని జయంతి వేడుకల్లో భక్తులందరూ పాల్గొనాలని కమిటీ సభ్యుడు తెలిపారు.

## సరైన పత్రాలు లేని వాహనాలపై కేసు నమోదు

బలిజిపేట, మే 31, ప్రభాతవార్త



మండలంలోని శుక్రవారం ప్రతిరోజూ ఉదయం గ్రామంలో ఉన్నటువంటి వాహనదారులపై సరైన వంటి పేపర్లు లేకపోతే కేసు నమోదు చేస్తున్నామని సిఐ రవికుమార్ తెలిపారు. శుక్రవారం గంగాడ, గళావల్లి గ్రామంలో పరిశీలించగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. లేనటువంటి వారిపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీలో ఎస్.ఐ పాపారావు కూడా పాల్గొన్నారు.

## అంబేద్కర్ బాలికల గురుకులాల ఇంటర్‌లో 87 సీట్లు భర్తీ

నెల్లిమర్ల, మే 31, ప్రభాతవార్త



ఉమ్మడి జిల్లాల్లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల కళాశాలల్లో ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరంలో మిగులు సీట్ల భర్తికి సంబంధించి నెల్లిమర్లలో లోని అంబేద్కర్ బాలికల గురు కులంలో శుక్రవారం జిల్లా సమ న్వయాధికారి టి.పద్మజ ఆద్వ ర్యంలో కౌన్సిలింగ్ జరిగింది. ఈ కౌన్సిలింగ్ ద్వారా మొత్తం 134 ఖాళీలు ఉండగా ఎస్‌సి 62, ఎస్‌టి 7,బిసి 17, ఓసి 1 మొత్తం 87 సీట్లను భర్తీ చేసినట్లు నెల్లిమర్ల పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఉషారాణి చెప్పారు. ఈ కౌన్సిలింగ్‌లో నెల్లిమర్ల, చీపురుపల్లి, వియ్యంపేట, వేపాడ, గరుగుబిల్లి, కొమరాడ పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు కె.ఉషారాణితో పాటు టి.ఎం ఫ్లోరెన్స్, టి.జయశ్రీ, ఎ.రాణిశ్రీ, ఎల్.పద్మావతి, టి.రామదాసు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

1-6pg10.qxd:1-6pg10.qxd 1/1/02 5:44 AM Page 1



# ఈ ఆల్ రౌండర్లు బెంచ్‌కే పరిమితం




## ఒక్క మ్యాచ్‌కూ దక్కని ఛాన్స్

## ఫ్రాంచైజీలు, కెప్టెన్లకు కనిపించని టీ 20 మెరికలు

**న్యూఢిల్లీ:** ఫ్రాంచైజీలు, కెప్టెన్లు మెరికల్లాంటి ప్లేయర్లను సక్రమంగా ఉపయోగించుకోవడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. దీంతో అంది వచ్చిన అవకాశాన్ని సైతం వదులుకోవాల్సి వస్తోంది. టీ 20ల్లో మెరికల్లాంటి ఆణిముత్యాలు తమ ప్రతిభను కనపరిచినా అటువంటి వారు ఫ్రాంచైజీలు, చివరకు సంబంధిత కెప్టెన్లకు సైతం కనిపించడం లేదు. టీ 20 వరల్డ్ కప్ ప్రారంభానికి మరో రోజు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో ఇప్పటికే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 సందడి మార్చి నుండి మొదలై మే 26తో పూర్తయింది. ఈ కాలంలో మొత్తం 74 మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో కొన్ని మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయినా, ఆడిన మ్యాచ్‌లన్నీ అభిమానులకు ఉత్కంఠభరితమైన థ్రిల్ ఇచ్చాయి. ఈ లీగ్ టోర్నీ టైటిల్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకుని మూడోసారి ఛాంపియన్‌గా అవతరించింది. కాగా ఈ టోర్నీలో చాలా మంది బలమైన ఆటగాళ్లు వివిధ జట్లలో ఉన్నారు. వారిలో కొందరు అన్ని మ్యాచ్‌లు ఆడాల్సి వచ్చింది. అయితే కొంత మంది ఈ ఐపిఎల్ 17వ సీజనులో బెంచ్‌పై ఉండాల్సి వచ్చింది. ఇలాంటి వారు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయారు. ఈ విధంగా ఐపిఎల్ 2024లో ఒక్క మ్యాచ్ కూడా ఆడని ముగ్గురు ఆటగాళ్లు ఉండటం అందరి దృష్టి ఇప్పుడు వారిపైనే ఉంది. వీరికి అటు ఫ్రాంచైజీలు కాని, ఇటు జట్టు కెప్టెన్లు కాని ఒక్క ఛాన్స్ కూడా ఇవ్వకపోవడం విశేషం. ఇటువంటి వారిలో ఆల్ రౌండర్ కైల్ మేయర్స్ ఒకడు. లక్నో సూపర్ జెయింట్స్‌లో గత ఐపీఎల్ 16వ సీజనులో ప్రధాన ఓపెనర్‌గా కైల్ వ్యవహరించాడు. అతను 13 మ్యాచ్‌ల్లో 144.10 స్ట్రైక్ రేట్‌తో 379 పరుగులు చేశాడు. అయితే ఈ సజనులో లక్నో జట్టు ఒక్క మ్యాచ్‌లోనూ ఆడేందుకు మేయర్స్‌కు అవకాశం ఇవ్వకపోవడంతో సీజన్ మొత్తం బెంచ్‌పై కూర్చోవాల్సి వచ్చింది. లక్నో సూపర్ జెయింట్స్ చాలా మ్యాచ్‌లలో క్వింటన్ డి కాక్, మార్కస్ స్టోయినిస్, నికోలన్ పూరన్‌లను విదేశీ ఆటగాళ్లుగా ఉపయోగించుకుంది.

అలాగే న్యూజిలాండ్‌కు చెందిన గ్లెన్ ఫిలిప్స్ తన సామర్థ్యం కారణంగా ప్రపంచంలోని ఏ టి20 జట్టులోనైనా ప్లేయింగ్ 11లో చోటు సంపాదించ గలడు. కానీ సన్ రైజర్స్ హైదరాబాద్ మాత్రం ఐపిఎల్ 2024 టోర్నీలో ఒక్క మ్యాచ్‌లో కూడా అతనిని ఆడించ లేదు. ఫిలిప్స్ స్పిన్ బౌలింగ్‌తో పాటు, వేగంగా బ్యాటింగ్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాడు. అయితే సన్ రైజర్స్ మేనేజ్‌మెంట్ కాని, జట్టు కెప్టెన్ కాని ఇతని నైపుణ్యాన్ని ఉపయోగించుకోలేకపోయింది. ఫలితంగా మొత్తం సీజన్‌లో బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఇక గత ఏడాది డిసెంబరులో జరిగిన మినీ వేలంలో ఇంగ్లండ్ బౌలింగ్ ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్‌ను పంజాబ్ కింగ్స్ 4.20 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. ఇతడినికి ఏ ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం ఇవ్వకుండా ఫ్రాంచైజీ, కెప్టెన్ పక్కన పెట్టారు. కనీసం సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో అయినా వోక్స్‌కు ఆడే అవకాశం లభించవచ్చని క్రికెట్ అభిమానులు ఆశించినా అందుకు కూడా ఛాన్స్ ఇవ్వకపోవడంతో బెంచ్‌పైనే కూర్చోవాల్సి వచ్చింది.



## సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్‌లో

# భారత్ సంచలనం

### క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లిన షట్లర్లు ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో మిశ్రమ ఫలితాలు లభించినా, భారత్ యంగ్ షట్లర్లు మాత్రం సంచలనం సృషించారు. యంగ్ షట్లర్లు ట్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ సంచలన విజయాలతో క్వార్టర్స్ ఫైనల్లోకి దూసుకెళ్లగా, స్టార్ ప్లేయర్ పివీ సింధు మాత్రం పోరాడి ఓడింది. సింగపూర్‌లో జరిగిన విమెన్స్ డబుల్స్‌లో ట్రీసా-గాయత్రి 21-9, 14-21, 21-15తో వరల్డ్ రెండో ర్యాంకర్లు దక్షిణ కొరియాకు చెందిన బీక్ హా నా-లీ సో హీకు షాకిచ్చారు. దీంతో బీక్ హ-లీ సోహితో తలపడిన మూడు సార్లులో తొలి విజయాన్ని అందుకున్నారు. కాగా విమెన్స్ సింగిల్స్ ప్రి క్వార్టర్స్‌లో సింధు 21-13, 11-21, 20-22తో మూడో సీడ్ స్పెయిన్‌కు చెందిన కరోలినా మారిన్ చేతిలో ఖంగుతిన్నది. 2018 నుండి మారిన్ చేతిలో సింధు ఓడటం ఇది వరుసగా 6వ సారి. 1 గంటా 8 నిముషాల మ్యాచ్‌లో తొలి గేమ్‌లో సూపర్‌గా ఆడిన తెలుగమ్మాయి రెండో గేమ్‌లో మారిన్ షాట్లకు బదులివ్వలేకపోయింది. అయితే డిసైడర్‌లో సింధు వరుసగా 11-9, 14-10, 18-15తో లీడ్‌లో మాత్రం నిలిచింది. కానీ వెంటనే తేరుకున్నమారిన్ డ్రాప్ షాట్స్‌తో 19-20 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ దశలో మారిన్ బలమైన క్రాస్ కోర్టు విన్నర్స్‌తో చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. మెన్స్ సింగిల్స్‌లో హెచ్ ఎస్ ప్రణయ్ 13-21, 21-14, 15-21తో జపాన్‌కు చెందిన కెంటానిషి మోటో చేతిలో ఓడిపోయాడు.

## పారిస్ ఒలింపిక్స్ క్వార్టర్స్‌లోకి భారత్ బాక్సర్స్




**న్యూఢిల్లీ:** ఇండియా బాక్సర్లు సచిన్ సివాచ్, సంజీత్ కుమార్ పారిస్ ఒలింపిక్స్ రేజ్‌లో మరోఅడుగు ముందు కేశారు. పారిస్ ఒలింపిక్స్ క్వాలిఫికేషనలో భాగంగా బ్యాంకాక్‌లో జరిగిన మెన్స్ 57 కేజీల ప్రి క్వార్టర్స్‌లో సచిన్ 5-0తో టర్కీకి చెందిన బటుహాన్ సిఫ్టిసిపై గెలవగా, 92 కేజీల విభాగంలోని రెండో రౌండ్‌లో సంజీత్ కూడా 5-0తో వెనిజులాకు చెందని లూయిస్ సాంచెజ్‌ను చిత్తు చేశాడు.

57 కేజీల్లో ముగ్గురు బాక్సర్లు మాత్రమే పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తారు. కాబట్టి సచిన్ మరో రెండు విజయాలు సాధిస్తే పారిస్ బెర్త్ దక్కుతుంది. 92 కేజీల్లో సెమీస్ చేరిన నలుగురికి ఒలింపిక్స్ ఆడే ఛాన్స్ ఉంటుంది. 51 కేజీల విభాగంలోఅమిత్ పంగల్ 4-1తో మెక్సికోకు చెందిన మురిసియో రుయుజ్‌పైన, విమెన్స్ 57 కేజీల విభాగంఠ జాస్మిన్ 5-0తో అజర్‌బైజన్‌కు చెందిన మహాసతి హమజయోవాపై నెగ్గి ముందంజలో ఉన్నారు.



## టీ 20 వరల్డ్ కప్ వార్మప్‌లో

# వెస్టిండీస్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఐసిసి టి 20 వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్‌లో విండిస్ ఆస్ట్రేలియాపై 35 పరుగుల తేడాతో విజయం సాధించిది. ట్రినిడాడ్‌లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 257 పరుగులుచేసింది. విండీస్‌బ్యాటర్ పూరన్ అత్యధికంగా 75 పరుగులుచేశాడు. తదుపరి పావెల్ 52 పరుగులు, ఛార్లెస్ 40 పరుగులు, రూథర్ ఫర్డ్ 47 పరుగులుకొట్టారు. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 222 పరుగు మాత్రమే చేసింది. ఆసిస్ బ్యాటర్లలో జోష్ ఇంగ్లిస్ 55 పరుగులు, నాథన్ ఎల్లిస్ 39 పరుగులు చేశారు.

# టీ 20 వరల్డ్ కప్‌లో స్టాప్ క్లాక్



## ఓవర్‌లో జాప్యానికి 5 పరుగులు కట్

## కొత్త రూల్‌తో టెన్షన్‌లో బౌలింగ్ టీం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024 ప్రారంభానికి ఇంకో ఒక్క రోజో సమయం ఉంది. ఈ మెగా ఈవెంట్ జూన్ 2 నుండి ప్రారంభమవుతోంది, 2007లో మొదలైన ఈ మినీ వరల్డ్ వార్ ఇప్పటికే 8 ఎడిషన్లు పూర్తి చేసుకుని 9వ సీజనులోకి అడుగు పెడుతోంది. గత 8ఎడిషన్లలో ఐసిసి ఈ మోడల్‌లో అనేక కొత్త నిబంధనలను అనుసరించింది. అందుకు తగినట్లుగా ఈ సారి కూడా కొత్త రూల్‌ను తీసుకొచ్చింది. ఆ నియమ మే స్టాప్ క్లాక్ రూల్. టీ 20 ప్రపంచ కప్‌లో నిర్ణీత సమయంలో తమ ఓవర్లను పూర్తి చేయని జట్లకు ఈ నియమం ఖచ్చితత్వంతో కూడుకున్నది. ప్రయోగాత్మకంగా ఈ నిబంధన విజయవంతం కావడంతో ఈ వరల్డ్ కప్ నుంచి వైట్ బాల్ ఫార్మాట్‌లో స్టాప్ క్లాక్ రూల్‌ని ఉపయోగించాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. ఈ నియమం ప్రకారం, రెండు ఓవర్ల మధ్య ఒక జట్టు తర్వాతి ఓవర్ ప్రారంభించడానికి 60 సెకన్లు ఇవ్వనున్నారు. ఈ టైం వ్యవధిలో బౌలింగ్ జట్టు తదుపరి ఓవర్‌ను ప్రారంభించాలి. ఓవర్ ముగిసిన వెంటనే, థర్డ్ అంపైర్ ఈ నిబంధనను అమలు చేస్తాడు. ఈ గడువులోపు ఓవర్ ప్రారంభం కాకపోయినట్లయితే, అన్ ఫీల్డ్ అంపైర్ బౌలింగ:న జట్టుకు రెండు హెచ్చరికలు జారీ చేస్తాడు. మూడవ హెచ్చరికపై 5 పరుగుల ఫెనాల్టీ విధించబడుతుంది. ఈ పరుగులు బ్యాటింగ్ జట్టు ఖాతాలో చేరతాయి. కాగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఈ నిబంధనను 2023 డిసెంబరు నుంచి వైట్ బాల్ ఫార్మాట్‌లో అమలు చేసింది.వాస్తవానికి మ్యాచ్ సమయంలో కొన్ని సందర్భాల్లో ఈ నిబంధనను ఉపయోగించరు. అయితే ఈ నిబంధనను ఉపయోగించాలా వద్దా అనేది పూర్తిగా థర్డ్ అంపైర్‌పై ఆధారపడి ఉంటుంది. క్రీజ్‌లోకి కొత్త బ్యాట్స్‌మెన్ వచ్చినప్పుడు ఈ నియమం వర్తించదు. టీ విరామ సమయంలో కూడా ఇది మినహాయించబడుతుంది.

# భారత్‌కు లక్ష కిలోల బంగారం

**ముంబై, మే 31:** ఇంగ్లండ్ నుంచి భారీ ఎత్తున బంగారంనిల్వలను ఆర్‌బిఐ భారత్‌కు తరలించింది. దాదాపు 100టన్నులు అంటే లక్ష కిలోల పసిడిని దేశీయ ఖజానాలో చేర్చింది. 1991 తర్వాత ఈ స్థాయిలో బంగారాన్ని తరలించడం ఇదే తొలిసారి. అప్పట్లో ఆర్థిక సంక్షోభం కారణంగా భారత్ పెద్దఎత్తున పసిడి నిల్వలను తనఖా పెట్టాల్సి వచ్చింది. రవాణా, నిల్వ సర్దుబాట్లలో భాగంగానే భారత్ ఇంతమొత్తం బంగారాన్ని తీసుకొచ్చింది. దేశీయంగా ముంబై మింట్ రోడ్డు సహా నాగ్‌పూర్‌లోని పాత కార్యాలయాల్లో ఆర్‌బిఐ పుత్తడిని నిల్వ చేస్తుంటుంది. కొన్నేళ్లుగా కేంద్ర బ్యాంకు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తూ వస్తోంది. దీన్ని ఎక్కవ నిల్వ చేయాలనేది ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. ఈక్రమంలో విదేశాల్లోని మన నిల్వలు గణనీయంగా పెరిగాయి. దీంతో కొంత మొత్తాన్ని భారత్‌కు తీసుకురావాలని నిర్ణయించింది. చాలా దేశాల కేంద్ర బ్యాంకులు బ్యాంకు ఆఫ్ ఇంగ్లండ్‌లో తమ బంగారాన్ని నిల్వ చేస్తుంటాయి. అదే బాటలో భారత్ కూడా అక్కడి డిపాజిటరీల్లో పెద్దఎత్తున పసిడిని నిల్వ చేస్తూ వచ్చింది. 2024 మార్చి ముగిసే నాటికి ఆర్‌బిఐ వద్ద 822.1 టన్నుల బంగారం ఉంది. దీంట్లో 413.8 టన్నులు ఇతర దేశాల్లో నిల్వ చేసి ఉంచింది. ఇటీవల కొన్నేళ్లుగా వరుసగా కొనుగోలు చేస్తూ వచ్చిన కేంద్ర బ్యాంకు గత యేడాది 27.5 టన్నుల పసిడిని కొత్తగా నిల్వల్లో చేర్చింది. ఈ యేడాది కొనుగోళ్ల జోరు మరింత పెరిగింది. జనవరి-ఏప్రిల్ వ్యవధిలోనే 2023 మొత్తం కంటే ఒకటిన్నర రెట్లు అధిక బంగారం కొనుగోలుచేయడంవిశేషం. రవాణా, భద్రత విషయాలను పరిగణనలోకి తీసుకుంటే 100టన్నుల బంగారాన్ని భారత్‌కు తరలించడం మామూలు విషయం కాదు. దీని వెనక కొన్ని నెలల కసరత్తు అవసరం.



ఆర్‌బిఐ, ఆర్థిక శాఖ సహా వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక యంత్రాంగం మధ్య సమగ్ర సమన్వయం ఉండాలి. ఈ బంగారాన్ని భారత్‌కు తీసుకొచ్చేందుకు తొలుత ఆర్థిక శాఖ నుంచి ఆర్‌బిఐ కస్టమ్స్ సుంకం మినహాయింపు తీసుకుంది. సాధారణంగా అన్ని దిగుమతులపై వర్తించే ఐజిఎస్‌టి మాత్రం తప్పలేదు. తద్వారా వచ్చే ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా పంచుకోవాల్సి ఉండడమే దీనికి కారణం. ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ప్రత్యేక విమానాన్ని ఉపయోగించారు. పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తాజా తరలింపుతో ఆర్‌బిఐ నిర్వహణ వ్యయాలు స్వల్ప స్థాయిలో తగ్గుతాయి.

## మూడు మేజర్ ఐపిఒలు..

**ముంబై, మే 31:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతొలి త్రైమాసికంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్స్ జాతర కొన సాగుతోంది. ఈ మధ్య కాలంలో గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ మినహాయిస్తే, పబ్లిక్ ఇష్యూకు వచ్చినవన్నీ ఎస్ఎంఇ ఐపిఒలే. క్రమంగా స్టాక్ మార్కెట్ మొత్తాన్నీ ఇవి డామినేట్ చేస్తోన్నాయి. ప్రస్తుతం మూడు ఎస్ఎంఇ ఐపిఒలు ఇన్వెస్టర్ల కోసం అందుబాటులో ఉన్నాయి. ఈ మూడూ కలిపి 136కోట్ల రూపాయలనుఇన్వెస్టర్ల నుంచి వసూలు చేయనున్నాయి. ఈ మూడింటిపైనా మార్కెట్ వర్గాల్లో మంచి అంచనాలే ఉన్నాయి. అలాట్ అయిన ఇన్వెస్టర్లకు మంచి లాభాలను పంచుతాయని భావిస్తోన్నాయి. దీనికి అనుగుణంగా వాటి గ్రేమార్కెట్ ప్రీమియం కూడా లాభాలను సూచిస్తోన్నాయి. ఎయిర్‌ట్రాన్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ప్రస్తుతం ఐపిఒ ఓపెన్ అయింది. సోమవారం నాటితో ముగియనుంది. మొత్తంగా 87 కోట్ల రూపాయలను కలెక్ట్ చేయడానికి పబ్లిక్ ఇష్యూకు జారీ చేసిందీ కంపెనీ. కనీస లాట్‌సైజు 800 షేర్లు. అంటే 800 కంటే తక్కువగా షేర్లను దాఖలుచేయలేం. 1,22,800 రూపాయలను కనీస మొత్తంగా ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. అసోసియేటెడ్ కోటర్స్ లిమిటెడ్ ప్రస్తుతం ఈ ఎస్ఎంఇ ఐపిఒ ఓపెన్ అయింది. సోమవారం నాటితో ముగియనుంది. మొత్తంగా 5.1కోట్ల రూపాయలను కలెక్ట్ చేయడానికి పబ్లిక్ ఇష్యూను జారీచేసింది. కనీస లాట్ సైజు వెయ్యి షేర్లు. అంటే వెయ్యి కంటే తక్కువగా షేర్లను దాఖలు చేయలేం. 1,21,000రూపాయలను కనీస మొత్తంగా ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. టిబిఐ కార్న్ లిమిటెడ్ ప్రస్తుతం ఈ ఎస్ఎంఇ ఐపిఒ ఓపెన్ అయింది. మంగళవారం నాటితో ముగియ నుంది. మొత్తంగా 55.9 కోట్ల రూపాయ లను కలెక్ట్ చేయడానికి పబ్లిక్ ఇష్యూను జారీ చేసింది. కనీస లాట్ సైజు 1,200 షేర్లు. అంటే 1,200 కంటే తక్కువగా షేర్లను దాఖలు చేయలేం. 1,08,000 రూపాయలను కనీస మొత్తంగా ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. దీని జిఎంపి 95 రూపాయలుగా ఉంటోంది. లిస్టింగ్ నాడు ఒక్కో షేర్ మీరు 21 రూపాయలను అధిక ప్రీమీయం పలుకుతుంది. 5వ తేదీన అలాట్‌మెంట్ ఉంటుంది. అలాట్ కాని వారికి 60వ తేదీన రీఫండ్ చేస్తుంది.




## అదానీ షేర్ల ర్యాలీ..

**ముంబై, మే 31:** ఈ వీకెండ్ డే దేశీయ పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలకు చెందిన షేర్లు శుక్రవారం స్టాక్ మార్కెట్లో అమాంతం పెరిగాయి. ఇన్వెస్టర్లపై కనకవర్షాన్ని కురిపించాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు ఏడు శాతానికిపైగా పెరుగుదల కనిపించింది. బాంబే స్టాక్ ఎక్స్చేంజీ, నేషనల్ స్టాక్ ఎక్స్చేంజీల్లో రూ.3,233.20 పైసల వద్ద ప్రారంభమై దూసుకుపోయి గరిష్టంగా రూ.3,432.60 పైసలకు చేరింది. అంటే దాదాపు 237 రూపాయల మేర పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత క్రమంగా తగ్గుముఖం పట్టినప్పటికీ, ఏడు శాతం కంటే దిగువకు మాత్రం వాటి ట్రేడింగ్ నమోదు కాలేదు. ఈ మధ్యకాలంలో ఈ స్థాయిలో అదానీ ఎంటర్ ప్రైజెస్ షేర్ల ధరలు ఎగబాకడం ఇదే తొలిసారి. అదానీ పవర్ షేర్లు కూడా ఇదే తరహా పెరుగుదల కనిపించింది. వాటి ధరలో 10శాతం వరకు పెరుగుతుంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో రూ.706.80 వద్ద ప్రారంభమై గరిష్టంగా రూ.789.80 వద్ద ట్రేడయింది. అయితే రూ.73 మేర పెరిగింది. అదానీ టోటల్ గ్యాస్ షేరు ధర కూడా భారీగా పెరుగుదల నమోదు చేసింది. వాటి ధరలో 9.32 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో రూ.వెయ్యి దాటేసింది.



# నేటి నుంచి మారనున్న రూల్స్

# వాణిజ్యం

**ముంబై, మే 31:** నేటి నుంచి జూన్ నెల ప్రారంభమైంది. అయితే ఆధార్, అప్‌డేట్, ఎల్‌పిజి సిలిండర్ ధరలు, డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించి పలు మార్పులు కనిపిస్తాయి. ఇవి మన బడ్జెట్ విషయంలో కూడా చాలా మార్పులు తీసుకొస్తాయి. నిత్యం వాడే టూవీలర్ వెహికల్‌కు సంబంధించిన కొత్త డ్రైవింగ్ లైసెన్స్ రూల్స్ జూన్ 1, 2024 నుంచి మారనున్నాయి. అదేవిధంగా నేటి నుంచి ఫ్రీగా ఆధార్‌ఆర్డును అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ కార్డు హోల్డర్లు యుఐడిఎఐ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆధార్ కార్డు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవాలనుకునేవారు ఉచితంగానే చేసుకోవచ్చు. ఈ అవకాశం కూడా జూన్ 1 నుంచి జూన్ 14 వరకు ఉంటుంది. ఇక ఆఫ్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవాలనుకునే వారు మాత్రం ప్రతి అప్‌డేట్‌కు 50 రూపాయలు చెల్లించి వినియోగదారులు తమ ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోగలరని యుఐడిఎఐ పేర్కొంది. ఇక ఈ సేవలు జూన్ 14 వరకు మైధార్ పోర్టల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని యుఐడిఎఐ తెలిపింది. జూన్ 1వ తేదీన లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ సిలిండర్ ధరల్లో పలు మార్పులు జరగనున్నాయి. ఈ కంపెనీలు మే నెలలో ఎల్‌పిజి సిలిండర్ల ధరలను తగ్గించాయి. ఇక జూన్ నెలలో అవి మరింత తగ్గనున్నాయో, లేక పెరగనున్నాయో చూడాలి. రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ఇటీవల డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం కొత్త నిబంధనలను వెల్లడించింది. కొత్త నిబంధనల ప్రకారం జూన్ 1 నుంచి ప్రైవేట్ శిక్షణ కేంద్రాల్లో డ్రైవింగ్ పరీక్షలు చేయించుకోవడానికి, సర్టిఫికేట్‌లను జారీచేయడానికి మాత్రమే అధికారం కలిగి ఉంటాయి. వీటితో పాటు జరిమానాలను కూడా పెంచింది. అతివేగానికి జరిమానా రూ.1000 నుంచి రూ.2000వరకు ఉంటుంది. ఒకవేళ డ్రైవింగ్‌లో మైనర్ పట్టుబడితే మాత్రం అతను రూ.2వేలు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు ఆ వెహికల్ యజమాని రిజిస్ట్రేషన్ కూడా క్యాన్సిల్‌అవుతుంది. ఇక మైనర్‌కు పాతికేళ్లు వచ్చేవరకు లైసెన్స్‌కు అనర్హుడిగా ప్రకటిస్తారు. ఈ నిబంధనలన్నీ నేటి నుంచి అమల్లోకి వచ్చాయి.




# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. నేటి ఎగ్జిట్ పోల్స్ అంచనాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు కలిసొచ్చింది. ఆఖర్లో అమ్మకాలతో లాభాలు పరిమితమైనప్పటికీ, సూచీలు ఐదు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 74,208.53 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, చివరికి 75.71 పాయింట్లు పెరిగి 73,885.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.05 పాయింట్లు లాభపడి 22,530.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.49గా ఉంది. టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభపడ్డాయి. నెస్లే ఇండియా, టిసిఎస్, మారుతి సుజుకి, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.40 వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2363 డాలర్ల వద్ద కొన సాగింది.



# అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు రూ.78,213 కోట్లు

**ముంబై, మే 31:** బ్యాంకుల్లో క్లెయిమ్‌చేయని డిపాజిట్లు మార్చి నెలాఖరు నాటికి 26శాతం పెరిగాయి. 78,213 కోట్ల రూపాయలు అన్‌క్లెయిమ్ డిపాజిట్లుగా ఉన్నట్లు రిజర్వుబ్యాంకు వార్షిక నివేదికల్లో వెల్లడించింది. డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ కింద ఈ మొత్తం గత ఏడాది మార్చి చివరికి 62,225 కోట్లు ఉంటే ఈఏడాది 26 శాతం పెరిగి 78,213 కోట్లకు చేరింది. బ్యాంకులు, సహకార బ్యాంకుల్లోని ఖాతాల నుంచి అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా పదేళ్లు అంతకుమించి కొన్నేళ్ల నుంచి ఉన్నాయి. ఈ మొత్తం ఇపుడు ఆర్‌బిఐలోని డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవేర్‌నెస్ (డిఇఎ)ఫండ్‌గా కొనసాగుతోంది. ఆపరేషన్‌లో ఖాతాలపై స్పష్టమైన సూచనలు జారీచేస్తూ రిజర్వుబ్యాంకు బ్యాంకు కస్టమర్లకు అవగాహన పెంచే కార్యక్రమాలను పెంచుతోంది. ఇందుకోసం ఖాతాలను కూడా వర్గీకరించి ఆపరేటివ్, ఇనాపరేటివ్, అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌ఖాతాలుగా వర్గీకరించింది. క్రమానుగతంగా నిర్వహించే సమీక్షల్లో రిజర్వు బ్యాంకు ప్రభుత్వ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకుల్లో మోసాలు కట్టడిచేయాలని, ఫిర్యాదులపై నిరంతర సమీక్ష ఉండా లని సూచించింది. ఫిర్యాదులను అత్యం త వేగవంతంగా పరిష్కరించేందుకు కృషిచేయాలని ఆదేశాలు జారీ చేసింది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు, ఇనాపరేటివ్ ఖాతాల్లో వారి నామినీలను సంప్రదించి వెంటనేవాటిని పరిష్కరించాలని వారి వారసులు, నామినీలు లేనిపక్షంలో నిబంధనల ప్రకారం వాటిని రిజర్వుబ్యాంకు డిఇఎ నిధికి జమ చేయాల్సి ఉంటుందని ఆర్బీఐ ప్రకటించింది. ఇలాంటి డిపాజిట్లు, ఇనాపరేటివ్ ఖాతాల్లోని సొమ్మును చట్టబద్ధంగా ఉన్న వారి వారసులకు అందేటట్లు బ్యాంకర్లు కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సూచించింది. ఈతాజా మార్గదర్శకాలు సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు అన్నింటికీ వర్తిస్తాయని ఆర్బీఐ సూచించింది. ఇలాంటి డిపాజిట్లు, ఖాతాలకోసమే రిజర్వుబ్యాంకుప్రత్యేక వెబ్‌పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. కేంద్రీకృత వెబ్‌పోర్టల్ ఉడ్‌గామ్(అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్‌వే టు యాక్సెస్ ఇన్‌ఫర్మేషన్)ను ప్రారంభించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.